# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ - మంగళవారం 1 జూలై 2025 | సంపుటి: 9 | సంచిక: 184 | పేజీలు:12 | వెల రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


## అమలులోకొచ్చిన రైల్ టికెట్ల రేటు పెంపు



కి.మీకు అర పైసా, పైసా, రెండు పైసలు చొప్పున పెరిగిన ఛార్జీలు 2

## డాక్టర్స్ డే శుభాకాంక్షలు




ప్రజల ఆరోగ్యాలను బాగు చేస్తూ.. ప్రాణాలను కాపాడుతున్న డాక్టర్‌ను దేవుడితో సమానంగా భావిస్తూ 'వైద్యోనారాయణో హరిః అని కీర్తిస్తున్నాం. అటువంటి వైద్యులకు, వైద్య సిబ్బందికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు

– ఎడిటర్

## పాశమైలారం సిగాచి కెమికల్స్‌లో భారీ అగ్ని ప్రమాదం

# 16 మంది మృతి



### తీవ్రంగా గాయపడ్డ 30 మంది.. వీరిలో కొందరి పరిస్థితి విషమం



- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- మృతుల్లో కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ..
- ఛిద్రమైన మృతదేహాలు.. డీఎన్ఏ టెస్టులతో గుర్తింపు
- రూ. 2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన కేంద్రం
- బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం: మంత్రులు వివేక్, దామోదర





హైదరాబాద్/ సంగారెడ్డి/ రామచంద్రాపురం, జూన్ 30: సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి కెమికల్స్ కంపెనీలో భారీ ప్రమాదం సంభవించింది. సోమవారం ఉదయం 6 గంటలకు కంపెనీలోని రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోయింది. భారీగా మంటలు ఎగసిపడ్డాయి. ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలు అలముకున్నాయి. పేలుడు ధాటికి పేలుడు ధాటికి మూడంతస్తుల భవనం కూలిపోయింది. శకలాలు సమీపంలోని కంపెనీల్లోకి ఎగిరిపడ్డాయంటే పేలుడు తీవ్రత ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు. అక్కడ పనిచేస్తున్న కార్మికులు 100 మీటర్ల దూరంలో ఎగిరిపడ్డారు. 16 మంది ప్రాణాలు కోల్పోయారు. 30 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. ఘటనాస్థలంలో ఐదుగురు స్పాట్‌లో చనిపోగా... ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మిగతా వారు మృతి చెందారు. ఆసుపత్రిలో ...మిగతా 2లో



**ప్రధాని మోడీ దిగ్భ్రాంతి**



**గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ విచారం**



**నేడు ఘటనా స్థలానికి సీఎం రేవంత్**

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా రాంచందర్‌రావు

### ఒకే నామినేషన్ దాఖలు, నేడు అధికారిక ప్రకటన

### ఏబీవీపీ నుంచే మొదలైన రాజకీయ ప్రస్థానం



హైదరాబాద్, జూన్ 30, (మనం బ్యూరో): బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు ఎన్నికయ్యారు. సోమవారం పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎన్నిక గడువు ముగిసే సమయానికి ఒకే ఒక్క నామినేషన్ దాఖలైంది. ఆ ఒక్క నామినేషన్ రాంచందర్‌రావుది కావడంతో పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా ఆయన ఎన్నిక లాంఛనమే అయింది. కమలదళం రాష్ట్ర అధ్యక్షునిగా రాంచందర్‌రావు పేరును బీజేపీ అధిష్టానం మంగళవారం అధికారికంగా ప్రకటించనుంది. బీజేపీ అధ్యక్ష పదవి రేసులో మొదటి నుంచీ ముందు వరుసలో ఉన్న ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, బండి సంజయ్ ఉండగా, చివరి నిమిషంలో వీరంతా రేసు నుంచి వైదొలిగారు. కేంద్ర నాయకత్వం రాంచందర్‌రావు వైపు మొగ్గు చూపడంతో అధ్యక్ష పదవిపై వీరు పెట్టుకున్న ఆశలు అడియాశలయ్యాయి. కాగా, ముందుగా అనుకున్నట్లే బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి పార్టీలో అత్యంత సీనియర్ అయిన రాంచందర్‌రావు పేరును బీజేపీ అధిష్టానం ఖరారు చేసింది. ఆ తరువాత ఒకే నామినేషన్ దాఖలయ్యేలా చూసింది. అయితే, మధ్యలో గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ నామినేషన్ దాఖలు చేయడానికి ప్రయత్నించినా....ఆ తరువాత ఆయన విరమించుకుని ఏకంగా పార్టీకే రాజీనామా చేశారు. అంతకు ముందు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని ఎన్నికకు సంబంధించి నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఎన్నికల ఇంచార్జులు నామినేషన్లు స్వీకరించారు. పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు డీకే అరుణ, కొండా విశ్వేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**రాంచందర్‌రావు రాజకీయ నేపథ్యం ఇదీ....**

ఉస్మానియా ఉద్యమ పతాకగా రాంచందర్‌రావుకు పేరుంది. విద్యార్థి ...మిగతా 2లో

## మీకో దండం.. మీ పార్టీకో దండం



- బీజేపీకి ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా
- ఫలించని బండి సంజయ్ బుజ్జగింపులు
- అధ్యక్ష పదవి రానంత మాత్రాన డమ్మీలు కాదు: బండి సంజయ్
- పార్టీ నియమావళి ప్రకారమే ఎన్నికలు: బీజేపీ

2

## పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులివ్వలేం

### తేల్చి చెప్పిన కేంద్ర ప్రభుత్వ నిపుణుల కమిటీ



ఢిల్లీ, జూన్ 30: పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేమని కేంద్ర నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు వచ్చాయని, అనుమతులు ఇవ్వాలంటే గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రైబ్యున్ (జీడబ్ల్యూడీటీ) అవార్డును పరిశీలించాల్సి ఉందని తెలిపింది. పర్యావరణ అనుమతులకు సీడబ్ల్యూసీని సంప్రదించడం అత్యవసరమని కూడా కమిటీ సూచించింది.

## ఈ ఏడాదికి పాత ఫీజులే

### ఇంజనీరింగ్ కోర్సుల రుసుములపై ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, జూన్ 30: ఇంజనీరింగ్ కోర్సులన్నింటికీ ఈ ఏడాది పాత ఫీజులే కొనసాగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. 2025-26 విద్యా సంవత్సరానికి పాత ఫీజులే కొనసాగించాలని సంబంధితులందరినీ ఆదేశిస్తూ జీవో జారీ చేసింది. బీటెక్, బీఈ, ఎంఈ, ఎంటెక్ సహా, బి- ఒకేషనల్ కోర్సులకు ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని అందులో తెలిపింది.

## బీఆర్ఎస్ భవన్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి 2

ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ డిమాండ్

## కర్ణాటక సీఎం మార్పు.. అధిష్ఠానానిదే నిర్ణయం

కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే



9

## జులై 8 కంటే ముందే భారత్-అమెరికా ట్రేడ్ డీల్?



9










## 70 ఏళ్లు దాటిన వృద్ధులకు.. రూ.5 లక్షల ఆరోగ్య బీమా

ఢిల్లీ, జూన్ 30: దేశంలో 70 ఏండ్ల వయస్సు దాటిన వృద్ధులకు కేంద్రం రూ. 5 లక్షల ఆరోగ్య బీమా అందిస్తోంది. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన మొత్తం 30 వేల ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచితంగా చికిత్స పొందే వీలు కల్పించింది. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా వృద్ధులంతా ఈ పథకానికి అర్హులే. ఇప్పటికే ఆయుష్మాన్ భారత్ పరిధిలో ఉన్నవారు అదనంగా మరో రూ. 5 లక్షల కవరేజి పొందవచ్చు.

## అమలులోకొచ్చిన రైల్ టికెట్ల రేటు పెంపు

కి.మీకు అర పైసా, పైసా, రెండు పైసలు చొప్పున పెరిగిన ఛార్జీలు

ఢిల్లీ, జూన్ 30: కొత్త రైల్వే ఛార్జీలు, టికెట్ బుకింగ్‌లో కొత్త నిబంధనలు అర్ధరాత్రి నుంచి అమలు లోకి వచ్చాయి. సెకండ్ క్లాస్ ఆర్డినరీకి 500కి.మీ వరకు సాధారణ ఛార్జీలే ఉన్నాయి. 501 కి.మీ నుంచి 1500 కి.మీ వరకు టికెట్ పై రూ.5; 201 కి.మీ నుంచి 2500 కి.మీ వరకు టికెట్ పై రూ.10; 2501 నుంచి 3వేల కి.మీ వరకు టికెట్ పై రూ.15 చొప్పున పెరిగాయి. ఆర్డినరీ స్లీపర్ క్లాస్, ఫస్ట్ క్లాస్ ఆర్డినరీ టికెట్లపై కి.మీకు అరపైసా చొప్పున పెంచగా.. మెయిల్/ఎక్స్ప్రెస్ (నాన్ ఏసీ) రైళ్లలో టికెట్లపై నాన్ ఏసీ ఫస్ట్, సెకండ్ క్లాస్, స్లీపర్ క్లాస్ టికెట్లపై కి.మీకు ఒక పైసా చొప్పున పెంచారు. అలాగే, అన్ని రకాల రైళ్లలో ఏసీ అన్ని తరగతులకు కి.మీకు 2పైసలు చొప్పున పెంచుతున్నట్లు రైల్వేశాఖ తెలిపింది. రిజర్వేషన్ ఛార్జ్, సూపర్ ఫాస్ట్, సర్చార్జీల్లో మాత్రం మార్పు లేదు.



## సీఎం రేవంత్ రెడ్డితో సీపీఐ నేతల భేటీ

హైదరాబాద్, జూన్ 30, (మనం బ్యూరో): సీఎం రేవంత్ రెడ్డితో సీపీఐ నేతలు సోమవారం జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో భేటీ అయ్యారు. సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి తదితరులు ప్రజా సమస్యలు, పలు అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై చర్చించారు. అలాగే, గ్రామ పంచాయతీ కార్మికులు, అంగన్వాడీ, ఆర్టీసీతో పాటు పలు ప్రజా సమస్యలను సీపీఐ నేతలు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్ భవన్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

- ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కు మార్ డిమాండ్

హైదరాబాద్, జూన్ 27, (మనం బ్యూరో): బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని ఏఐ సీసీ కార్యదర్శి సంపత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆయన సోమవారం గాంధీభవన్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత అభివృద్ధి సంప్రదాయం పెంపొందిస్తారని అప్పటి ప్రభుత్వం భూమి కేటాయింపులు చేసింద న్నారు. గత 20 ఏళ్లలో ఆ భవన్‌లో ఏం జరిగింది అనే దానిపై ఆధారాలు సంపాదించామన్నారు. తెలంగాణ భవన్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయనీ, రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు అక్కడి నుంచి జరుగుతున్నాయని ఆందో ళన వ్యక్తం చేశారు. ఆ భవనంలో టీవీ ఛానెల్ నడి పించి యాంకర్ మృతికి కారకులు అయ్యారనీ, జర్నలిస్టు స్వేచ్ఛ మృతికి సంతోష్ రావు సన్నిహి తుడు పూర్ణచందర్ కారణమని పోలీసు కథనాలు స్పష్టం చేస్తున్నాయన్నారు.

# 16 మంది మృతి

(మొదటి పేజీ తరువాయి)

చికిత్స పొందుతున్న వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని తెలుస్తోంది. దుర్ఘటన జరిగిన సమయంలో పరిశ్రమలో 108 మంది కార్మికులున్నట్టు.. వీరిలో ఒడిశా, తదితర రాష్ట్రాలకు చెందిన కార్మికులే ఎక్కువ సంఖ్యలో పనిచేస్తున్నట్టు సమాచారం. ఘటనలో పలు మృతదేహాలు ఛిద్రమయ్యాయి. గుర్తు పట్టలేని విధంగా తయారయ్యాయి. దీంతో ఈ మృతదేహాలకు డీఎన్ఏ పరీక్షలు నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. అందుకోసం కుటుంబ సభ్యుల శాంపిల్స్ సేకరించారు.

**వైస్ ప్రెసిడెంట్ దుర్మరణం..**

ఈ పేలుడులో కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ఎల్ఎన్ గోవన్ సైతం మృతి చెందారు. ఆయన ప్లాంట్లోకి వచ్చిన సమయంలోనే రియాక్టర్ పేలుడు సంభవించినట్లు తెలుస్తున్నది. ప్రమాదం ధాటికి ఆయన కారు పూర్తిగా ధ్వంసమైంది.

**మంటలనార్పిన 11 ఫైరింజన్లు..**

11 ఫైరింజన్లతో అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పరిశీలించారు. సహాయక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశ్రమ నుంచి ఘాటైన వాసనలు వెలువడుతున్నాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

**శిథిలాల చిక్కుకుని కొందరు..**

కూలిన భవన శిథిలాల్లో మరికొందరు చిక్కుకొని ఉంటారని అనుమానిస్తున్నారు..శిథిలాలు తొలగించే.. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. పరిసరాల ప్రాంతాలకు ఘాటైన వాసనలు వ్యాపించాయి. దీంతో చుట్టుపక్కల ప్రజలు భయంతో ఇతర ప్రాంతాలకు తరలిపోయారు. భవనం, శిథిలాల కింద మరికొందరు చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. దీనితో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశమున్నట్లు అధికారులు చెబుతున్నారు.

**వివిధ అస్పత్రుల్లో చికిత్స..**

ఈ ప్రమాదంలో గాయపడిన వారిని చందానగర్, మదీనాగూడలోని ప్రైవేటు ఆస్పత్రులకు తరలించారు. చికిత్స పొందుతున్న వారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

**రియాక్టర్ పేలుడు వల్ల కాదు..**

తొలి వార్తల ప్రకారం కంపెనీలోని రియాక్టర్ పేలుడు వల్లే ప్రమాదం జరిగిందన్న సమాచారం అందింది. అయితే, రియాక్టర్ పేలడం వల్ల కాదని.. వేడి గాలి అధిక ఒత్తిడి వల్లే పేలుడు సంభవించిందని నిర్ధారించారు. పరిశ్రమలో మైక్రో సెల్యులస్ పౌడర్ తయారు చేస్తున్న క్రమంలో బాయిలర్ నుంచి వచ్చే వేడి గాలికి పైప్ లైన్‌లో ఆటంకాలు ఏర్పడి పేలుడు సంభవించినట్లు తెలిపారు. పేలుడు ధాటికి భవనం బద్ధలై శకలాలు చుట్టుపక్కల పరిశ్రమల్లోకి ఎగిరిపడ్డాయన్నారు.

### ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

పేలుడు ఘటనపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రాణాలు కోల్పోయిన ఒక్కో కుటుంబానికి రూ.2లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేలు ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి కింద ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఎక్స్‌లో ఒక పోస్టు పెట్టారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

### గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ విచారం

ఘటన పట్ల గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్ ద్వారా ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ దురదృష్టకర ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు ఆయన సంతాపాన్ని వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని ప్రిన్సిపల్ సెక్రటరీని ఆదేశించారు.

### నిమిషం లోపే స్పాట్ కొచ్చినం : ఫైర్ డీజీ నాగిరెడ్డి

ఈ ప్రమాదంపై ఫైర్ డీజీ నాగిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. సిగాచి పరిశ్రమలో ఉదయం 9:38 గంటలకు బ్లాస్టింగ్ జరిగిందని తెలిపారు. ఈ పరిశ్రమలో మైక్రో క్రిస్టలైజ్ సెల్యులోజ్ తయారు చేస్తారన్నారు. పరిశ్రమలోని డ్రైయింగ్ యూనిట్, ఎయిర్ హ్యాండ్లింగ్ యూనిట్లలో ఏదో ఒక చోట సమస్య వల్ల ప్రమాదం జరిగి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో ఉన్న కార్మికుల సంఖ్యపై స్పష్టత లేదన్నారు. 35 మంది కార్మికులు క్షతగాత్రులు అయ్యారని.. 12 మంది చనిపోయారని వెల్లడించారు. సమాచారం అందిన నిమిషం లోపే ప్రమాద స్థలికి చేరుకున్నామని.. సాయంత్రం వరకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుందని నాగిరెడ్డి చెప్పారు.

### నేడు ఘటనా స్థలానికి సీఎం రేవంత్

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో జరిగిన ఘోర ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయిలో జరుగుతున్న సహాయక చర్యలను ఎప్పటికప్పుడు అక్కడున్న మంత్రులు దామోదర రాజనర్సింహ్మా, వివేక్‌ను అడిగి తెలుసుకు న్నారు. అనంతరం సీఎం డీజీపీ, సీఎస్‌తో సమీక్ష నిర్వహించారు. ప్రమాదంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం జరు గుతున్న సహాయక చర్యలను నిరంతరాయంగా కొనసాగించేందుకు , వాటిని పర్యవే క్షించేందుకు ప్రభుత్వం తరపున సీఎస్ రామకృష్ణారావు ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు. ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాగా, మంగళవారం ఉదయం 10 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి పాశమైలారంలో ప్రమాదం జరిగిన ఘటన స్థలాన్ని సందర్శించనున్నారు.

### సంగారెడ్డి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్

సిగాచి ప్రమాద బాధితుల కోసం సంగారెడ్డి కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ప్రమాద బాధితుల వివరాల కోసం 08455276155ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా రాంచందర్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

దశలోనే ఏబీవీపీ నేతగా వామపక్ష విద్యార్థి నేతలకు ఎదురొడ్డి పోరాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన రాంచంద ర్‌రావు ఉస్మానియా యూనివర్సిటీలో ఏబీవీపీ మనుగడలో లేని సమయంలో ఆ సంఘాన్ని బలో పేతం చేశారు. ఆయన తండ్రి ప్రొఫెసర్. రాంచంద ర్‌రావు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎంఎ, ఎల్ఎల్‌బి పూర్తి చేశారు. 1986లో అడ్వకే ట్‌గా ప్రస్థానం ప్రారంభించిన ఆయన జిల్లా కోర్టులు, నాంపల్లి మెట్రోపాలిటన్ కోర్టులు, ఉమ్మడి ఏపీ హైకోర్టులో న్యాయవాదిగా సేవ లందించారు. అదే సంవత్సరం బీజేపీలో చేరి హైద రాబాద్ రవీంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్‌గా ఎన్నిక య్యారు. ఆ తరువాత బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శిగా, నగర ఉపాధ్యక్షుడిగా, ఆ తరువాత బీజేపీ రాష్ట్ర అధి కార ప్రతినిధిగా , రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వివిధ పదవులలో పని చేశారు. 2015లో ఎమ్మెల్సీగా ఎన్నికై 2021 వరకు బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా సేవ లందించారు. బీజేపీ హైదరాబాద్ నగర అధ్యక్షు డిగా సైతం సేవలందించారు. కాగా, రాంచందర్‌రా వుకు చిన్నా పెద్దా లేకుండా అందరితో కలుపుకుని పోయే నేతగా పేరుంది. హైకమాండ్ ఒక పని అప్ప గించిందంటే ఆ పని పూర్తి చేసే దాకా కష్టపడతారని ఆయనకు పేరుంది. ఇదే రాంచందర్‌రావు బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవిని వరించడానికి తోడ్పడిందని ఆయన సన్నిహితులు పేర్కొన్నారు.

# మహాకూటమితో కలిసి నడుస్తం

- పొత్తుకు సిద్ధమన్న ఎంఐఎం
- బీహార్ ఎన్నికల్లో పొత్తులపై ఒవైసీ కీలక వ్యాఖ్యలు
- బీజేపీని ఓడించడమే మా లక్ష్యం
- బీహార్ ఓటర్ల జాబితాపై తీవ్ర అభ్యంతరం



హైదరాబాద్, మనం ప్రతినిధి: బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది చివరలో జరగనున్న ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిని ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ఆర్‌జేడీ, కాంగ్రెస్ పార్టీలతో కూడిన మహాకూటమితో పొత్తు కోసం చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. బీహార్ రాష్ట్ర ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమామ్ నేతృత్వంలో ఎన్నికల ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఒవైసీ తెలిపారు. బీజేపీ, ఎన్డీఏలను కట్టడి చేసేందుకు మహాకూటమితో కలిసి పనిచేయాలని భావిస్తున్నామన్నారు. ముఖ్యంగా తమ పార్టీకి క్రియాశీల కార్యకర్తల బలం అధికంగా ఉన్న సీమాంచల్ ప్రాంతంపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు వివరించారు. గతంలో కూడా ఎన్డీఏను నిలువరించడానికి తీవ్రంగా ప్రయత్నించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అయితే, పొత్తుల విషయంలో మహాకూటమి పార్టీలు ముందుకు రాని పక్షంలో తమ ప్రణాళిక భిన్నంగా ఉంటుందని ఒవైసీ తేల్చిచెప్పారు. పొత్తులు కుదరకపోతే, బీహార్‌లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో మజ్లిస్ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

ఇదే సమయంలో.. బీహార్‌లో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' పేరుతో చేపడుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిబంధనల వల్ల వేలాది మంది నిరుపేదలు ఓటు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వెలిబుచ్చారు. ముఖ్యంగా సీమాంచల్ వంటి ప్రాంతాల్లో వరదల కారణంగా సర్వం కోల్పోయి అనేక కుటుంబాలు వలస వెళ్తుంటాయని అన్నారు. అలాంటి నిరుపేదలను ఓటరుగా నమోదు కావడానికి బర్త్ సర్టిఫికెట్, నివాస ధ్రువపత్రంతో పాటు తల్లిదండ్రుల నివాస పత్రాలు కూడా చూపాలని అడగడం సరికాదని ఆయన అన్నారు. ఈ కఠిన నిబంధనల వల్ల పేదలు తమ ఓటు హక్కుకు దూరమవుతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటం

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్



రామచంద్రపురం, జూన్ 30 (మనం న్యూస్): ప్రమాద బాధిత కుటుంబాలకు, కార్మికులకు అండగా ఉంటామని కార్మిక శాఖ, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో కలిసి వివేక్ విలేకరులతో మాట్లాడారు. రియాక్టర్ పేలుడు వల్ల కాదు, ఎయిర్ ఫైర్ సిస్టమ్లో ప్రెషర్ వల్లే ఈ ప్రమాదం చోటు చేసుకుందని, ఇప్పటికే పరిశ్రమల శాఖ అధికారుల ద్వారా విచారణ ప్రారంభమైందని తెలిపారు. ప్రభుత్వం తరఫున మెరుగైన ఎక్స్‌గ్రేషియా అందించడంతో పాటు క్షతగాత్రులకు ఉత్తమ వైద్య సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ తరహా ఘటనలు మళ్లీ జరగకుండా పరిశ్రమల్లో అవసరమైన భద్రతా చర్యలు తప్పనిసరిగా అమలుచేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

## క్షతగాత్రులను మెరుగైన వైద్యం అందిస్తున్నం

- ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శించిన వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

రామచంద్రపురం, జూన్ 30(మనం న్యూస్): పాశమైలారం సిగాచి పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటన బాధాకరం, దురదృష్టకరం అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఘటన జరిగిన వెంటనే పోలీస్, ఫైర్ సహా అన్ని డిపార్టమెంట్లు వేగంగా స్పందించి సహాయక చర్యలు చేపట్టాయని తెలిపారు. ఘటన జరిగిన సమయంలో సుమారు 65 మంది పనిలో ఉన్నారని తెలిపారు. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి మెరుగైన వైద్య సేవలందిస్తున్నాం. వారికి పూర్తి చికిత్స ఉచితంగా అందించే బాధ్యత మా ప్రభుత్వానిది అన్నారు. ఇలాంటి దుర్ఘటనలను రాజకీయం చేసి, వ్యక్తిత్వం దిగజార్చుకోవద్దని సూచించారు. ఇలాంటి పరిస్థితుల్లో అందరం బాధితులకు అండగా ఉండాల్సిన బాధ్యత మనందరిదని మంత్రి దామోదర పేర్కొన్నారు. అనంతరం పటాన్ చెరు, మదీనగూడలోని ప్రైవేట్ ఆస్పత్రులలో చికిత్స పొందుతున్న కార్మికులను మంత్రి దామోదర రాజనర్సింహ పరామర్శించారు. మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్ తదితరులున్నారు.

## మీకో దండం మీ పార్టీకో దండం

హైదరాబాద్, జూన్ 30, (మనం బ్యూరో): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని ఎన్నిక ఆ పార్టీలో చిచ్చు రేపింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా రాంచందర్‌రావు నియామకంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రక టించారు. ఈమేరకు రాజీనామా లేఖను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి అందజేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాల యంలో రాజాసింగ్ మీడియాతో మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేయడానికి వస్తే తనను అడ్డుకున్నారని ఆరోపించారు. ఆనకు మద్దతు ఇచ్చిన వారిని కూడా ఫోన్ చేసి బెదిరించారు. రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎంపిక నామమాత్రంగా జరుగు తోందనీ, ఎవరిని అధ్యక్షుడిగా చేయాలో ముందే డిసైడ్ చేశారనీ, అలాంటప్పుడు ఇక నామినేషన్లు ఎందుకని ప్రశ్నించారు. బీజేపీ గుర్తుపై గెలిచి ఎమ్మె ల్యేగా ఉండటం సరికాదనీ, అందుకే తన శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని స్పీకర్‌ను కోరాలని కిషన్ రెడ్డికి చెప్పినట్లు వెల్లడించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావొద్దని కోరుకునే వారి సంఖ్య పార్టీలో ఎక్కువైందనీ, పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కష్టపడుతున్నా సరైన గుర్తింపు దక్కడం లేదని ఆవేద న వ్యక్తం చేశారు. బీజేపీ కోసం సర్వం ధారపోసి టెర్ర రిస్టులకు టార్గెట్ అయ్యా...నాతో పాటు నా కుటుంబ సభ్యులనూ టెర్రరిస్టులు టార్గెట్ చేశారు. మీకో దండం...మీ పార్టీకో దండం అంటూ రాజీనామా చేసి రాజాసింగ్ పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి వెళ్లిపో యారు. కాగా, బీజేపీ పార్టీకి రాజీనామా చేసిన ఎమ్మెల్యే రాజాసింగ్‌ను బుజ్జగించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన ప్రయత్నాలు ఫలించ లేదు. తన సమస్యను పార్టీ అధిష్టానం దృష్టికి తీసు కెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేసినప్పటికీ ఆయన అంగీకరించలేదని తెలిసింది. అయితే, బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి దక్కనంత మాత్రాన ఎవరూ డమ్మీలు కాదని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎన్నికలు పార్టీ నియామావళి ప్రకారమే జరుగుతున్నాయని పార్టీ నేతలు ప్రకటించారు. ఈ మేరకు ఎమ్మెల్యే పాయల్ శంకర్, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రాణి రుద్రమ మాట్లా డుతూ రాజాసింగ్ నామినేషన్ వేయడానికి 10 మంది సభ్యుల మద్దతు లేకపోవడంతో పార్టీని అప్రతిష్టపాలు చేసే విధంగా ఆరోపణలు చేశారని పేర్కొన్నారు.

## అంబేద్కర్ వర్శిటీలో అడ్మిషన్స్

- డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలు ప్రారంభం

హైదరాబాద్, మనం ప్రతినిధి: డా. బీఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ డిగ్రీ (బీఏ/బీకాం/బీఎస్సీ) కోర్సులు, పీజీ (ఎంఏ/ ఎంకాం/ ఎంఎస్సీ) కోర్సులు, బీఎల్ఐసీ, ఎంఎల్ఐసీ డిప్లొమా, పలు సర్టిఫికెట్ కోర్సుల్లో 2025-26 విద్యా సంవత్సరం ప్రవేశానికి అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదలైనట్లు విశ్వవిద్యాలయ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. విశ్వవిద్యాలయం మొదటిసారి సెమిస్టర్ విధానంలో ఆర్ట్స్ సబ్జెక్టులలో ఆర్థిక శాస్త్రం, చరిత్ర, ప్రజా పరిపాలన, రాజకీయ శాస్త్రం, సామాజిక శాస్త్రం) ఇంగ్లీష్ మీడియంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్‌ను ప్రవేశపెట్టిందని విద్యార్థి సేవ విభాగా అధిపతి పేర్కొన్నారు. అభ్యర్థులు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అధ్యయన కేంద్రాలలో మాత్రమే ఎంచుకోవాలన్నారు. ఆయా కోర్సుల్లో చేరడానికి విద్యార్హతలు, ఫీజు, కోర్సులు తదితర వివరాలను డబ్లుడబ్లుడబ్లు.బీఆర్ఏఓయూఆన్‌లైన్.ఇన్,డబ్లుడబ్లుడబ్లు.బీఆర్ఏఓయూ.ఏసీ.ఇన్ వెబ్‌సైట్‌లో పొందొచ్చని అధికారులు వెల్లడించారు. ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా ట్యూషన్ ఫీజును చెల్లించాలని, అంతకు ముందు చేరిన విద్యార్థులు సకాలంలో ఫీజు చెల్లించలేక పోయినవారు కూడా ఆగష్టు 13వ తేదీ లోపు ట్యూషన్ ఫీజును ఆన్ లైన్‌లో చెల్లించాలని తెలిపారు. పూర్తి సమాచారం కొరకు, ఆన్ లైన్ లో నమోదు తదితర అంశాలపై సందేహాలుంటే సమీపంలోని అధ్యయన కేంద్రంలో సంప్రదించాలని లేదా విశ్వవిద్యాలయ హెల్ప్ డెస్క్ నంబర్లు: 7382929570/580, 040-23680290/ 291/294/295 టోల్ ఫ్రీ నెం.18005990101లో సంప్రదించొచ్చని సూచించారు. డిగ్రీ, పీజీ ఓల్ బ్యాచ్ విద్యార్థులు రెండో, మూడో సంవత్సరంలో ఫీజు సకాలంలో చెల్లించలేక పోయినవారు, 2016-17 విద్యాసంవత్సరం నుండి 2024-25 వరకు అడ్మిషన్ ఉంటే నెట్ బ్యాంకింగ్/ క్రెడిట్/డెబిట్ కార్డ్ లేదా టీఎస్/ఏపీ ఆన్ లైన్ ద్వారా ట్యూషన్ ఫీజు చెల్లించవచ్చు అని వివరించారు. అయితే, ట్యూషన్ ఫీజు చెల్లించడానికి అఖరు ఆగష్టు 13, 2025 అని ఒక ప్రకటనలో వెల్లడించారు.

# అస్తవ్యస్తంగా గురుకుల విద్యావ్యవస్థ

- తెలంగాణ గురుకులాలను నిర్లక్ష్యం చేస్తుండ్రు?
- కేసీఆర్ హయాంలో ఆదర్శం..
- రేవంత్ పాలనలో నిర్వీర్యంఅత్యంత బాధాకరం హరీష్ రావు
- రేవంత్ ప్రభుత్వంపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు
- 13 నెలలుగా భవనాల అద్దె చెల్లించడం లేదు?
- విద్యార్థులు.. చిరిగిన దుస్తులతో పాఠశాలలకు వస్తుండ్రు?

హైదరాబాద్, మనం ప్రతినిధి: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక.. తెలంగాణలో విద్యావ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా తయారైందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం.. ముఖ్యంగా గురుకులాలను తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తోందని ఆయన దుయ్యబట్టారు. బీఆర్ఎస్ హయాంలో ఆదర్శంగా నిలిచిన గురుకులాలు వాటి పరిస్థితి నేడు దయనీయంగా మారిందని హితవు పలికారు. ప్రభుత్వ ఉదాసీనత వల్ల లక్షలాది మంది బడుగు బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తోందని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక, గురుకులాలకు ఆహార పదార్థాలు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు ఈ ఏడాది జనవరి నుంచి బిల్లులు చెల్లించడం లేదని హరీశ్ ఆరోపించారు. దీనివల్ల ఇప్పటికే కోడిగుడ్లు, మాంసం, అరటిపండ్ల సరఫరా నిలిచిపోయిందని గుర్తుచేశారు. జులై 1 నుంచి అన్ని రకాల సరఫరాలను నిలిపివేస్తామని కాంట్రాక్టర్లు హెచ్చరిస్తున్నారన్నారు. ఇది విద్యార్థుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ఇదిలాఉంటే, గత 13 నెలలుగా గురుకుల భవనాలకు సంబంధించిన అద్దె బకాయిలు పేరుకుపోయాయని హరీశ్ రావు తెలిపారు. సుమారు రూ. 450 కోట్లకు పైగా అద్దె చెల్లించకపోవడంతో, పలు ప్రాంతాల్లో భవన యజమానులు పాఠశాలలకు తాళాలు వేయడం మొదలుపెట్టారని ఆయన పేర్కొన్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే విద్యార్థులు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై చాలా రోజులు గడుస్తున్నా, విద్యార్థులకు అవసరమైన యూనిఫామ్స్, స్కూల్ బ్యాగులు, బూట్లు వంటి కనీస సౌకర్యాలను కూడా ప్రభుత్వం ఇప్పటివరకు అందించలేదని ఆయన మండిపడ్డారు. చిన్నారులు పాత, చిరిగిన దుస్తులతో పాఠశాలలకు వస్తున్న దృశ్యాలు తనను కలిచివేశాయని చెప్పారు. కేసీఆర్ హయాంలో దేశానికే ఆదర్శంగా నిలిచిన గురుకులాల వ్యవస్థ, రేవంత్ రెడ్డి పాలనలో ఇలా నిర్వీర్యం కావడం అత్యంత బాధాకరమని హరీష్ రావు వ్యాఖ్యానించారు.



వారిని చంపగలరేమో..

## కానీ, నక్సలిజాన్ని అంతం చేయలేరు?

- నక్సలైట్లతో చర్చలుండవన్న అమిత్ షా.. నారాయణ కౌంటర్

హైదరాబాద్, మనం ప్రతినిధి: నక్సలిజం నిర్మూలనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీశాయి. నిజామాబాద్ పర్యటనలో షా చేసిన ప్రకటనపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఘాటుగా స్పందించారు. నక్సలైట్లను చంపగలరేమో కానీ, నక్సలిజాన్ని మాత్రం అంతం చేయలేరని ఆయన అన్నారు. ఈ మేరకు సోమవారంనాడు నారాయణ ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తామని అమిత్ షా చెప్పడం హాస్యాస్పదంగా ఉందని నారాయణ ఎద్దేవా చేశారు. ప్రభుత్వ విధానాలు మారనంత వరకు ఇలాంటి సమస్యలు పరిష్కారం కావని ఆయన అభిప్రాయపడ్డారు. నక్సలైట్లతో చర్చలు జరపబోమని చెప్పడం కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.

నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, నక్సలిజంపై కీలక వ్యాఖ్యలు చేశారు. నక్సలైట్లు తక్షణమే హింసను వీడి, ఆయుధాలు పక్కనపెట్టి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. వారు ఆయుధాలు వీడేంత వరకు వారితో ఎలాంటి చర్చలు ఉండవని తేల్చిచెప్పారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు 10 వేల మంది నక్సలైట్లు లొంగిపోయారని ఆయన గుర్తుచేశారు. 'గిరిజన బిడ్డలను, పోలీసులను నక్సలైట్లు చంపినప్పుడు వారి తరఫున ఎవరూ మాట్లాడలేదు. కానీ, ఇప్పుడు మాత్రం చర్చల కోసం చాలా మంది ముందుకొస్తున్నారు' అని కొందరి వైఖరిని దుయ్యబట్టారు. అమిత్ షా చేసిన ఈ వ్యాఖ్యల నేపథ్యంలోనే సీపీఐ నారాయణ ఈ విధంగా స్పందించారు.

# శ్రీరామకృష్ణాపురంపురంలో ఘనంగా ముగిసిన జగన్నాథ రథయాత్ర



**రంగారెడ్డి, జూన్ 30 (మనం న్యూస్) :** మహేశ్వరం నియోజకవర్గం ఆర్కె పురం డివిజన్ పరిధిలోని శ్రీరామ కృష్ణాపురం ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల సరూర్నగర్ కో- ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ , అబిడ్స్ ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీనివాస ప్రభూజీ, శ్రీ నర్సింహ రావు ప్రభూజీ నేతృత్వంలో జగన్నాథ రథయాత్ర ను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సర్వశ్రీ శ్రీ దత్తేశ్వరానంద భారతి స్వామి తదుపరి ఉత్తరాధికారి శ్రీ కుర్తాళ పీఠం సమక్షంలో దీపారాధన నిర్వహించి రథయాత్రను ప్రారంభించారు. ఈ రథయాత్ర ను శ్రీ రామకృష్ణా పురం నుండి ప్రారంభమై, ప్రత్యంగిరా దేవి ఆలయం, వారాహి ప్రత్యంగిరా దేవి ఆలయం, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం, సాయిబాబా ఆలయం, అష్టలక్ష్మీ ఆలయాలను సందర్శించి, వాసవి కాలనీ ఆధ్యాత్మిక కేంద్రం వరకు వేడుకగా సాగింది. వేలాది మంది భక్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని వైభవోపేతంగా మార్చారు. కాలనీలోని వీధులన్నీ ఆధ్యాత్మికతతో నిండిపోయి పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడంలో ముఖ్య పాత్ర పోషించిన చిలుక మధుర ఉపేందర్ రెడ్డి సహకారం అమూల్యమైందన్నారు. శ్రీ రామ కృష్ణ పురంలో సనాతన ధర్మ ప్రచారం అభినందనీయమని పేర్కొని, శ్రీ జగన్నాథుని రథయాత్ర ఆధ్యాత్మికంగా ఎంత గొప్పదో విశేషంగా వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాధ ధీరజ్ రెడ్డి, పున్న గణేష్ నిర్మల, రాజశ్రీ రామారావు, వెంకటేశ్వర్లు, గణేష్, రాజేశ్, అన్నపూర్ణ, భాస్కర్, నరహరి రావు, గణేశ్ బాబు, శ్రవణ్, కిరణ్ కుమార్, హరీష్, శ్రీనివాసరావు, భరత్, మల్లేష్, సాయి కుమార్, రమేష్ బాబు,నీలిమ, రాధ, విజయ లక్ష్మీ, సుజాత, స్వర్ణలత, స్వప్న, అర్చన, రాణి, పుష్ప, మాధవి, సరిత, శారద, విద్యారెడ్డి, లలిత తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పోచమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు

- వార్షికోత్సవంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల, జూన్ 30(మనం న్యూస్ ) :** చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని చంద్రారెడ్డి నగర్ లోని పోచమ్మ ఆలయ మొదటి వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఆలయ మొదటి వార్షికోత్సవంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాలె యాదయ్యను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజకీయాలకతీతంగా గ్రామాభివృద్ధికి ప్రజలు ఐక్యమత్యంతో ఉండాలన్నారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ వెంకటరెడ్డి , తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు సత్యనారాయణ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మాలతి కృష్ణారెడ్డి , మాజీ సర్పంచ్ బండారి శైలజా ఆగిరెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిటిసి గుండాల రాములు, మాజీ సర్పంచులు మోహన్ రెడ్డి, భీమయ్య, నర్సింలు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, చేవెళ్ల మాజీ ఉపసర్పంచులు గంగి యాదయ్య , శ్రీనివాస్ యాదవ్ , నాయకులు పెంటారెడ్డి, దామోదర్ రెడ్డి, అంజిరెడ్డి, శేఖర్ రెడ్డి , ప్రవీణ్ ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# బోరు మోటారును స్టాటర్ ఏర్పాటు



**కడ్తాల్, జూన్ 30 (మనం, న్యూస్) :** కడ్తాల్ మండలం మక్త మాధారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల పక్కన కోట మైసమ్మ ఆలయం పక్కన బోరు మోటారు స్టాటర్ డబ్బాను గ్రామ బిఆర్ ఏస్ అధ్యక్షుడు ఎర్ర శ్రీనివాస్ గౌడ్ తన సొంత డబ్బులతో సోమవారం ఏర్పాటు చేశారు. దీంతో గ్రామ ప్రజలకు వాటర్ సమస్య తీరడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి సులోచన సాయిలు, మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి, మాజీ ఉప సర్పంచి గణేష్, నాయకులు ప్రభాకర్ గౌడ్, చెన్నయ్య, మహేందర్ గౌడ్, జంగయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సామాజిక శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

- కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్



**తుర్కయంజాల్, జూన్ 30 (మనం న్యూస్) :** కెవిపిఎస్ జిల్లా స్థాయి సామాజిక శిక్షణ తరగతు లు జులై 4,5 తేదీలలో తుర్కయాంజల్ మున్సిపాలిటీ మన్నెగూడ ఎన్ఆర్ఎస్ నగర్ లో 2 రోజుల పాటు జరగబోతున్నవి ఈ క్లాసుల జయప్రదాన్ని కోరుతూ రగన్నగూడ జిల్లా ప్రజా సంఘాల జిల్లా ఆఫీస్ లో సోమవారం ప్రెస్ మిట్ ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ సామెల్ మస్కు ప్రకాష్ కారత్ లు మాట్లాడుతూ, గురుకులాలను నిర్వీర్యం చేస్తున్నారని బెస్ట్ అవైలబుల్ స్కీం విద్యార్థినీ విద్యార్థులకు నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ బిల్లులు ఉండడం వలన జిల్లాలో విద్యార్థులను స్కూల్లో జాయిన్ చేసుకోవడం లేదని ఫీజులు కట్టమని పుస్తకాలు బట్టలు కొనమని ఎంతో మనోవేదనకు యజమాన్యాలు గురిచేస్తున్న అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర మంత్రులు కానీ జిల్లా కలెక్టర్ కానీ ఎలాంటి శ్రద్ధ చూపడం లేదని అన్నారు. విద్యార్థులకు విద్య అందించుటకు ఇప్పటికైనా పెండింగ్ బిల్లును విడుదల చేసి ప్రతి ఒక్క విద్యార్థిని పాఠశాలలో జాయిన్ చేయించి బట్టలు పుస్తకాలు అందించాలని కోరారు. సంక్షేమ హాస్టల్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు.ప్రకటనలకి ఆర్భాటాలకే పరిమితమైన మెనూ ఎక్కడా సక్రమంగా అమలు చేయడానికి అవసరమైన సిబ్బంది లేరని కనీసం ఈ పూట ఏమి పెట్టాలి అనేది కూడా ప్రభుత్వం నిర్ణయించకపోవడం సిగ్గుచేటని అన్నారు. మెరుగైన విద్య అందించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు.

జిల్లాలో దళితుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నామని భవిష్యత్తులో విద్యా వైద్యం ఉపాధి ఇండ్లు ఇళ్ల స్థలాలు ఉపాధి హామీ సమస్యలపై పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీస్ జిల్లా నాయకులు జే ఆశీర్వాదం, యాదగిరి.పి జంగయ్య పగిల్ల మధు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ



**కడ్తాల్, జూన్ 30 (మనం, న్యూస్) :** ఛత్తీస్ ఘడ్ లో జరిగిన 27 వ జాతీయ జూనియర్ మరియు సబ్ జూనియర్ బాలబాలికల క్రీడోత్సవాలలో తెలంగాణ బాలురు జట్లు పాల్గొని జూనియర్ బాలుర జుట్టు క్రీడా వ్యవస్థాపక రాష్ట్ర మహారాష్ట్ర జుట్టును చిత్తు చిత్తుగా ఓడించి ఫైనల్ మ్యాచ్లో ఢిల్లీతో హోరాహోరీగా పోరాడి 2-1- తేడాతో ఓడి ద్వితీయ స్థానంలో సిల్వర్ మెడల్ సాధించి తెలంగాణ టెన్నిస్ వాలీబాల్ క్రీడా కీర్తిని చాటడం అభినందనీయమని స్థానిక నాయకులు అన్నారు. జుట్టు క్రీడాకారులు.ఎ. గణేష్, కె.ఆజాద్, ఎ. సాత్విక్, జి. శోభన్, పి. శివకుమార్, మరియు యం. అఖిల్, శిక్షకుడు. మోహన్ మేనేజర్ పి. బ్రహ్మయ్య.. గత సంవత్సరం కూడా ఇదే విభాగంలో రెండవ స్థానంలో ఉత్తర్ ప్రదేశ్ లో జరిగిన జాతీయ స్థాయిలో గెలు పొందడం ఈ ఫైనల్లో ప్రథమ స్థానం కోసం పోరాడ చక్కటి ఫైట్ నిచ్చి అదే స్థానాన్ని పొందడం అభినందనీయమని, ఈ సందర్భంగా రాష్ట్ర టెన్నిస్ వాలీబాల్ అసోసియేషన్ బాధ్యులు సి. ఇ. ఓ నర్సింహ, అధ్యక్షుడు డా. బాల్ రాజ్, కార్యదర్శి, అంతర్జాతీయ క్రీడాకారుడు శివ శంకర వర ప్రసాద్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లా సురేందర్ రెడ్డి, కడ్తాల్ మండల్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ కడ్తాల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్, మాజీ సర్పంచి నాయిని నరేందర్, క్రీడాకారులను కోచ్ మేనేజర్లను అభినందించారు.

# నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం

- పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు
- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**రంగారెడ్డి, జూన్ 30 (మనం న్యూస్) :** నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం అని పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎం ఎల్ ఏ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారం మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని అనిత నగర్ నందు మార్నింగ్ వాక్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను ప్రస్తావించారు. కాలనీ నందు ఉన్న పార్కులను ఆధునికీకరణ చేయాలని కోరారు.పార్క్ కంపౌండ్ వాల్ కూలిపోయింది అని దానిని నిర్మించాలని కోరారు. కాలనీల యందు ఉన్న బి.టీ.రోడ్ల స్థానంలో బ్లాక్ టాప్ రోడ్లు వేయాలని తెలిపారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పార్కులను తప్పకుండా ఆధునికీకరణ చేస్తామని హామీ ఇచ్చారు. నూతన రోడ్ల నిర్మాణం విషయంలో అధికారులతో చర్చించి నూతన రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. వర్షపునీరు పోవడానికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తామని హామీ ఇచ్చారు. చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,మాజీ అధ్యక్షులు పోచబోయిన జగదీష్ యాదవ్,టంగుటూరి నాగరాజు,యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,కాలనీవాసులు భాస్కర్ చారి, బాబూరావు, కృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చైతన్యపురి లో అగ్ని ప్రమాదం



**రంగారెడ్డి, జూన్ 30 (మనం న్యూస్) :** చైతన్యపురిలోని న్యూ మారుతి నగర్ కాలనీలో నివాసముండే శ్రీనివాస్ ఇంట్లో సోమవారము ఉదయము షార్ట్ సర్క్యూట్ సంభవించింది. వెంటనే మంటలు చెలరేగడంతో ఇంట్లో ఉన్న వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. దాదాపు రెండు లక్షల వరకు విలువ చేసే గృహోపకరణాలు అగ్నికి ఆవుతైనట్లు ఎల్బీనగర్ ఫైర్ అధికారి శ్రీధర్ తెలిపారు. ఈ ప్రమాదంలో శ్రీనివాస్ కుమారుడు ప్రణవ్ (22) కు గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

సమాచారం అందుకున్న పోలీసులు, హైడ్రా, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను వ్యాప్తించకుండా అదుపు చేశారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. సమాచారం అందుకున్న ఐదు నిమిషాల్లోనే ఎల్బీనగర్ ఫైర్ స్టేషన్ అధికారి శ్రీధర్ తన బృందంతో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. సంఘటన స్థలానికి స్థానిక కార్పొరేటర్ రంగ నరసింహ గుప్త చేరుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. జరిగిన నష్టంపై సంబంధిత అధికారులకు మాట్లాడి న్యాయం చేస్తానని బాధితులకు భరోసా ఇచ్చారు. సరూర్నగర్ డిప్యూటీ కమిషనర్ సుజాత సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

# కామిశెట్టి వెంకట్ జీవితం అందరికీ ఆదర్శం

- టిపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త



**రంగారెడ్డి, జూన్ 30 (మనం న్యూస్) :** కామిశెట్టి వెంకట్ జీవితం అందరికీ ఆదర్శం అని టి పీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.సోమవారం తన నివాసానికి వచ్చిన సందర్భంగా కామిశెట్టి ప్రభాకర్ ని ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతాడో లేడో అనుకున్న పిల్లాడు మాట్లాడడం కాదు పెదాలు కదిలించి స్వరం బయటకి రాకుండా పెదాలు కదిలించి పాటలు పడుతున్నాడు అని ఆయన జీవితం అందరికీ ఆదర్శం అని ఆయన అన్నారు. రాష్ట్రపతి అవార్డు , తెలుగు బుక్, జీనియస్ బుక్ ఆఫ్ వరల్ రికార్డ్స్ సాధించాడు అని ఆయన తెలిపారు.

మానసిక వైకల్యాన్ని జయించి ఆదర్శంగా నిలిచిన కామిశెట్టి వెంకట్ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ని కూడా కలిశాడు అని ఆయన తెలిపారు. ఆయన్ని చూసి ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలి అని ఆయనకు తోడుగా ఉంటాను అని ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.

# పోచమ్మ ఆలయం మొదటి వార్షికోత్సవ పూజలు



**చేవెళ్ల, జూన్ 30 (మనం న్యూస్) :** చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని చంద్రారెడ్డి నగర్ కాలనీలో పోచమ్మ ఆలయం మొదటి వార్షికోత్సవం కార్యక్రమం సోమవారం చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు, కాలనీవాసులు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, మాజీ జడ్పీటీసీ మాలతి కృష్ణారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చింపుల సత్యనారాయణ రెడ్డి,రాములు,మాజీ సర్పంచులు మోహన్ రెడ్డి,భీమయ్య,నర్సింలు, వైస్ చైర్మన్ మల్లేష్, చేవెళ్ల ఉ ఉప సర్పంచ్ లు గంగి యాదయ్య,శ్రీనివాస్ యాదవ్,నాయకులు గుడుపల్లి పెంటారెడ్డి,దామోదర్ రెడ్డి,అంజిరెడ్డి, శేఖర్ రెడ్డి,ప్రవీణ్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ అనంతరం సమాజ సేవకు సేవలు అందించాలి

- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బడంగ్ పేట్, జూన్ 30 (మనం న్యూస్) :** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని, పదవి విరమణ అనంతరం సమాజసేవకు తమ సేవలు అందించాలని మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు.

సోమవారం మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్పేట్ జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని బి వెంకటనారాయణ రెడ్డి దంపతులను శాలువుతో సత్కరించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులకు విద్య బోధన చేసి వారినీ తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ స్వర్ణకంటి అర్జున్, పెద్దబావి ఆనంద్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాసరెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, భీమిడి జంగారెడ్డి, నరేందర్ రెడ్డి, మర్రి నరసింహారెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు న్యాయం అందించడమే లక్ష్యం

- జిల్లా ఎస్పీ డి. జానకి



**మహబూబ్ నగర్, జూన్ 30 (మనం న్యూస్) :** ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమం ద్వారా ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, వాటిని చట్టపరమైన ధృక్పథంతో త్వరితగతిన పరిష్కరించడం ప్రధాన లక్ష్యంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని జిల్లా ఎస్పీ డి. జానకి, తెలిపారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి మొత్తం 15 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి. ప్రతి ఫిర్యాదు విషయాన్ని గమనించి సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు నేరుగా ఫోన్ ద్వారా సంప్రదించి, బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి వ్యక్తిని గౌరవంతో స్వీకరించి, వినతులను సమగ్రంగా పరిశీలించి, అవసరమైన విచారణ చేసి న్యాయాన్ని కల్పించడం పోలీస్ శాఖ యొక్క బాధ్యత, అని అన్నారు. ఈ విధంగా ప్రజలలో పోలీస్ వ్యవస్థపై నమ్మకాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదును ఆన్లైన్లో నమోదు చేసి, వాటి పరిష్కార స్థితిని నిరంతరం సమీక్షిస్తూ ప్రజలకు సమర్థవంతమైన, పారదర్శక సేవలు అందించేలా చర్యలు చేపట్టామని తెలిపారు. అంతేకాక, ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావడమొల్ల తక్షణ స్పందన, చట్టపరమైన సహాయం అందే అవకాశాలు పెరుగుతాయని ఎస్పీ తెలిపారు.

## 'నేను' బహువచనం



నా పాదాల కింది నేలను
వాడు పొరలు పొరలుగా
పాతాళం వరకు తొవ్వుతున్నాడు
ఆధారం కోల్పోయిన 'నేను'
అగాధంలో పడి ఏడుస్తున్నాను

చెట్టుచేమలను నరుకుతూ నరుకుతూ
మైదానాలను దాటి చిట్టడవి మీదుగా
మాడడవులను మరు భూములుగా మార్చాడు
కారడవుల మధ్య నిలిచి వల్లకాడు చేస్తున్నాడు

నేడు 'నేను' చెట్టు నీడ లేక
మొదలు నరికిన చెట్టులా
నిట్ట నిలువుగా కూలుతున్నాను

'నేను' ఎంతో కాలంగా గమనిస్తున్నాను
నా భుజం మీద తుపాకీ పెట్టి
ట్రిగరు మాత్రం వాడే ఒడుపుగా నొక్కుతున్నాడు
గుళ్లవర్షంలో నేను రక్తధారగా మారుతున్నాను

ఇదేమిరా అని నేను నసుగుతూ ప్రశ్నించాను
వాడు నవ్వుతూ శాంతి కోసం అన్నాడు
మరో మాటగా అభివృద్ధి అంటాడు.

**- డా.ఎడ్ల కల్లేశ్**
9866765126

ఎడిట్ పేజీ కోసం మీ సామాజిక విశ్లేషణలు, సాహిత్య వ్యాసాలు
**manamlekhalu@gmail.com**
మెయిల్ అడ్రస్‌కు పంపగలరు.
- ఎడిటర్

# నిస్వార్థ సేవకు నిలువెత్తు నిదర్శనం



శత్రువుల నుండి దేశాన్ని కాపాడే సైనికుల్లాగే రోగాల బారి నుండి మన శరీరాన్ని రక్షించేవారు వైద్యులు. 'వైద్యో నారాయణో హరిః' అన్న మాట వారి గొప్పదనాన్ని చాటి చెబుతుంది. తమ వ్యక్తిగత జీవితాలను సైతం పక్కనబెట్టి ఎన్నో బాధలున్నా నవ్వుతూ రోగుల కష్టాలను విని వారికి ఉపశమనం కలిగించే వైద్యులు నిజంగా దైవ సమానులు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో రోగి బంధువులు కూడా దగ్గరకు రాని పరిస్థితుల్లో తమ ప్రాణాలను పణంగా పెట్టి లక్షలాది మంది జీవితాలను కాపాడిన వైద్యుల త్యాగం అద్వితీయం. దురదృష్టవశాత్తు, ఈ మహత్తర సేవలో చాలా మంది వైద్యులు తమ ప్రాణాలను కోల్పోయారు.



వైద్యుల నిస్వార్థ సేవలను గుర్తించి గౌరవించుకోవడానికి ప్రతి సంవత్సరం జూలై 1న భారతదేశంలో జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటారు. ఇది ప్రఖ్యాత వైద్యులు, విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధులు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ బిదాన్ చంద్రరాయ్ జయంతి, వర్ధంతి కూడా.

1882 జూలై 1న బీహార్‌లోని పాట్నాలో జన్మించిన డా. బి.సి. రాయ్, కలకత్తాలో తన వైద్య విద్యను పూర్తి చేసి, లండన్‌లో ఉన్నత విద్యనభ్యసించారు. 1911 లో భారతదేశంలో వైద్య వృత్తిని ప్రారంభించి, తర్వాత కలకత్తా మెడికల్ కాలేజీలో అధ్యాపకుడిగా చేరారు. మహాత్మా గాంధీకి వ్యక్తిగత వైద్యుడిగా వ్యవహరించిన ఆయన, సహాయ నిరాకరణ ఉద్యమంలో గాంధీజీతో కలిసి పనిచేశారు.

చిత్తరంజన్ క్యాన్సర్ ఆసుపత్రి, కమలా నెహ్రూ మెమోరియల్ ఆసుపత్రి, జాదవ్‌పూర్‌లో టి.బి. ఆసుపత్రి, అలాగే 1926లో మహిళలు, పిల్లల కోసం చిత్తరంజన్ సేవాసదన్ నెలకొల్పడంలో కీలక పాత్ర పోషించారు. దేశానికి 80 ఏళ్లు చేసిన గొప్ప సేవలను నమోదు చేసుకున్న ఆయన 1962 జూలై 1న కన్నుమూశారు. ఆయన స్మారకార్థం 1962లో డాక్టర్ బి.సి. రాయ్ నేషనల్ అవార్డును, 1976లో డాక్టర్ బి.సి. రాయ్ జాతీయ అవార్డును ఏర్పాటు చేశారు.

భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న'తో దేశం ఆయన్ని సత్కరించింది. డా. బి.సి. రాయ్ వంటి అంకితభావం కలిగిన వైద్యులు ఎంతో మంది ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తున్నప్పటికీ కొద్దిమంది వైద్యుల అనైతిక కార్యకలాపాలు మొత్తం వైద్య వృత్తికే కళంకాన్ని తెస్తున్నాయి.

వైద్య రంగం కార్పొరేటీకరణ అయినప్పటి నుండి వైద్యం ఖరీదైనదిగా మారింది. అవసరం ఉన్నా లేకపోయినా వ్యాధి నిర్ధారణా పరీక్షల పేరుతో, ల్యాబ్ల నుండి మెడికల్ స్టోర్ల వరకు కమీషన్లకు కక్కుర్తిపడి రోగుల నుండి డబ్బును దోచుకోవడం బహిరంగ రహస్యంగా మారింది. గర్భిణులకు సాధారణ ప్రసవానికి అవకాశం ఇవ్వకుండా సిజేరియన్లకే ప్రాధాన్యత ఇవ్వడం ఆందోళనకరం.

అంతేకాకుండా ప్రభుత్వ ఆసుపత్రులలో జీతం తీసుకుంటూ అక్కడ నాణ్యమైన సేవలు అందించకుండా వ్యక్తిగత ఆసుపత్రులను నిర్వహించడం, కమీషన్ల కోసం ఆరాటపడటం వంటి విమర్శలు వైద్య రంగానికి చెడ్డపేరు తెస్తున్నాయి.

**ఆరోగ్య సవాళ్లు - ఒక పరిష్కారం దిశగా:**

ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో అనారోగ్యాలతో బాధపడుతున్న వారిలో అధిక శాతం మన దేశంలోనే ఉన్నారు.

ఊబకాయం, క్యాన్సర్, మధుమేహం, గుండె జబ్బులు, వివిధ అవయవ సంబంధిత వ్యాధులు ప్రజలను పట్టిపీడి స్తున్నాయి. క్రమరహిత ఆహారపు అలవాట్లు, మాం సాహారం, జంక్ ఫుడ్ అధికంగా తీసుకోవడం, వ్యాయామం లేకపోవడం, సరైన నిద్ర లేక పోవడం, ఎక్కువసేపు ఒకే దగ్గర కూర్చొని చేసే ఉద్యోగాలు వంటివి దీనికి ప్రధాన కారణాలు. యువతలో పొగాకు, మద్యం సేవించే వారి సంఖ్య పెరుగుతూ ఉండటం ఊపిరితిత్తులు, కాలేయం, కిడ్నీల ఆరోగ్యాన్ని దెబ్బతీసి, క్యాన్సర్ ప్రమా దాన్ని పెంచుతోంది.

నిర్మాణ కార్యకలాపాలు, కర్మాగారాలు, వాహనాల సంఖ్య పెరుగుదల వలన గాలి కాలుష్యం పెరిగి, ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాసకోశ వ్యాధులు పెరుగుతున్నాయి. నీటి కాలుష్యం, శుద్ధి చేయని నీరు త్రాగడం వలన పొట్టకు సంబంధించిన వ్యాధులు కూడా వృద్ధి చెందు తున్నాయి. ప్రభుత్వాలు తమ పరిధిలో ఆరోగ్య సమస్యలను తగ్గించడానికి కృషి చేస్తున్నప్పటికీ, మారుమూల ప్రాంతాలకు ప్రత్యేక సేవలను అందించడానికి భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) టెలిమెడిసిన్ ప్రాజెక్టును ప్రారం భించింది.

ప్రస్తుతం, భారతదేశంలో మొత్తం 74,306 పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లు, 1,18,190 ఎంబిబిఎస్ సీట్లు ఉన్నాయి.

నేషనల్ మెడికల్ కమిషన్ ప్రకారం, 13,86,150 మంది అల్లోపతిక్ డాక్టర్లు నమోదు కాగా, ఆయుష్ మంత్రిత్వ శాఖ 7,51,768 మంది ఆయుష్ ప్రాక్టీషనర్లు ఉన్నట్లు తెలిపింది. వీరిలో 80% మంది అందుబాటులో ఉన్నారని అంచనా వేస్తే, దేశంలో డాక్టర్- జనాభా నిష్పత్తి 1:811 గా ఉంది. ఈ నిష్పత్తిని మెరుగుపరచడానికి ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది.

కొత్త మెడికల్ కళా శాలల ఏర్పాటు (157 ఆమోదిత కళాశాలల్లో 131 కార్యాచరణలో), ప్రస్తుత కళాశాలల్లో ఎంబి బిఎస్, పీజీ సీట్ల పెంపు, ప్రధాన్ మంత్రి స్వాస్థ్య సురక్షా యోజన కింద సూపర్ స్పెషాలిటీ బ్లాక్ల నిర్మాణం (75 ప్రాజెక్టులకు 71 పూర్తి), కొత్త ఎయిమ్స్‌ల ఏర్పాటు (22 ఎయిమ్స్లకు ఆమోదం రాగా, 19లో కోర్సులు ప్రారంభం) వంటివి ఇందులో భాగంగా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యుల లభ్యతను పెంచడానికి ప్రభుత్వం దృష్టి సారించింది.

ఎంబిబిఎస్ సిలబస్‌లో కుటుంబ దత్తత కార్యక్రమం చేర్చబడింది, దీని ద్వారా విద్యార్థులు గ్రామాలను దత్తత తీసుకుని సేవలందిస్తారు. ఎన్ఎంసి యొక్క జిల్లా రెసిడెన్సీ కార్యక్రమం కింద పీజీ విద్యార్థులను జిల్లా ఆసుపత్రులలో నియమిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే నిపుణులైన డాక్టర్లకు హార్డ్ ఏరియా అలవెన్స్, నివాస వసతులు కల్పిస్తున్నారు.

సిజేరియన్ సెక్షన్ల కోసం నిపుణులైన డాక్టర్లకు (గైనకాలజిస్టులు, పీడియా ట్రిషియన్లు, అనస్థీషియన్లు) గౌరవ వేతనం ఇస్తున్నారు. డాక్టర్లు, ఏఎన్ఎంలకు సకాలంలో ఏ ఎన్సి చెకప్లు, టీనేజర్ల లైంగిక ఆరోగ్య కార్యక్రమాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఉన్నాయి. నిపుణులను ఆకర్షించడానికి రాష్ట్రాలకు కట్టుబాటు లేని జీతం అందించే వెసులు బాటు కల్పించారు. ఎన్హెచ్ఎం కింద, కఠిన ప్రాంతాల్లో పనిచేసే వారికి పీజీ కోర్సులలో ప్రాధాన్యత ప్రవేశం, గ్రామీణ వసతి మెరుగుదల వంటి ఆర్థికేతర ప్రోత్సాహకాలు కూడా ప్రవేశపెట్టబడ్డాయి. నిపుణుల కొరతను అధిగమించడానికి డాక్టర్ల బహుళ-నైపుణ్యాన్ని ప్రోత్సహిస్తున్నారు.

**ఆరోగ్యకరమైన భారతదేశానికి పరిష్కారాలు:**

ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడానికి, వ్యక్తిగత స్థాయిలో వేళకు భోజనం చేయడం, మాంసాహారాన్ని తగ్గించడం, మద్యం మానడం, క్రమం తప్పకుండా వ్యాయామం, యోగా, శ్వాస వ్యాయామాలు పాటించాలి.

అభివృద్ధి చెందిన దేశాల వలె, మన దేశంలో కూడా ఆరోగ్య బీమాలను తీసుకోవడం అత్యవసర సమయాల్లో ప్రజలకు అమూల్యమైన మద్దతును అందిస్తుంది. ఇది వ్యక్తిగత ఆరోగ్య భద్రతకు, దేశ ఆరోగ్య వ్యవస్థకు బలమైన పునాది అవుతుంది.

**- జనక మోహన రావు దుంగ**
8247045230

# అంతరంగంలో అల్లకల్లోల పరిస్థితులు



ఎక్కడ చూసినా అరాచకాలు, హత్యలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. పరువు హత్యలు, ప్రేమ హత్యల గురించి అనునిత్యం వార్తాకథనాలు వెలువడుతున్నాయి. ఇటీవలి కాలంలో సంచలనం సృష్టించిన హనీ మూన్ హత్య, ఈ తరహాలో జరుగుతున్న ఇతర హత్యల గురించి వింటుంటే దిగ్భ్రాంతి కలుగక మానదు. అయితే వీటన్నింటి కంటే భిన్నమైనది ఆత్మహత్య. ఇటీవలి కాలంలో ఆత్మహత్యల సంఖ్య పెరిగిపోతున్నది. కుటుంబ సమస్యలు,ఆర్థిక సమస్యలు, అప్పుల బాధలు కొంతమంది వ్యక్తులను నిలకడగా ఉండనీయడం లేదు.మానసిక వత్తిళ్ళు,మనో క్లేశాలు మనసును ప్రశాంతతకు దూరం చేస్తున్నాయి.

మనసును కకావికలం చేస్తున్న ఎన్నో ఉద్విగ్న భరితమైన సంఘటనలు ఊపిరిని ఉరికంబమెక్కిస్తున్నాయి. పంటచేలను చీడపీడల నుండి కాపాడే పురుగుమందులు ఆత్మహత్యలకు ఆయుధాలవుతున్నాయి. అర్థవంతమైన జీవితాలు అర్థాంతరంగా ముగుస్తున్నాయి. ఆత్మహత్యల అంకంలో నమ్మక ద్రోహాలు, మోసాలు కూడా కీలక పాత్ర వహిస్తున్నాయి.

నమ్మించి,నరకం చూపించే పరిస్థితులను తట్టుకోలేక, క్రుంగుబాటుకు గురై, ప్రాణాలు తీసుకుంటున్న వారెందరో మనకు అగుపిస్తారు. అప్పుల బాధలు పడలేక, వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.ప్రేమల పేరుతో జరుగుతున్న వంచనకు ఫలితంగా బలవన్మరణాలు-విలాసవంతమైన జీవితాలకు అలవాటు పడి, డబ్బు దొరక్క ఊపిరి తీసుకుంటున్న పరిస్థితులు...ఇలా ఒకటేమిటి ఎన్నో.. మరెన్నో వర్తమానంలో చోటు చేసుకుంటున్న విపరీతమైన పరిణామాలు అత్యంత హృదయ విదారకంగా ఉంటున్నాయి.

కాలం తీరకుండా కాటికి పోయే పరిస్థితులు దాపురించడం వలనో, ఇతరుల వలన భరింపశక్యం కాని మనో క్లేశాలు సంభవించడం వలనో, జీవించడానికున్న అన్ని మార్గాలు మూతబడి,ఎలాంటి సహాయం అందని అత్యంత దయనీయమైన పరిస్థితులు ఏర్పడడం వలనో, క్షణికావేశం వలనో అర్థాంతరంగా తుది శ్వాస విడిచే తీవ్రమైన మానసిక రుగ్మతను, బలవన్మరణాన్ని సంక్షిప్తంగా 'ఆత్మహత్య' అని నిర్వచించవచ్చు.ప్రతీ మనిషి జీవితంలో ఎన్నో సంఘటనలు జరుగుతుంటాయి.

జీవితమంటే సుఖ దుఃఖాల సమ్మేళనం. కష్టాలు,కన్నీళ్లు, మన వెంటే నీడలా అనుసరిస్తాయి. ఆనందం, విషాదం అన్నీ మన శరీరంలో ప్రాణమున్నంత వరకే.మనమున్నంత వరకే ఈ ఆవేదనలు,ఆక్రందనలు.

ప్రాణం పోయిన తర్వాత ఏం జరుగుతుందో ఎవరికీ అంతుబట్టని వింత రహస్యం.మన శరీర అవయవాలన్నీ సక్రమంగా పనిచేసినంతవరకే మన వీరత్వం. ఒక్కసారి మన ఆరోగ్యం దెబ్బతిని, మంచానికి పరిమితమైన నాడు అప్పటి వరకు మనం అనుభవించిన భోగభాగ్యాలు కల మాదిరిగా కనుమరుగు కాక తప్పవు.బ్రతికున్నంత కాలం ఈర్ష్యా ద్వేషాలతో, ధనమదంతో,అహంకారంతో,ఆధిక్యతా భావజాలంతో విర్రవీగిన గొంతులన్నీ మూగబోక తప్పవు. చేసిన మోసాలకు, ఘోరాలకు,తప్పిదాలకు ప్రాయశ్చిత్తం చెల్లించక తప్పదు.

ఆకాశ హర్మ్యాల్లో విహరించినా,పట్టు పరుపులపై పవళించినా, పూరి గుడిసెలో,నేలపై పవళించినా,పంచభక్ష్య పరమాన్నాలు భుజించినా, నోట్ల కట్టల మధ్య,బంగారు ఆభరణాల మధ్య ఆడంబరంగా,దర్పంగా జీవించినా చివరకు మిగిలేది శూన్యం. ఎలా పుట్టామో అలాగే కన్ను మూయక తప్పదు.బ్రతికున్నంత వరకు మన సంపదను చూసి,కాకుల్లా మూగిన వారంతా శవం పక్కన క్షణమైనా నిలవజాలరు.

మన జీవితాన్ని మనం ఒక్కసారి ఆలోచించు కోవాలి. ఎందుకు జన్మించామో,ఆ జన్మకు సార్థకత ఎలా సమకూరుతుందో ఒక్కసారి ఆలోచించు కోవాలి.విజ్ఞానం పెరిగింది. సౌకర్యాలు పెరిగాయి.విలాసవంతమైన జీవితం మానవ జీవితాలను మలుపు తిప్పింది. వైద్య సదుపాయాలు పెరిగాయి. సగటుమానవ ఆయుః ప్రమాణం పెరిగిందని భ్రమిస్తున్నాం.

విలాసవంతమైన జీవితం గడుపుతున్నాం అనే భ్రమలో మనమున్నాం. కాని విలాసాలతో పాటుగా వికటించిన ఆరోగ్యం గురించి మరచి పోతున్నాం. భోగాలు రోగాలను తెచ్చిపెడుతున్నాయి. రోగాలకు సగటు జీవుల జీవితాలు తలక్రిందులైపోతున్నాయి. విలాస వంతమైన జీవితం గడుపుతూ,కరెన్సీ పాన్పుల మీద శయనిస్తూ, అదే జీవితమని భ్రమించడం తాత్కాలికం.పలు రోగాలతో ప్రతినిత్యం చస్తూ బ్రతుకుతూ, బ్రతుకు జీవుడా అనుకుంటూ జీవశ్చవాల్లా బ్రతుకీడ్చడం కంటే నరకం మరొకటుండదు. ప్రతినిత్యం బ్రతుకు కోసం పోరాటమే. ఏదో సాధించాలని ఆరాటమే. తినడానికి తిండిలేక ఆకలితో అలమటించే జనం కొందరు,అన్నీ ఉన్నా తినలేని అసహాయ పరిస్థితుల్లో మరికొందరు. ఎన్ని పోరాటాలు చేసినా,తల్లక్రిందులుగా తపస్సు చేసినా 50 ఏళ్ళకంటే ఎక్కువగా జీవించలేని దుస్థితి ఏర్పడింది.అంతకంటే పైబడి జీవించినా అనారోగ్య పీడితులుగా కాలం వెళ్ళదీయక తప్పడం లేదు. ఆరోగ్యం కోసం ఎంత తపించినా కాలుష్యం మధ్య జీవించడం,కల్తీ పదార్థాలు భుజించడం వంటి పలు కారణాల వలన మానవ ఆయుః ప్రమాణం హారతి కర్పూరంలా హరించుకు పోతున్నది.ఈ మాత్రం జీవితానికి ఇతరులను వేధించుకు తినడం ఎందుకు? పీడించుకుతిని, జీవించడమెందుకు? గాలిలో దీపాల్లా ఎప్పుడు ఆరి పోతాయో తెలియని భద్రత లేని బ్రతుకుల కోసం ఇంతటి స్వార్థం ఎందుకు? డబ్బు సంపాదన పేరుతో ఇతరుల పొట్ట కొట్టడం దేనికి? అహంకారంతో విర్రవిగి, అసూ యతో చెలరేగి ఇతరుల జీవితాలను శాసించి,వారి స్వేచ్ఛను హరించి,మనో వేదనకు గురి చేసి, ఆత్మహత్యల వైపు పురి గొల్పడం దేనికి సంకేతం? మనిషిలో మానవత్వం నశించి పోవడం వలన, మంచి చెడుల మధ్య విచక్షణ గుర్తించక పోవడం వలన ఎన్నో జీవితాలు బలై పోతున్నాయి. సమాజంలో చోటు చేసుకుంటున్న పలు కారణాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక,ఆరోగ్య సమస్యలు, ఇతరులు పెట్టే క్షోభ ఆత్మహత్యలకు దోహదం చేస్తున్నాయి. ఆత్మహత్యలకు పాల్పడే వారిని పిరికి వారిగా భావించడం, బ్రతికుండగా ఆదుకోలేని వారు చనిపోయిన తర్వాత కూడా కారణాలు తెలుసుకోకుండా, నిందలు వేయడం భావ్యం కాదు. చిన్న గాయం తగిలితేనే బాధపడే వారు, ఎలాగైనా బ్రతకడానికి నిరంతరం పోరాటం చేసే వారు,ఎన్నో సమస్యల సుడి గుండాలను దాటుకుంటూ,కష్టాలను అనుభవించిన వారు ఆత్మహత్యలకు ఎందుకు పాల్పడుతున్నారు? ఏ హృదయంలో ఎలాంటి బడబాగ్ని జ్వాలలు పెల్లుబికుతున్నాయో, ఎవరి స్వార్థం కన్నీళ్లు పెట్టిస్తున్నదో, ఎవరి హింస వేదనగా మారి మనసును అల్లకల్లోలం చేస్తున్నదో ఎవరికి తెలుసు? ధనవంతులు కావచ్చు పేదవారు కావచ్చు, జీవితం లో మనశ్శాంతి కరువై,తీవ్ర మనో వేదనకు గురై, అర్థాంతర మరణాల కు చోటివ్వడం చూస్తున్నాం.కొంత మంది ప్రేమల పేరుతో తీవ్రంగా వంచించబడి, మనో వ్యాకులతకు గురౌతున్నారు. అమాయకులను ప్రేమ పాశంలో బంధించి,చల్లగా జారుకుంటూ, తప్పించుకునే వారిని చూస్తున్నాం. ఎన్నో ప్రేమ బంధాలు కృత్రిమ ప్రేమ బంధాలని తెలుసుకుని, మనసు వికలమై,తీరని ఆవేదనతో తల్లడిల్లిన హృదయాలకు నచ్చచెప్పు కునే స్థాయి దాటి పోయి, భరించలేని హృదయ భారంతో ఆత్మహత్యలకు పాల్పడు తున్న వారెందరో? కపట ప్రేమతో, వంచనతో జీవితాలతో ఆటాడుకుని, నిండు జీవితాలను బలిచ్చే కఠిన కర్కశ హృదయాల మధ్య బ్రతక లేక ఆవేదనతో ఆత్మహత్యలకు పాల్పడే వారెందరో? ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారికి ధనిక,పేద అనే తారతమ్యం లేదు.



తిండి లేక కొంతమంది,అనారోగ్యంతో కొంతమంది, ఆర్థిక బాధలతో మరికొంత మంది తమ జీవితాలను ముగిస్తున్నారు. శాశ్వత నిద్రలోకి జారుకుంటున్నారు. వ్యసనాలకు బానిసలై, విలాసాలకు అలవాటు పడి,డబ్బు చేతికందక ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారిని మనం చూస్తున్నాం. నచ్చిన వారితో పెళ్ళి జరగ లేదని కొంతమంది, తల్లిదండ్రులు తమ విలాసాలకు డబ్బు ఇవ్వలేదని, తమ కోరికలు తీర్చడం లేదని మరికొంత మంది సునాయాసంగా ప్రాణాలు తీసుకుంటున్నారు. అసమంజసమైన కారణాలతో మరణించే వారిని ఆర్థిక ఇబ్బం దులతో,అప్పుల బాధలు భరించలేక ఆత్మహత్యలకు పాల్ప డుతున్న వారిని కాపాడేవారెవరు? ఆత్మహత్యలను కట్టడి చేసే వ్యవస్థలు మనకున్నాయా? పరువు పేరుతోనో,ఇతరులకు ఇబ్బంది కలిగించకూడదనే ధ్యేయంతోనో ఎవరికీ చెప్ప కుండా తమలో తాము క్రుంగిపోతూ, హృదయాన్ని పిండేసే సంఘటనలతో తల్లడిల్లుతూ ఉసురు తీసుకు కుంటున్న వారెందరో?

వారి ఉసురు తీస్తున్న వారెందరో?ఆత్మహత్యల నేపథ్యాన్ని విశ్లేషించి,అవగతం చేసుకోవాలి. ఆత్మహత్యకు పాల్పడి,ఈ లోకాన్ని విడిచి పెట్టి పోయిన తర్వాత కూడా విగత జీవులపై అబద్ధపు ప్రచారాలు చేస్తూ,చులకనగా మాట్లాడడం దారుణం.ఎన్నో బాధలతో హృదయం బరువెక్కి,మానసికంగా నలిగిపోయి, భరింపశక్యం కాని వేదనతో జీవితాన్ని చాలించి పోయిన వ్యక్తుల గురించి కాలక్షేపం కబుర్లు చెప్పుకుంటూ, ఆనందించే పైశాచికత్వం విడనాడాలి. ఆత్మహత్యలకు కారణం తెలుసుకుని నివారించడానికి ప్రయత్నించాలి. ప్రపంచంలో ప్రతీ 43 సెకండ్లకు ఒకరు చొప్పున ప్రతీ ఏడాది ఏడు లక్షల మందికి పైగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు ఒక అంచనా. అర్థవంతమైన జీవితాలను అర్థాంతరంగా ముగించాలని ఏ వ్యక్తి కోరుకోడు.బ్రతుకు బరువై,భద్రత కరువై, జీవించడానికి కడవరకూ పోరాటం చేసి,గత్యంతరం లేని పరిస్థితుల్లో తనువు చాలించాలని నిర్ణయించుకునే నిస్సహాయ వ్యక్తుల గురించి కూలంకుషంగా తెలుసు కోవాలి. వారి అంతరంగం లో చెలరేగిన అల్లకల్లోల పరిస్థితులను అర్థం చేసుకుని, అండగా నిలబడితే ఆత్మహత్యలను నివారించడం సాధ్యపడుతుంది. ఎలాంటి భద్రత,భరోసా కల్పించకుండా, మానసిక నిపుణులతో కౌన్సిలింగ్ ఇప్పించడం వలన ప్రయోజనం శూన్యం.కాలే కడుపుకు అన్నం కావాలి కాని,ఉచిత సలహాల వలన కడుపు నిండదు. అలాగే బరువెక్కిన హృదయాలకు స్వాంతన కావాలి.

పీడించుతినే వ్యక్తులు సమాజానికి శాపం. ఆత్మహత్యలకు గల కారణాలపై కూలంకషంగా అధ్యయనం జరగాలి. ప్రాణం చాలా విలువైనది. అలాంటి ప్రాణాలను అతి సునాయాసంగా త్యజించడం దేనికి సంకేతం? ఇకనైనా మారాలి.

ఇతరుల ప్రాణాలను ఆత్మహత్యల రూపంలో బలిగొంటున్న వారి నైజం మారాలి. ఆత్మహత్యలకు అడ్డుకట్టవేయాలి. అర్థవంతమైన జీవితాలకు అర్థాంతరంగా ముగింపునిస్తున్న పరిస్థితులను నివారించాలి. ఆత్మహత్యలు లేని ప్రపంచాన్ని నిర్మించాలి.

**- సుంకవల్లి సత్తిరాజు**
9704903463

# మన వారసత్వ సంపదని కాపాడండి



కోణార్క్ సూర్య దేవాలయం 13వ శతాబ్దపు హిందూ సూర్య దేవాలయం. ఇది భారతదేశంలోని ఒడిశా రాష్ట్రంలోని పూరి జిల్లా తీరప్రాంతంలో పూరి నగరానికి ఈశాన్యంగా 35 కిలోమీటర్ల దూరంలో కోణార్క్ వద్ద ఉంది. ఆలయం సుమారు 1250 ఆఇ లో తూర్పు గంగా రాజవంశానికి చెందిన రాజు ఒకటవ నరసింఘ దేవ నిర్మించినట్టు తెలుస్తుంది. సూర్యుడికి అంకితం చేయబడిన ఈ ఆలయ సముదాయంలో శిథిలం కాగా మిగిలి ఉన్నది 100 అడుగుల (30 మీ) ఎత్తైన రథంలా కనిపిస్తున్న ఒక అద్భుత కట్టడం. ఇందులో ఎన్నో చక్రాలు మరియు గుర్రాలు రాతితో చెక్కబడి ఉన్నాయి. ఒకప్పుడు 200 అడుగుల ఎత్తులో ఉన్న ఆలయంలో ఎక్కువ భాగం ఇప్పుడు శిథిలావస్థలో ఉంది. ముఖ్యంగా అభయారణ్యంపై ఉన్న పెద్ద షికారా టవర్,ప్రస్తుత ఉన్న నిర్మాణాలు మరియు వాటి సంక్లిష్టమైన కళాకృతులు, చరిత్ర మరియు ఇతివృత్తాలకు ప్రసిద్ధి చెందాయి. ఈ కట్టడ నిర్మాణం ఒడిషా శైలి వాస్తుశిల్పం మరియు కళింగ వాస్తుశిల్పంను పోలి ఉంది.

1984లో యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా ప్రకటించబడింది. ఇది హిందువులకు ప్రధాన తీర్థయాత్ర స్థలంగా మిగిలి, భారతీయ సాంస్కృతిక వారసత్వానికి దాని ప్రాముఖ్యతను సూచించడానికి కోణార్క్ సూర్య దేవాలయం 10 రూపాయల భారత కరెన్సీ నోటు వెనుక వైపున చిత్రీకరించబడింది.



కోణార్క్ సూర్య దేవాలయం తూర్పు గంగా రాజు నరసింఘ దేవ ఐ పాలనలో సూర్య భగవానుడికి అంకితం చేయబడిన ఒక భారీ అలంకరించబడిన రథం రూపంలో రాతితో నిర్మించబడింది . హిందూ వేద ప్రతిమ శాస్త్రంలో సూర్యుడిని తూర్పున ఉదయిస్తున్నట్లు మరియు ఏడు గుర్రాలు గీసిన రథంలో ఆకాశంలో వేగంగా ప్రయాణిస్తున్నట్లు చిత్రీకరించారు. సాధారణంగా తన రెండు చేతుల్లో తామర పువ్వును పట్టుకుని, రథసారథి అరుణుడు నడిపే రథాన్ని నడుపుతున్న ప్రకాశవంతమైన వ్యక్తిగా వర్ణించబడ్డాడు. ఏడు గుర్రాలకు సంస్కృత ఛందస్సు యొక్క ఏడు మీటర్ల పేరు పెట్టారు.గాయత్రి, బృహతి, ఉష్ణిహ్, జగతి, త్రిష్టుబ్, అనుష్టుబ్ మరియు పంక్తి. సాధారణంగా సూర్యుని పక్కన కనిపించే ఇద్దరు స్త్రీలు ఉష మరియు ప్రత్యూష అనే ఉష దేవతలను సూచిస్తారు. దేవతలు బాణాలు వేస్తున్నట్లు చూపబడింది, ఇది చీకటిని సవాలు చేయడంలో వారి చొరవకు చిహ్నం. రథం యొక్క పన్నెండు జతల చక్రాలు హిందూ క్యాలెండర్ యొక్క 12 నెలలకు అనుగుణంగా ఉంటాయి, ప్రతి నెల రెండు చక్రాలుగా (శుక్ల మరియు కృష్ణ) జతచేయబడుతుంది.

కోణార్క్ ఆలయంలో ఉన్న చక్రం మరెన్నో విశిష్టతలను కలిగి ఉంది. ఇది దాదాపు 12 అడుగుల వ్యాసం కలిగిన 24 విశాలంగా చెక్కబడిన రాతి చక్రాలను కలిగి ఉండి ఏడు గుర్రాల ద్వారా లాగబడుతున్నట్లు ఉంది.తెల్లవారుజాములో ఈ నిర్మాణాన్ని లోతట్టు ప్రాంతాల నుండి చూసినప్పుడు, రథం ఆకారపు ఆలయం సూర్యుడిని మోస్తున్న నీలి సముద్రం యొక్క లోతుల నుండి ఉద్భవించినట్లు కనిపిస్తోంది.ఆలయ గోడలపై చెక్కబడిన రాతి చక్రం ను చూస్తే,ఈ ఆలయం 24 చక్రాలతో కూడిన రథంలా రూపొందించబడింది. ప్రతి చక్రం 9 అడుగుల 9 అంగుళాల వ్యాసం కలిగి, 8 చువ్వలతో ఉంటుంది.వాటి ఎత్తు కంటే రెండు రెట్లు వెడల్పుతో, జగమోహన గోడలు 100 అడుగుల పొడవు ఉన్నాయి. ఇవి క్రమంగా తగ్గిపోయి దిగువ నమూనాలను పునరావృతం చేస్తాయి. ఈ టెర్రస్లలో ప్రతిదానిపై సంగీతకారుల విగ్రహాలు ఉన్నాయి. ప్రధాన ఆలయం యొక్క గర్భగుడి ఇప్పుడు పైకప్పు లేకుండా మరియు చాలా అసలు భాగాలు లేకుండా ఉంది.

భారత పురావస్తు సర్వే సంస్థ నిర్వహిస్తున్న కోణార్క్ పురావస్తు మ్యూజియంలో పడిపోయిన శిల్పాలను,అప్పటి అద్భుత కలానైపుణ్యాల్ని చూడవచ్చు. ఆలయం యొక్క పడిపోయిన పైభాగం అనేక శాసనాలతో నిండి ఉందని నమ్ముతారు. 1984లో యునెస్కో ఈ ఆలయానికి ప్రపంచ వారసత్వ ప్రదేశం హోదాను కల్పించగా భారత ప్రభుత్వం 10 రూపాయల నోటుకు ఈ చక్రం వెనుక వైపున చిత్రీకరించబడింది. రోజు మన చేతుల్లో నుండి వెళుతున్న ఈ నోటు పై ఉన్న కోణార్క్ చక్రం ను మరొక్కసారి చూస్తారుకదు.

**- గడప రఘుపతిరావు**
9963499282

# యాదవ సోదరులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన

## నిరుపేదలైన అర్హులకు సంక్షేమ పథకాల అమలు
## ధర్మారం మండలంలో యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు
## రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**పెద్దపల్లి/ధర్మారం, జూన్ 30 (మనం ప్రతినిధి):** యాదవ సోదరులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం ధర్మారం మండలంలోని బొమ్మరెడ్డిపల్లి, చామనపల్లి గ్రామాల్లో మరణించిన గొర్రెలకు నష్టపరిహారం చెల్లింపు, విద్యుత్ రంగంలో పలు వంటి అభివృద్ధి పనులకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, బొమ్మరెడ్డిపల్లి, చామనపల్లి గ్రామాల్లో యాదవ సోదరులను ఆదుకోవాలనే ఉద్దేశంతో మరణించిన మేకలు గొర్రెలకు నష్టపరిహారం కింద రాష్ట్ర ప్రభుత్వం తరపున 8 లక్షల 70 వేల రూపాయల పరిహారం పంపిణీ చేస్తున్నామని అన్నారు. ధర్మారం మండలంలో యాదవ సోదరులకు విపత్కర సమయంలో ఆదుకునేందుకు పరిహారం త్వరగా మంజూరు చేసిన కలెక్టర్ కు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ధర్మారం మండలంలో యాదవ సోదరులకు ప్రత్యేక కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. యాదవ కుర్మా గౌడ మున్నూరు కాపు సోదరులకు కమ్యూనిటీ బోనాల నిర్మాణానికి అవసరమైన నిధులను నియోజకవర్గ నిధుల నుంచి కేటాయిస్తామని అన్నారు. కమ్యూనిటీ భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని మంత్రి తెలిపారు. ధర్మారం మండలంలో నూతనంగా ఐటిఐ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ధర్మారం మండల ప్రజల ఆశీర్వాదంతో నేడు క్యాబినెట్ మంత్రి స్థాయికి ఎదిగానని అన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, అర్హులైన నిరుపేదలకు సొంతింటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మేడారం గ్రామంలో లూజ్ వైర్ బిగింపు వంటి వివిధ విద్యుత్ శాఖ పరిధిలో 14 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను కోటి 30 లక్షల రూపాయలతో పూర్తి చేశామని అన్నారు. పేదలకు రేషన్ కార్డు సరఫరా ఇందిరమ్మ ఇండ్లు ఇతర సంక్షేమ పథకాల అమలు విషయంలో ప్రత్యేక చర్య తీసుకుంటామని అన్నారు. దేశంలో మరెక్కడా 18 నెలల కాలంలో ఇటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేదని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేసామని, పేదలకు రేషన్ కార్డుల, సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని , రైతు రుణమాఫీ జరిగిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 15 రోజుల క్రితం చామనపల్లి గ్రామంలో 52 గొర్రెలు విద్యుత్ షాక్ తో , 20 రోజుల క్రితం బొమ్మ రెడ్డి పల్లి గ్రామంలో 100 గొర్రెలు అనారోగ్యంతో మరణించగా మంత్రి సంబంధిత పాడి రైతులను ఓదార్చి ప్రభుత్వం తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చారని , మంత్రి ఆదేశాల మేరకు చామనపల్లి గ్రామంలో 9 మంది లబ్ధిదారులకు 3.64 లక్షల రూపాయల, బొమ్మరెడ్డిపల్లి గ్రామంలో 5 మంది లబ్ధిదారులకు 5.1 లక్షల పరిహారం నేడు పంపిణీ చేస్తున్నామని అన్నారు. చామనపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు ఒక పేద కుటుంబం ఇండ్లు కాలి పోయిన సంఘటన మంత్రి దృష్టికి రాగా వెంటనే వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ధర్మారం మండలంలో 600 మాది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. నంది మేడారం గ్రామంలో లూజ్ విద్యుత్ వైర్లు, ట్రాన్స్ ఫార్మర్ సమస్యలు , ఇంటి పైన హ్యాంగింగ్ విద్యుత్ తొలగింపు వంటి అభివృద్ధి పనులను 14 లక్షల రూపాయలతో చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, రెవెన్యూ డివిజన్ అధికారి బి .గంగయ్య , ధర్మారం తహసిల్దార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల



- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**రాజన్న సిరిసిల్ల, జూన్ 30 (మనం ప్రతినిధి):** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 27 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# అర్జీలు స్వీకరించి పరిష్కరించాలి



- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**రాజన్న సిరిసిల్ల, జూన్ 30 ( మనం ప్రతినిధి):** ప్రజావాణిలో వచ్చే అర్జీలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వీకరించి.. వాటిని పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 157 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 45, హౌసింగ్ శాఖకు 33, డీఆర్డీఓకు 15, జిల్లా విద్యాధికారి 11, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 10, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు 8, జిల్లా వ్యవసాయ అధికారి,జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి నాలుగు చొప్పున, జిల్లా పంచాయతీ అధికారి, ఏడీ ఎస్ఎల్ఆర్, జిల్లా పౌర సరఫరాల అధికారికి మూడు చొప్పున, ఫిషరీస్, జిల్లా సంక్షేమ అధికారి, ఈఈ నీటి పారుదల శాఖ, ఈఓ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి రెండు చొప్పున, ఎల్ డీ ఎం, ఈఈ పీఆర్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఏడీ హ్యాండ్ లూమ్స్, మైనార్టీ, ఆర్ టీ సీ, జడ్పీ సీఈవో, ,సెస్, ఈఈ ఆర్ డబ్ల్యూ ఎస్, ఎస్పీ ఆఫీస్ కు ఒకటి చొప్పున వచ్చాయి. కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# డివిజన్ల పునర్విభజన జాబితాలో గందరగోళం

- జాబితాలో వెల్లడించని ఇంటి నంబర్లు, కాలనీల పేర్లు
- కేవలం అధికార పార్టీ నేతల కోసమే తయారు చేసిన తుది జాబితా
- అధికారులు ఇంటి నంబర్లు, కాలనీల పేర్లను ప్రకటించాలి
- ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్



**రామగుండం, జూన్ 30 (మనం న్యూస్):** రామగుండం నగర పాలక సంస్థలోని 60 డివిజన్ల పునర్విభజన్లకు సంబంధించి జీవో ఎంఎస్ నంబర్ 145 ద్వారా శనివారం రాష్ట్ర పురపాలక శాఖ ఉత్తర్వులు విడుదల చేసిన తుది జాబితాపై విమర్శించారు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్. ఈ సందర్భంగా మద్దెల దినేష్ మాట్లాడుతూ... కార్పోరేషన్ లో ఇటీవల విలీనమైన లింగాపూర్, వెంకట్రావుపల్లి, ఎల్కలపల్లి గేట్, అక్బర్ నగర్ గ్రామాలను కలిపి 60 డివిజన్లుగా విభజిస్తూ కేవలం హద్దులతో కూడిన తుది జాబితా అధికార పార్టీ నేతలకు అనుకూలంగానే విడుదల చేశారని ఆరోపించారు. ఒక్కో డివిజన్ కు కేటాయించిన హద్దుల్లో పొందుపర్చిన ఇంటి నంబర్లు, కాలనీల పేర్లను వెల్లడిస్తేనే 60 డివిజన్లపైన ఒక స్పష్టత వస్తుందని, ఉత్తరం నుంచి తూర్పు, దక్షిణం, పడమర, తిరిగి ఉత్తరానికి హద్దులు మాత్రమే ప్రకటించడంతో చాలామంది నగరవాసులు డివిజన్ల సరిహద్దులను అంచనా వేయలేకపోతున్నారని, డివిజన్లలో ఏ ఇంటి నంబర్ నుంచి ఏ ఇంటి నంబర్ వరకు ఏ కాలనీ అనేది ప్రకటిస్తేనే తుది జాబితాపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంటుందని, తుది జాబితా కూడా తప్పుల తడకగా ఉందని కేవలం అధికార పార్టీ నేతలకు అనుకూలంగా టౌన్ ప్లానింగ్ అధికారి అత్యుత్సాహం ప్రదర్శించి అధికారి కాకుండా అధికారపార్టీ నేతలాగ వ్యవరించారని, ఆగ్రహం వ్యక్తం చేసారు. రామగుండం నగర పాలక సంస్థకు నూతన కమిషనర్ నియమించాలని, అధికారుల ప్రవర్తనతో డివిజన్ల పునర్ విభజన గందరగోళం సృష్టించిన తరుణంలో చాలా మంది ఆశవహులు హై కోర్టును ఆశ్రాయిస్తారని హెచ్చరించారు.

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి, జూన్ 30 (మనం ప్రతినిధి):** ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. పెద్దపల్లి మండలం పెద్ద బొంకూరు గ్రామానికి చెందిన రమేష్ తనకు గ్రామ శివారు లో మొత్తం 2 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, దీనికి పట్టా పుస్తకం సైతం ఉందని, రైతు బంధు పథకం అమలు కావడం లేదని, తనకు రైతు బంధు అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా వ్యవసాయ అధికారిక రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. రామగుండం మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన వేల్పుల అనూష తమకు అర్హతలు ఉన్నప్పటికీ గృహ జ్యోతి పథకం అమలు కావడంలేదని, గృహ జ్యోతి పథకం అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎస్ఈ విద్యుత్ శాఖ అధికారిక రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పెద్దపెల్లి పట్టణంలోని తాజ్ కాలనీ రోడ్డు కు చెందిన అస్మిత్ జహన్ తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణిలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలకు ఇండ్లు

- కాంగ్రెస్ పార్టీని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించలి
- ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్, జూన్ 30 (మనం న్యూస్):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం ఐతరాజ్ పల్లి, భూపతిపూర్ గ్రామాల్లో సోమవారం పలు సిసి రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ కి సంబంధించి ప్రొసీడింగ్స్ అందజేసి ముగ్గులు పోశారు. పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ ల అమలుతోపాటు రైతులకు రుణమాఫీ, సన్న బియ్యం పంపిణీ, సన్నవడ్లకు బోనస్, ఇసుక ఫ్రీ, కటింగులు లేకుండా వడ్ల కొనుగోలు వంటి ఎన్నో సేవలను అందిస్తున్నట్టు చెప్పారు. అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలు తన పనితీరును, ప్రభుత్వ పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. రాబోయే మూడున్నర సంవత్సరాల కాలంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలను ముందుకు తీసుకు వెళ్లేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, హౌసింగ్ ఏఈ ,జిల్లా లైబ్రరీ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,మండల పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్,కాంగ్రెస్ పార్టీ లీడర్లు దానాయక్ దామోదర్ రావు, పన్నాల రాములు,కాల్లపల్లి జానీ,తీర్మాల్ రావు,వెంకటరమణ రావు,గుజ్జీటి వెంకన్న, ఎర్రం రాజిరెడ్డి, పోచంపల్లి రాజు, రమేష్ బక్కయ్య, శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి,చిన్నయ్య, ఎంపీడీవో, పలువురు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ హెచ్ జీ సభ్యులకు బీమాతో ఆర్థిక భరోసా



- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**రాజన్న సిరిసిల్ల, జూన్ - 30 ( మనం ప్రతినిధి):** స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జీ) సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం బీమా కల్పిస్తూ ఆర్థికంగా భరోసా కల్పిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. స్వయం సహాయక సంఘాలు తీసుకున్న రుణాలకు బీమా, సభ్యులకు ప్రమాద బీమా చెక్కులను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అధికారులతో కలిసి సోమవారం పంపిణీ చేశారు. ముస్తాబాద్ మండలంలో 14 మందికి రూ. 14,96,457, తంగళ్ళపల్లి మండలంలో ఒకరికి రూ. 30 వేలు, గంభీరావుపేట మండలంలో 8 మందికి రూ.7,66,925, వీర్నపల్లి మండలంలో ఇద్దరికి రూ.2,67,434, ఎల్లారెడ్డిపేట మండలంలో 12 మందికి రూ.13,04,133 మొత్తం రూ. 38, 64,949 విలువైన చెక్కులు ఆయా స్వయం సహాయక సంఘాల బాద్యులకు అందజేశారు.

### ఇద్దరికి ప్రమాద బీమా పంపిణీ

అలాగే ముస్తాబాద్ మండలంలోని స్వయం సహాయక సంఘాలకు చెందిన ఇద్దరు సభ్యులు ప్రమాదవశాత్తూ మరణించగా, వారికి నామిని లకు రూ. 10 లక్షల చొప్పున మొత్తం రూ. 20 లక్షల విలువైన చెక్కులు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పంపిణీ చేశారు.కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేస్తున్నాం

- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు
- నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- అదనంగా 1000 మంజూరు చేస్తాం
- రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్



**రామగుండం, జూన్ 30 (మనం న్యూస్):** పేదల సొంతింటి కల నెరవేస్తున్నామనిరామగుండం నియోజకవర్గం శాసనసభ్యుడు ఎంఎస్ రాజ్ ఠాగూర్ తెలిపారు. పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామంలో పేదలకు ఇండ్ల కోసం ముగ్గు పోసి ఆయన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదల సొంతింటి కల నెరవేస్తున్నామని అన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, రామగుండం నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని,అదనంగా 1000 మంజూరు చేస్తామని పేర్కొన్నారు. రూ.10 లక్షలతో కొత్తపల్లిలో హనుమాన్ మందిరం నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన అనే కార్యక్రమంతో పేద ప్రజలకు న్యాయం చేస్తున్నామని తెలిపారు. రేవంతన్న సర్కార్ విద్యా, వైద్యంపై చిత్తశుద్ధితో పని చేస్తుందని, ఐదు లక్షలు ఉన్న ఆరోగ్య శ్రీ పథకాన్ని పది లక్షలకు పెంచి పేద ప్రజల వైద్యానికి సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

## రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**పెద్దపల్లి/ధర్మారం జూన్ 30 (మనం ప్రతినిధి):** అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం ధర్మారం మండలంలోని నంది మేడారం లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ఏసిడిపి నిధులు సరిపోని పక్షంలో నంది మేడారం గ్రామంలో అభివృద్ధి పనులకు కలెక్టరేట్ నిధుల నుంచి 3 కోట్ల కలెక్టర్ మంజూరు చేశారని అన్నారు. కోటి 30 లక్షల రూపాయలను నంది మేడారం గ్రామంలో అభివృద్ధి పనులకు కేటాయించామని అన్నారు. నంది మేడారం గ్రామంలో 261 విద్యుత్ పోల్స్ తరలింపు కోసం 26 లక్షల రూపాయలు మంజూరు చేసామని అన్నారు. 80 లక్షల రూపాయల విలువ గల అంతర్గత సిసి రోడ్లు వేసుకున్నామని, మేడారం నుంచి కట్కెనపల్లి, కోర్టు వరకు సీసీ రోడ్డు పనులు నెల రోజులలో మంజూరు చేస్తామని అన్నారు. నంది మేడారం గ్రామంలో అర్హులైన 80 మంది నిరుపేదలకు మొదటి విడత కింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని, ఇంకా ఎవరైనా అర్హులు ఉన్న తప్పనిసరిగా ఇండ్లు మంజూరు అవుతాయని, ఎవరు బాధపడాల్సిన అవసరం లేదని అన్నారు. స్థలం లేని నిరుపేదలకు ప్రభుత్వ ఇంటి స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసే ఆలోచన చేస్తున్నామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళా సంఘాల ద్వారా బస్సు కొనుగోలు చేసి ఆర్టీసీ కు అద్దె కు పెట్టడం జరిగిందని, దీనివల్ల ప్రతి నెల 46 వేల రూపాయల ఆదాయం లభిస్తుందని అన్నారు. పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, 200 యూనిట్లు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి .గంగయ్య , పీడీ హౌసింగ్ రాజేశ్వర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లింగమూర్తి, ధర్మారం తహసిల్దార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అద్దె ఇస్తలేరు.. ఖాళీ చేస్తలేరు

- ఐదేండ్లుగా నరకం చూపిస్తుండ్రు
- రూ.24 లక్షలకు పైగా బకాయి
- ప్రైవేట్ బిల్డింగ్‌లో కొనసాగుతున్న బాలికల వసతి గృహం
- చలనం లేని సాంఘిక సంక్షేమ శాఖ
- దిక్కు తోచని స్థితిలో బాధితుడు, కలెక్టర్‌కు ఫిర్యాదు





Date: 30-06-2025

To,
The District Collector Garu,
Sangareddy District,
At Sangareddy.

Respected Madam,

Subject : Social Welfare Residential Hostel (SC-Girls) Patancheru – Building – Rental-Payment is due since more than 5 years Regarding.

Ref: My previous rental payment request so many times.

Since Last 2015 with all essential amenities for the welfare and potation of the girls who are residing at our building above 120 girls or more.

Our building located in prime locality of patancheu town opposite government hospitals, police station, main bus stand. We are providing with less rental charges. Even though since last more than five years rental dues has reached up to Rs. 24, 84,758/- approximately.

In the regards, I have approached to the officials concerned and several request letters for payment also submitted. But at my efforts are in vain.

Therefore, I request The District Collector, Sangareddy to make some concentration and pay all my building (SC Girls Hostel Post Matric Private Building – Patancheru Town) dues immediately.

Thanking you Madam,

Copy:
DD, DSCDO Sangareddy.
Warden, SC Girls Hostel, PTC

Yours Faithfully,
Mohammed Mazar Ali
B.Tech –Civil
S/o. Late. Mohammed Hidayath Ali
H.No. 9-25, GHMC Patancheru
Sangareddy District, TS
9849827199

**రామచంద్రాపురం, జూన్ 30(మనం న్యూస్):** ప్రైవేటు బిల్డింగులో గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం అధికారుల తీరుతో వివాదాస్పదం అవుతోంది. ఐదు సంవత్సరాలకు పైగా అద్దె చెల్లించడం లేదని ఖాళీ కూడా చేయడం లేదని సదరు బిల్డింగ్ యాజమని వాపోతున్నారు. తన గోడును వెళ్లబోసుకుంటున్నా అధికారులు మట్టుకు స్పందించడం లేదని కలెక్టరు ఫిర్యాదు చేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణంలో చోటుచేసుకున్న ఈ వసతి గృహం తాలుకు వివరాలు బాధితుడు మజర్ ఆలీ కథనం మేరకు ఇలా ఉన్నాయి. మజర్ అలీ తన బిల్డింగ్‌ను ప్రభుత్వ బాలికల వసతి గృహం నిర్వహించేందుకు సాంఘీక సంక్షేమ శాఖకు అద్దెకు ఇచ్చారు. నెలకు అతి తక్కువ అద్దెకు అగ్రిమెంట్ కూడా చేసుకున్నట్లు మజర్ ఆలీ తెలిపారు. ప్రభుత్వంతో అగ్రిమెంట్ కుదిరిందని ఎలాంటి ఇబ్బంది లేకుండా నెలనెలా అద్దె వస్తుందని భావించిన తనకు సాంఘీక సంక్షేమ శాఖ అధికారులు ఏళ్ల తరబడి మొండిచేయే చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన ఐదేండ్లుగా అద్దె చెల్లించడం లేదని ఇప్పటికే రూ.24 లక్షల 54 వేల 758లు తనకు చెల్లించాల్సి ఉందని తెలిపారు. ఏళ్ల తరబడి అనేక పర్యాయాలు సాంఘీక సంక్షేమ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేసినా, అద్దె డబ్బులు రావడం లేదని పేర్కొన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను కలిసి వినతి పత్రం సమర్పించినట్లు మజర్ ఆలీ తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి అద్దె బకాయి డబ్బులు చెల్లించాలని మజర్ అలీ డిమాండ్ చేశారు.



## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ కిట్ల పంపిణీ

**నీలకంఠ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఎన్ఈడబ్ల్యూఏ) సిద్దిపేట ఆధ్వర్యంలో..**

**సిద్దిపేట రూరల్, జూన్ 30(మనం న్యూస్):** నీలకంఠ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఎన్ఈడబ్ల్యూఏ) సిద్దిపేట ఆధ్వర్యంలో సోమవారం స్థానిక శ్రీ గౌరీ నీలకంఠేశ్వర దేవాలయ భవనంలో సిద్దిపేటలో చదివే నీలకంఠ సమాజానికి చెందిన ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ కిట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విశిష్ట అతిథి సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ కడవేర్గు మంజుల రాజనర్సు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందిస్తున్నారని విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండి కష్టపడి బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బి.ఆర్.ఎస్. నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు, ఎన్.ఈ.డబ్ల్యూ.ఏ. అధ్యక్షులు వీరబత్తిని వెంకటేశ్వర్లు, సిద్దిపేట నీలకంఠ సమాజము అధ్యక్షుడు గుండ్ల యోగేశ్వర్, సమాజ పెద్దలు కడవేర్గు నర్సింలు, లోక లక్ష్మిరాజం, గుండ్ల జనార్ధన్, కడవేర్గు శ్రీనివాస్, అబ్బతిని సురేష్, కాల్వ శ్రీకాంత్, గుండ్ల జనార్ధన్, ఎన్.ఈ.డబ్ల్యూ.ఏ. సభ్యులు గుండ్ల వేణుమాధవ్, యాదగిరి, చంద్రమౌళి, రాజశేఖర్, రాజేష్, చంద్రశేఖర్, అనిల్, రాజేందర్, వేణు మరియు సమాజ సభ్యులు, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్



- అగ్నిప్రమాద బాధితుల సహాయ చర్యలకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**సంగారెడ్డి, జూన్ 30(మనం ప్రతినిధి):** ఇస్నాపూర్ మండలం పాశ మైలారం పారిశ్రామికవాడలోని సిగాచి ఫార్మా పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు రక్షణ సహాయ చర్యలు అందించడం కోసం సంగారెడ్డి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. ప్రమాద బాధితుల వివరాలు తెలుసుకోవడానికి వారికి తక్షణ సహాయ చర్యల కోసం 08455 276155 నెంబర్ తో కూడిన కంట్రోల్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తక్షణ సహాయ చర్యల కోసం, ప్రమాద బాధితుల వివరాల కోసం ఈ నెంబరులో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# సీఎమ్మార్ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డీఎస్ చౌహాన్

**మంచిర్యాల, జూన్ 30(మనం ప్రతినిధి):** రాష్ట్రంలోని జిల్లాల వారిగా కేటాయించిన సీఎమ్మార్ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ సంచాలకులు ముజా మిలా ఖాన్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో సి.ఎం.ఆర్. లక్ష్యాల సాధన, రేషన్కార్డుల జారీ, వచ్చే సీజన్ ధాన్యం కొనుగోలుకు ముందస్తు సన్నాహాలకు సంబంధిత అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈ సీజన్లో రికార్డు స్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో వరిధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, లక్ష్యానికి మించి కొనుగోలు చేయడంతో బాధ్యత మరింత పెరిగిందని తెలిపారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో చౌకధరల దుకాణాల ద్వారా రేషన్కార్డుదారులకు నిర్ణీత సమయంలో జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన సన్నబియ్యంను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో 1 కోటి 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సి.ఎం.ఆర్. ప్రక్రియ పూర్తి చేయవలసి ఉందని, నెలకు కనీసం 9 లక్షల మెట్రిక్ టన్నులు డెలివరీ జరిగేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. బ్యాంక్ గ్యారంటీలు ఇచ్చిన రైస్ మిల్లులకు వరిధాన్యం కేటాయించాలని తెలిపారు. వచ్చే సీజన్లో వరిధాన్యం కొనుగోలు చేసేందుకు ముందస్తు సన్నాహక ఏర్పాట్లు చేయాలని, ప్యాడీ క్లీనర్లు, ప్యాడీ డ్రయ్యర్స్, టార్పాలిన్లు ఇతర అవసరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తమ మిల్లుల సామర్థ్యాన్ని పెంపొందించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. రేషన్కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించేందుకు కార్యచరణ రూపొందించుకొని, తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన లబ్దిదారులకు మాత్రమే రేషన్కార్డులు జారీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఒకే సభ్యుడు ఉన్న రేషన్కార్డు కొరకు 22 వేల 644 దరఖాస్తులు వచ్చాయని, ఈ దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి మాత్రమే రేషన్కార్డులు అందించాలని తెలిపారు.




జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు జిల్లాలోని రైస్ మిల్లులకు సామర్థ్యానికి అనుగుణంగా లక్ష్యాలు నిర్దేశించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సి.ఎం.ఆర్, లక్ష్యాలను త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లాలోని రేషన్ కార్డుదారులకు జూన్, జూలై, ఆగస్టు నెలల రేషన్ సన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని, రేషన్ కార్డు కొరకు అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి



- పదవీ విరమణ పొందిన వారికి ఘనంగా వీడ్కోలు
- పోలీస్ కమిషనర్ డా. బి.అనూరాధ

**సిద్దిపేట, జూన్ 30(మనం ప్రతినిధి):** పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లుగా విధులు నిర్వహిస్తూ ప్రజాదరణ పొంది పోలీస్ శాఖకు తమ సేవలందించి పదవీ విరమణ పొందిన వారంతా తమ శేష జీవితాన్ని కుటుంబంతో ఆనందంగా గడపాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ డా. బి. అనురాధ అన్నారు. పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ఎస్.బి.ఎస్.ఐ. జాలిగామ బాల మల్లయ్య, కోహెడ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ ఎడ్ల పవన్ కుమార్, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ ఉప్పల సత్యనారాయణ, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ సిద్దిపేట ఏఆర్ ఎస్ఐ అబ్దుల్ బాసిత్‌లు సోమవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా వారికి సీపీ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలంగా సేవలందించి పదవీ విరమణ పొందన వారంతా అంకిత భావంతో పని చేసి అందరి మన్ననలు పొందారని అభినందించారు. పోలీస్ రిటైర్మెంట్ కేవలం వృత్తికే కానీ తమ వ్యక్తిత్వానికి కాదని కొనియాడారు. విధి నిర్వహణలో ప్రతి క్షణం కుటుంబానికి దూరంగా ఉండి విధులు నిర్వహించిన వీరంతా ఇకపై తమ శేష జీవితాన్ని కుటుంబంతో కలిసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అనంతరం వారికి బెనిఫిట్ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డిసిపి సుభాష్ చంద్రబోస్, ఏసిపీలు రవిందర్ రెడ్డి, నరసింహులు, సదానందం, రవిందర్, ఎస్.బి. ఇన్‌స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్ గౌడ్ తోపాటు పాల్గొన్నారు.

## పారిశ్రామిక అభివృద్ధికి చేయూత

- డీ.ఈ.ఈ.టి. ద్వారా నిరుద్యోగ యువతకు చేయూత
- జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్ధిపేట, జూన్ 30(మనం న్యూస్, ప్రతినిధి):** జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి చేయుతనివ్వడం ద్వారా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. సోమవారం నాడు సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటి సమావేశం జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో ఏర్పాటు చేసే ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ గురించి అధికారులతో చర్చించి పెండింగ్ లో ఉన్న వాటిని ఆయా సంబంధిత శాఖల అధికారులు వెంటనే అప్రూవ్ చెయ్యాలని ఆదేశించారు. టీజి - ఐపాస్ లో అప్లికేషన్, ఇండస్ట్రియల్ పురోగతి, టి-ప్రైడ్ కింద ఎస్ సి - ఎస్టీ ఎంటర్ప్రైజేస్ అప్లికేషన్స్ పైన చర్చించారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమలు, వాణిజ్య శాఖ వారు జారీ చేసిన డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ -తెలంగాణ(డిఈఈటీ) గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. నిరుద్యోగ యువతకు, నైపుణ్యం కలిగిన వ్యక్తులు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు పొందేందుకు సువర్ణావకాశం అని తెలిపారు. నేటి యువతకు ఎక్కువ సంఖ్యలో ఉద్యోగాలు పెంచేలా వారి అర్హతల ప్రకారం ఆయా ప్రాంతాల్లో ఉపాధి కొరకు ఎంపిక చేసుకున్న రంగంలో శిక్షణ పొందవచ్చని, యువత బ్యాంక్ రుణాల ద్వారా ఇండస్ట్రియల్ రంగాల్లో ఉపాధి పొందవచ్చని తెలిపారు. ఈ సమావేశం లో డిస్ట్రిక్ ఇండస్ట్రియల్ జీ ఎం గణేష్ రామ్, డిటి సిపిఓ వందనం, ఎల్డిఎం హరి బాబు, టి జి- ఐపాస్అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, జూన్ 30(మనం ప్రతినిధి): పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి, జాతీయ హరితదళం జిల్లా సమన్వయకర్త మధుబాబు లతో కలిసి నేషనల్ స్టూడెంట్ పర్యావరణ్ కాంపిటేషన్-2025 కార్యక్రమం గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నిర్వహించబడుతున్న నేషనల్ స్టూడెంట్ పర్యావరణ్ కాంపిటేషన్-2025 కార్యక్రమంలో విద్యార్థులను భాగస్వాములను చేసి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ, విద్య మంత్రిత్వ శాఖల సౌజన్యంతో హరిత జీవన విధానం' నినాదంతో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ క్రమంలో దేశీయ సంప్రదాయాల పునరుద్ధరణ కొరకు విద్యార్థులలో పర్యావరణం, వాతావరణంపై అవగాహన, నైపుణ్యాలు పెంపొందించడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని విద్యా సంస్థల నుండి విద్యార్థులను ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. హరిత జీవన విధానం నినాదంతో జూలై 1వ తేదీ నుండి ఆగస్టు 21వ తేదీ వరకు పోటీలు నిర్వహించి ఆగస్టు 30వ తేదీన ఫలితాలు ప్రకటించడం జరుగుతుందని, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, యువత ఈ పోటీలో ఉత్సాహంగా పాల్గొనాలని తెలిపారు. మొక్కలు నాటడం, చెత్త వేరు చేయడం, నీటి సంరక్షణ వంటి అంశాలలో పోటీలు ఉంటాయని, 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు గ్రూప్-ఎ, 6వ తరగతి నుండి 8వ తరగతి వరకు గ్రూప్-బి, 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు గ్రూప్-సి, డిగ్రీ, పి.జి., రీసెర్చ్ గ్రూప్-డి, ఇతరులు గ్రూప్-ఈలో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనేలా ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని తెలిపారు.



## వైద్య కళాశాలలో మౌలిక వసతుల కల్పనపై నివేదిక



గోదావరిఖని జనరల్ ఆసుపత్రి మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**రామగుండం, జూన్ 30 (మనం న్యూస్):** వైద్య కళాశాలలో మౌలిక వసతుల కల్పనపై నివేదిక పూర్తి చేశామని అన్నారు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గోదావరిఖని జనరల్ ఆసుపత్రి, వైద్య కళాశాలను వైద్య సంచాలకుడు శివరాం ప్రసాద్, టీఎస్ఎంఐడిసి ఈఈ విశ్వ ప్రసాద్ తో కలిసి పరిశీలించారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన జిజిహెచ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... వైద్య కళాశాల, టీచింగ్ ఆసుపత్రులలో మౌలిక వసతుల, ఫ్యాకల్టీ వివరాలపై రాష్ట్ర ప్రభుత్వం నివేదిక తయారు చేసేందుకు ప్రత్యేక కమిటీ రూపొందించిందని అన్నారు. జాతీయ వైద్య కౌన్సిల్ నియమించిన రాష్ట్ర వైద్య బృందం పర్యటించి నివేదిక తయారు చేసిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్, కమిటీ సభ్యులు, డాక్టర్ రాజు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ కె.హైమావతి




**సిద్దిపేట రూరల్, జూన్ 30(మనం న్యూస్):** ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించి శనివారంలోగా ఆన్లైన్లో పొందుపరచాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఐడిఓసిలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హైమద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వివిధ సమస్యలపై ఆర్జీలను స్వీకరించారు. ఉదయం 9:30 గంటల నుండి 10:30 గంటల వరకు జిల్లా అధికారులతో ఇప్పటివరకు ప్రజావాణి కార్యక్రమాల ద్వారా స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారం, పెండింగ్ వివరాలు శాఖల వారీగా రివ్యూ చేసి జిల్లాలోని ప్రజలకు ప్రజావాణి కార్యక్రమం పై సదభిప్రాయం కలిగేలా అధికారులు వారి వారి శాఖలకు వచ్చిన ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేసి ఆయా వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని అన్నారు. ఆయా సమస్యలు తమ పరిధిలో లేనట్లయితే ఆ వివరాలను కూడా అర్జీదారుకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. సమీక్షకు హాజరు కాని జిల్లా అధికారుల నుండి సంజాయిషీ కోరాలని కలెక్టరేట్ ఏవో ను ఆదేశించారు. నేటి ప్రజావాణి కార్యక్రమానికి 189 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలి

- బ్లాక్ స్పాట్లను అరికట్టాలి
- మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు
- 13 అంశాలకు కౌన్సిల్ ఆమోదం



**సిద్దిపేట అర్బన్, జూన్ 30(మనం న్యూస్):** వర్షాకాలంలో ప్రజలకు వ్యాధులు సోకకుండా మున్సిపల్ పరిధిలో అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు అన్నారు. సోమవారం నాడు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజుతో కలిసి సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. మందుగా ఎజెండాలో పొందుపరిచిన 13 అంశాలకు పాలకవర్గం ఆమోదం తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ పలు వార్డుల పారిశుద్ధ్య పనులను సిబ్బంది సక్రమంగా నిర్వహించడం లేదని తెలియజేయగా సంబంధిత వార్డు ఆఫీసర్లు పర్యటించి చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు.

పట్టణ అభివృద్ధిలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావుకు తోడుగా కౌన్సిలర్లు ఏకతాటి పైకి వచ్చి పెండింగులో ఉన్న నిధులు మంజూరు చేయడంలో మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామిని కలిసి నిధులు మంజూరయ్యేలా చూడాలని కోరగా, ఇందుకు సభ్యులు ఆమోదం తెలిపారు. ఇటీవల ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ప్రొసీడింగ్ కాపీలు అందించే కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్, కౌన్సిలర్లను వేదిక పైకి పిలవకుండా అవమానించారని బిఆర్ఎస్ కౌన్సిలర్లు జిల్లా అధికారులపై మండిపడ్డారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే మంత్రులను జిల్లాలో తిరగనివ్వమని హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో నిరుపేదలకు ఇంటిని నిర్మించుకోవడానికి అందించిన ప్రొసీడింగ్ కాపీల లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో స్థానం కల్పించాలని కోరగా వారిని గుర్తించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి లబ్ధి చేకూరేలా చూస్తామని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ తెలిపారు. అదే విధంగా వర్షాకాలంలో ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పట్టణంలో కుక్కల బెడద తీవ్రంగా ఉందని, ప్రజలు బయటకు రావాలంటే భయపడుతున్నారని పలువురు కౌన్సిలర్లు తెలుపగా అయా వార్డుల్లోని కుక్కలను గుర్తించి వాటిని వెంటనే ఏబిసికి తరలించే ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. పట్టణంలో ఆరుబయట చెత్త వేసే బ్లాక్ స్పాట్లను గుర్తించి చెత్తను తొలగించాలని, అట్టి చెత్త వేసే వారిని గుర్తించాలన్నారు. అనంతరం కౌన్సిల్ ఎజెండాలో పొందుపరిచిన అంశాలను నూతన మేనేజర్ శ్రీనివాస్ సభకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు(అశ్వాపురం), జూన్ 30(మనం న్యూస్): పినపాక నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం అశ్వాపురం మండలంలో ఎమ్మెల్యే పాయం పర్యటించారు. ఈ సందర్భంగా అశ్వాపురం, తురుమల గూడెం, గొల్లగూడెం, చింతిర్యాల, సంద్రల బోడు గ్రామ పంచాయతీలలో రూ.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభించారు. రూ.2 కోట్లతో సంద్రలబోడు , చింతిర్యాల రహదారికి శంకుస్థాపన చేశారు. సంద్రల బోడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. అనంతరం బీసీ హాస్టల్‌ను ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ, నియోజకవర్గంలో అన్ని గ్రామాలు అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నానన్నారు. ప్రజలు తమ సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, నిల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్ రెడ్డి, తహసిల్దార్ మణిధర్, ఎంపీడీవో ముత్యాలరావు, ఎంఈఓ వీరస్వామి, ఏపీఎం సత్యనారాయణ, ఏఈలు చారి, కిషోర్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రజావాణికి అధికారులు విధిగా హాజరు కావాలి
- ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన కలెక్టర్



**ఖమ్మం, జూన్ 30(మనం బ్యూరో):** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులు అత్యంత ప్రాధాన్యతగా భావించి, ఈ కార్యక్రమానికి స్వయంగా హాజరు కావాలని అన్నారు. ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిష్కరించాలని, జిల్లా అధికారులు తమ పరిధిలోనీ సమస్య పరిష్కారం వెంటనే చేయాలని, సమస్య పరిష్కరించలేని పక్షంలో సంబంధిత కారణాలు తెలుపుతూ, దరఖాస్తుదారునికి తెలపాలని సూచించారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో మానవీయ కోణంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను అధికారులు పకడ్బందీగా పాటించాలని అన్నారు. ప్రతి వారం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా అధికారులు వారి వారి శాఖ పరిధిలో సమీక్ష చేయాలని, పరిష్కారం నాణ్యతతో చేపట్టాలని, దరఖాస్తుల పరిష్కారం నాణ్యతపై, అదనపు కలెక్టర్ 5 శాతం ప్రజావాణి దరఖాస్తులను క్రాస్ చెక్ చేస్తారని అన్నారు.ప్రతి జిల్లా అధికారి తన పరిధిలో జరిగే అభివృద్ధి, సంక్షేమ పనులకు సంబంధించి వివరాలు సిద్ధం చేయాలని అన్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే సీఎస్ వీడియో సమావేశాలకు అవసరమైన నోట్స్ సిద్ధం చేసి, ముందస్తుగా సమర్పించాలని అన్నారు. సోమవారం నాటి ప్రజావాణి లో ఖమ్మం నగరానికి చెందిన వి. మారీష్, ఖమ్మం కలెక్టరేట్ నందు కంప్యూటర్ ఆపరేటర్ గా గతంలో ఎన్నికల సెల్ నందు ఔట్ సోర్సింగ్ లో పని చేశానని, ప్రస్తుతం ఖాళీగా ఉన్నానని, జిల్లా ఆసుపత్రి సదరం క్యాంపు వద్ద ఖాళీగా ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ పోస్ట్ నందు ఔట్ సోర్సింగ్ ద్వారా ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఏఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామ రైతులు శివారు సర్వే నం. 378, 379 వైపుగా వెళ్లే బండ్ల బాటను కలుపుకొని కంప ఏర్పాటు చేసుకొని కొంత మంది రైతులు వ్యవసాయం చేస్తున్నారని, దీంతో తమ భూములకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని, బండ్ల బాట యొక్క హద్దులు పునరుద్ధరణ జరిపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్‌కు రాస్తూ నిబంధనలు ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వేంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామ ప్రజలు తమ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు అనర్హులను ఎంపిక చేశారని, వారిని తొలగించి అర్హులను ఎంపిక చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్డిఓ కల్లూరుకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.బోనకల్ మండలం కలకోట గ్రామానికి చెందిన అబ్బూరి కౌశిక్ తనకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి అడ్మిషన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సి.ఓ. ఎస్.డబ్ల్యూకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి గ్రామానికి చెందిన నల్లబోలు సుధాకర్ రెడ్డి తనకు 58 శాతం వినికిడి సమస్య ఉన్న పెన్షన్ మంజూరు చేయడం లేదని, దివ్యాంగుల పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డీపీఎం - చేయూతకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్వో ఏ. పద్మశ్రీ, డీఆర్డీఓ ఎన్.సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ బ్లడ్ బ్యాంకుల తనిఖీ




**ఖమ్మం, జూన్ 30(మనం న్యూస్):** ఖమ్మం అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ ఆదేశానుసారం ఖమ్మంలోని ప్రైవేట్ బ్లడ్ బ్యాంకు లను వైద్య ఆరో గ్య శాఖ, డ్రగ్ ఇన్స్పెక్టర్ సోమవారం తనిఖీ చేశారు. తొలుత నోవా కేర్ బ్లడ్ బ్యాంకును జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.కళావతి బా యి, అసిస్టెంట్ డైరెక్టర్ డ్రగ్ కంట్రోల్ అరవింద్, జిల్లా అభివృద్ధి అధి కారి కె.రాంగోపాల్ రెడ్డి ఖమ్మం జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, కొత్తగూడెం జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ అశ్వని తనిఖీ చేశారు. అన్ని అనుమ తులను చెక్ చేసి, నిర్వహణ రిజిస్టర్లను, నిర్వాహణ సిబ్బంది వివరాలు, బ్లడ్ తీసే విధానం, దానిని నిలువ చేసే విధానాలను పరిశీలించారు. తల సేమియా రోగులకు అందిస్తున్న బ్లడ్ వివరాలను అడిగి తెలుసుకొన్నా రు. మెరుగైన నిర్వహణకు తగిన సూచనలు చేశారు. నిబంధనలకు అను గుణంగా బ్లడ్ బ్యాంకు పనిచేయాలని ఆదేశించారు. తదనంతరం విధు ర బ్లడ్ బ్యాంకు తనిఖీలు చేశారు. బ్లడ్ నిలువలు వేరే చోట గదిలో నిలువ చేయటాన్ని గమనించి ఆ గదిని పూర్తి స్థాయిలో పరిశీలించారు. అట్టి నిలువలను డ్రగ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో వాటిని లెక్కించి దానిపై తగు కఠిన చర్యలు చేపట్టి ఆ సాంపిల్స్‌ను ఐపీఎం ల్యాబ్‌కు పంపి వాటి స్థితి గతులను పరీక్షలు జరిపి తగు నిర్ణయం తీసుకోవాలని కోరారు. తద నంతరం బ్లడ్ బ్యాంకును పూర్తి స్థాయిలో పరిశీలించి, నియమ నిబం ధనలు పాటిస్తూ రోగులకు సరైన బ్లడ్‌ను అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సైదులు, బ్లడ్ బ్యాంకు ప్రో గ్రాం అధికారి డాక్టర్ వెంకట రమణ, డిప్యూటీ డెమో జి.సాంబశివరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# పాశ మైలారం రసాయన పరిశ్రమలో అగ్ని ప్రమాదంపై 'నామా' దిగ్భ్రాంతి



**ఖమ్మం, జూన్ 30(మనం బ్యూరో):** సంగారెడ్డి జిల్లా, పాశమైలారంలో పారిశ్రామిక వాడాలోని ఒక రసాయన పరిశ్రమలో సోమవారం నాడు సంభవించిన భారీ అగ్ని ప్రమాదం పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం, పలువురికి తీవ్ర గాయాలు కావడం దురదృష్టకరమన్నారు. బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని, మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేసియా ప్రకటించటంతో పాటు, గాయపడినవారికి మెరుగైన చికిత్స అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులకు నామ సంతాపాన్ని తెలిపారు. ఇటీవల నెలల వ్యవధిలోనే రాష్ట్రం లో పలు చోట్ల వరుసగా సంభవించిన అగ్ని ప్రమాదాలు ప్రాణ నష్టాలను, ఆస్తి నష్టాలను కలిగించాయని ఇది ఆందోళన కలిగించే విషయమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను పునఃసమీక్షించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠినమైన విధానాలు రూపొందించాలని నామ డిమాండ్ చేశారు.

# జీవో నం. 49ని రద్దు చేయాలి

- సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డిమాండ్



**కొత్తగూడెం, జూన్ 30(మనం న్యూస్):** కొత్తగా తీసుకొచ్చిన జీవో నం.49 వలన 339 ఏజెన్సీ గ్రామాలు కనుమరుగవుతున్నాయని అడవికి మూలవాసులైన ఆదివాసులను కనుమరుగు చేసే జీవో నెంబర్ 49 రద్దు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అన్నారు. కొత్తగూడెం రైటర్ బస్తి లోని ఐఎఫ్‌టియు కార్యాలయం నందు జరిగిన భద్రాచలం కొత్తగూడెం డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా నాయకులు ముసలి సతీష్ అధ్యక్షత వహించగా గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా అడవిని నమ్ముకుని ఆదివాసీలో జీవనం కొనసాగిస్తూ అడవిలోనే బ్రతుకుతున్నారు.అడవిలోని పండ్లు ఫలాలు తిని బ్రతుకుతున్నారు.వారి జీవనం వారి ఆర్థిక సాంస్కృతి సాంప్రదాయాలు కొనసాగించుకుంటున్నారు. అడవిలోని జంతువులతో మమేకమై జీవిస్తున్నారు. అడవికి ఎలాంటి హాని తలపెట్టకుండా అడవి ఆధారంగా బ్రతుకుతున్న ఆదివాసీల కాల క్రింద ఉన్న ఖనిజ సంపాదపై కన్నేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీవో నెంబర్ 40 పేరుతో కొత్త జీవోను తీసుకొచ్చి 339 గ్రామాలను ఆక్రమించుకోవడం, ఖాళీ చేపించడం కోసం తీసుకొచ్చారన్నారు. జీవో నంబర్ 49 వలన 33 జిల్లాల్లో ఉన్న 3 జిల్లాలు కొమరం భీమ్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం మూడు జిల్లాలు కనుమరుగయ్యే పరిస్థితి ఉందని 19 నియోజకవర్గాల్లో 10 నియోజకవర్గాలు ఇక ఉండవని వారు అన్నారు. పట్టణాల్లో చెరువులు, మైదాన భూములు, సంపదను కొల్లగొట్టిన కార్పొరేట్, దోపిడి శక్తులు ఇప్పుడు రాజ్యాంగంలోని 5, 6 షెడ్యూల్ ప్రాంతాలలో సంపద దోచుకోవడానికి మూలవాసులైన ఆదివాసీలను ఎల్లగొట్టడం కోసం ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అమిత్ షాలు, ఆదాని, అంబానీల కోసం తీసుకొచ్చిన ఈ జీవో నెంబర్ 49 రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి, సీతక్కలు వ్యతిరేకించకపోవడంలో వారి అంతర్యం ఏమిటో తెలియజేయాలని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నం. 49ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ ఎంఎల్ కొత్తగూడెం డివిజన్ నాయకులు వెంకటమ్మ, సంధ్య మంకెన వెంకటేశ్వర్లు వల్లోజ రమేష్, ఇఫ్టు నాయకులు ఎన్.సంజీవ్, మోత్కూరి మల్లికార్జునరావు, శరత్, అలిముద్దీన్, మహిళా సంఘ నాయకులు నాగమణి, రాజమ్మ, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల శాంతియుత దీక్ష విజయవంతం



**ఖమ్మం, జూన్ 30(మనం న్యూస్):** తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ ఎదురుగా సోమవారం ఒక్కరోజు శాంతియుత దీక్షను నిర్వహించారు. ఈ దీక్ష కార్యక్రమాన్ని సీనియర్ ఉద్యమకారుడు అర్వపల్లి విద్యాసాగర్, సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శింగు నరసింహరావు దీక్షలో కూర్చున్న ఉద్యమకారులకు పూల దండలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా' కేవీ కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు కొన్ని హామీలను తమ మానిఫెస్టోలో ఆరు గ్యారంటీల పథకంలో ఆరో గ్యారంటీగా ప్రతి తెలంగాణ ఉద్యమకారుడికి 250 చదరపు గజాల స్థలాన్ని, గృహ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలను, అమరవీరుల కుటుంబాలకి 25,000 రూపాయల పెన్షన్ సౌకర్యాన్ని ఇస్తామని చెప్పి అమలు చేయలేదన్నారు. ఇక నైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ దీక్షకి సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగు నరసింహరావు, ఏ.ఐ.ఎస్.ఆఫ్ రాష్ట్ర కార్యదర్శి ఇటిక్యాల రామకృష్ణ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ దీక్ష కార్యక్రమాన్ని పొలిటికల్ జేఏసీ మాజీ ఖమ్మం జిల్లా కన్వీనర్ కూరపాటి రంగరాజు నిమ్మరసం ఇచ్చి విరమించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం ఉమ్మడి జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య, అర్వపల్లి విద్యాసాగర్, బచ్చల పద్మాచారి, జడల వెంకటేశ్వర రావు, గుండ్లపల్లి శేషగిరి, లింగనబోయిన సతీష్, మట్టా దుర్గా ప్రసాద్ రెడ్డి , జ్వాల నరసింహ రావు, షేక్ అబ్బాస్, కొండ్రు రజనీకాంత్, ఎస్.డి. బురాన్, ఆసిఫ్, షేక్ నాగులు మీరా, భూక్యా శ్రీనివాస్ నాయక్, పాలకుర్తి కృష్ణ, భట్టు రాజేందర్ నాయక్, పెళ్ళూరు విజయ్ కుమార్, రాచమల్ల ఉమయదవ్, రెడ్డబోయిన వరలక్ష్మి, కొరివి ధనలక్ష్మి, రమాదేవి, మేరీ, గ్లోరి, అల్లిక సంతోష్ యాదవ్, గాలి రాము గౌడ్, ఇనుపనూరి శ్రీను, దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, కామని అనంత లక్ష్మి, ధనలక్ష్మి, స్వరూప రెడ్డి, పద్మ, యక లక్ష్మీ, అమరుడు వేణు గోపాల్ తండ్రి బాబు, షకీల్, వి.సుందరావు, అంకాలు, రవి, సైదా, మంద వెంకటేశ్వర్లు, గాయకుడు రాము, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడలకు నారాయణ విద్యార్థుల ఎంపిక



**ఖమ్మం, జూన్ 30(మనం న్యూస్):** ఖమ్మం నగరంలోని కవిరాజ్ నగర్ , వీధి నం. 13లో గల నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు వివిధ క్రీడలలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బాస్కెట్ బాల్ గేమ్ అండర్ 18 విభాగంలో కుంచె చరణ్ నాయుడు, అథ్లెటిక్స్‌లో అండర్ 12 విభాగంలో ఇ.వరుణ్‌లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా నారాయణ విద్యా సంస్థల ఏజీఎం ఎస్.రాంకీ ఎంపికైన విద్యార్థుల పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. అమలోద్భవి మాట్లాడుతూ క్రీడలు శారీరక ఎదుగుదలకే కాకుండా మానసిక వికాసానికి ఎంతో తోడ్పడతాయని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ క్రాంతి కుమార్, కో ఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, డీన్ మాధవరావు, ఏవో నాగేశ్వర్ రావు, పీఈటీ చందు, సిబ్బంది పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు అస్తవ్యస్తం



- ప్రజలకు సమస్య లేకుండా చూడాలి
- మున్సిపల్ కమిషనర్‌కు బీఆర్ఎస్ నాయకుల వినతి

**మధిర, జూన్ 30(మనం న్యూస్):** మధిర మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం వార్డుల వారీగా క్రమ పద్ధతిలో కాకుండా ఇష్టానుసారంగా ఆయా వార్డులలో సిసి రోడ్లు తవ్వి రోజుల తరబడి గుంటలు పూడ్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీని వలన ఆయా వార్డులలో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతున్నారని మధిర బిఆర్ఎస్ పట్టణ నేతలు మధిర మున్సిపల్ కమిషనర్ కి వినతి వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. స్కూళ్లకు వెళ్లే పిల్లలు బస్సుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నది. పిల్లలు ప్రజలు వృద్ధులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వార్డులలో కొన్నిచోట్ల పైపులు వేసి చాంబర్ల వద్ద పని పూర్తి చేయకుండా అలాగే వదిలి పైపుల వద్ద వేసిన మట్టిని కూడా సరిగా పూడ్చనందు వల్ల ఆయా ప్రదేశాలలో గుంటలు పడి ముఖ్యంగా రాత్రి వేళలో కిందపడి ప్రమాదానికి గురవుతున్నారని అన్నారు. అత్యవసరంగా చికిత్స అవసరమైన వారికి ఎమర్జెన్సీ వెహికల్స్ రాకుండా ఉండటం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు పోతున్నారని, ఇప్పటికైనా ఇష్టం వచ్చినట్లు చేయకుండా వార్డుల వారీగా, ఆయా వార్డులలో రోడ్లవారీగా ప్రారంభించిన పనులను పూర్తి చేయించాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.

# ప్రజా పాలన చూసి ఓర్వలేక బీఆర్ఎస్ విమర్శలు

- రాష్ట్రాభివృద్ధికి రేవంత్ రెడ్డి కష్టపడుతున్నారు..
- ఎంత మంది మంత్రులున్నా.. జిల్లాలోనే ఉంటా...
- బనకచర్ల ప్రాజెక్టుతో అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు
- రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి



**ఖమ్మం, జూన్ 30(మనం బ్యూరో):** రాష్ట్రంలో ప్రజా పాలనను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి విమర్శించారు. ఖమ్మంలోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణలో కుల గణన సక్సెస్ కావడంతో దేశ వ్యాప్తంగా చేస్తామనడం శుభ పరిణామన్నారు.

రాహుల్ గాంధీ ఆలోచన ను కేంద్రం అమలు చేయబోతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి చాలా కష్టపడు తున్నారని కితాబిచ్చారు. ఖమ్మం జిల్లా ఆడబిడ్డను. జిల్లాను వదిలి వెళ్లేది లేదు. తన సత్తా అంటే ఏంటో చూపిస్తా.. ఎంత మంది మంత్రులు ఉన్నా.. రేణుకా కూడా జిల్లాలోనే ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎ స్ నేతలకు పోలీసులు కల్పిస్తున్న ఎస్కార్ట్‌లను విరమించుకోవాలన్నారు. తెలంగాణలో కవితా పర్యటనలకు డబ్బులు ఎక్కడి నుండి వస్తున్నాయి? ఆమె వెనుకాల ఉన్నది ఎవరో తేలాలన్నారు. ఉగ్రదాడి చేసి నలుగురిని ఇప్పటి వరకు పట్టుకోకపోవడం కేంద్ర వైఫల్యమన్నారు. సీజ్ ఫైర్‌తో పాక్‌తో చర్చలు చేసిన కేంద్రం.. మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపడం లేదని ప్రశ్నించారు. పక్కదేశాలైన నేపాల్, చైనాలతో శత్రుత్వం పొంచి ఉందని, దీనిని కేంద్రం ఆరికట్టడం లేదన్నారు. ఈ అంశాలను పార్లమెంట్ లో చర్చిద్దామంటే సమావేశాలు నిర్వహించడం లేదన్నారు. కేంద్ర వైఫల్యాలను కాంగ్రెస్ ఎండగడుతుందనే ఉద్దేశ్యంతో పార్లమెంట్ సెషన్స్ నిర్వహించడం లేదన్నారు. కేంద్రం కుట్రతో బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం జరిగి తెలంగాణకు అన్యాయం జరిగితే ఊరుకునేదే లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందన్నారు. ఈ సమావేశంలో సత్తుపల్లి ఎంఎల్ఏ మట్టా రాగమయి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్లో పెట్రోల్ బంక్ నిర్మించొద్దు



- అదనపు కలెక్టర్‌కు దమ్మపేట గ్రామ పెద్దల వినతి

**దమ్మపేట, జూన్ 30(మనం న్యూస్):** దమ్మపేట ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో చేపడుతున్న పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని గ్రామ పెద్దలు సోమవారం ప్రజా వాణిలో జిల్లా అధికారులను కోరారు. బస్టాండ్ ప్రాంతాన్ని కేవలం బస్సుల రాకపోకల కోసమే ఉపయోగించాలని ఆ ప్రదేశంలో పెట్రోల్ బంక్ నిర్మాణం అనవసరమని స్పష్టం చేశారు. ఈ మేరకు గ్రామ పెద్దలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్,కు వినతిపత్రం అందజేశారు. బస్టాండ్ నిర్మాణం ప్రజారవాణా సౌకర్యార్థమే చేపటిందని, అదే ప్రాంతంలో పెట్రోల్ బంక్ నిర్మిస్తే బస్టాండ్ ఉద్దేశం నిర్వర్థక మవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు .పెట్రోల్ బంక్ కోసం ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని, ప్రజల ప్రయాణ సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని తగిన నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు. త్వరితగతిన చర్యలు తీసుకుని బస్టాండ్ నాశనం కాకుండా చూడాలని స్థానికులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# విజన్ 2047 లో భాగస్వామ్యం కావాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, జూన్30(మనం బ్యూరో) :** మహబూబ్ నగర్ విజన్ 2047 లో న్యాయవాదులు అందరూ భాగస్వాములు కావాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ భవనం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన మహబూబ్ నగర్ యొక్క ప్రతిష్టను గత ప్రభుత్వం గుర్తించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఒక్క కుటుంబం గుప్పెట్లోనే రాష్ట్రాన్ని ఉంచుకున్నారని, మహబూబ్ నగర్ ప్రతిష్టను ముసుగేసి గతంలో నాయకులు ఉంచారని ఆయన ఆరోపించారు. మున్సిపాలిటీగా ఉన్న మహబూబ్ నగర్ ను మున్సిపల్ కార్పొరేషన్ గా అభివృద్ధి చేయుట గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించి, ఒప్పించి బిల్లు పెట్టించి అసెంబ్లీ లో బిల్లు పాస్ చేయించడం జరిగిందని ఆయన తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ మనకు వచ్చింది కాబట్టి మనం మన మహబూబ్ నగర్ కు ఐఐఐటి కళాశాలను సాధించుకున్నామని, ముఖ్యమంత్రి కృషి ఫలితం గానే ఐఐఐటి కళాశాల సాకారమైందని ఆయన తెలిపారు. మన ఆలోచనా విధానంలో మార్పు రావాలని, మహబూబ్ నగర్ ను అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలిపేందుకు అందరూ కలిసి రావాలన్నారు. చదువులోనే కాదు మహబూబ్ నగర్ ను అన్ని రంగాల్లో ఫస్ట్ స్థానంలో ఉంచాలన్నదే తన ఆశయమని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ ప్రజలు విజ్ఞులని, ఉన్నతంగా ఆలోచన చేస్తారని, ఉజ్వలమైన భవిష్యత్తు దిశగా మహబూబ్ నగర్ పయనించబోతుందని ఆయన చెప్పారు. సియం కి మహబూబ్ నగర్ మీద ప్రత్యేక అభిమానం ఉందని మనకు ఎలాంటి సహాయసహకారాలు అందించాలన్నా వారు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ లో ఇంటర్ స్టేట్ టెర్మినల్ ఏర్పాటు చేయుటకు స్థల పరిశీలన చేస్తున్నామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో జరిగిన ఆర్థిక విధ్వంసం సరిదిద్దడానికి, ప్రజా ప్రభుత్వానికి 16 నెలల సమయం పట్టిందన్నారు. ఏకీకృత నమూనాలో కోర్టు భవనాలు నిర్మించాలని ప్రభుత్వం ఆలోచిస్తుందని , సియం గారు సమయం ఇస్తే ఐఐఐటి కళాశాల తో పాటు జిల్లా కోర్టు భవనానికి ఒకేసారి శంకుస్థాపన చేస్తామని ఆయన తెలిపారు. మీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. అంతకుముందు కోర్టు ఆవరణలో న్యాయవాదుల యొక్క కార్ పార్కింగ్ కోసం స్థల పరిశీలన చేశారు. ముడా నిధులతో కార్ పార్కింగ్ షెడ్ నిర్మాణం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, వినోద్ కుమార్, పి.పి. సుదర్శన్ రెడ్డి, జి.పి. శ్రీనివాస్ గౌడ్ , బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనంత రెడ్డి, శ్రీధర్ రావు , కురుమయ్య , తదితరులు పాల్గొన్నారు.

# అత్యుత్తమ సేవలందించిన ముగ్గురు అధికారులకు సన్మానం



- జిల్లా ఎస్పీ డి.జానకి

**మహబూబ్ నగర్, జూన్ 30 (మనం న్యూస్) :** జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన పదవీ విరమణ కార్యక్రమంలో, అత్యుత్తమ సేవలతో పోలీస్ శాఖలో 41 సంవత్సరాలకు పైగా విధులు నిర్వహించి,సోమవారం పదవీ విరమణ పొందుతున్న ముగ్గురు అధికారులను జిల్లా ఎస్పీ డి.జానకి, ఘనంగా సత్కరించారు. పదవీ విరమణ పొందిన .ఎం.డి. అఫ్జల్, ఎస్ ఐ,.ఎం.డి. గయాసుద్దీన్, ఆర్ ఎస్ ఐ, డి ఏఆర్, ఎం.డి. హసన్, ఏ ఆర్ ఎస్ ఐ, డి ఏ ఆర్‌లను సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డి.జానకి, మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు, కష్టనష్టాలను అధిగమించి, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించిన మీరు నేటితరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తారు. శేష జీవితాన్ని సాఫీగా, హ్యాపీగా గడపాలని, ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకొని వాకింగ్, యోగా లాంటి ఆరోగ్యకరమైన అలవాట్లను అలవరచుకోవాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. మీ సేవలు పోలీస్ శాఖకు చిరస్మరణీయంగా నిలుస్తాయి అని అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్ బి రత్నం, అదనపు ఎస్పీ (ఏ ఆర్) సురేష్ కుమార్, డీఎస్పీ రమణారెడ్డి, ఏవో రుక్మిణీ బాయి, ఎస్పీ సీసీ రామ్ రెడ్డి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఆర్ ఐ లు కృష్ణయ్య, రవి, నగేష్, ఆర్ ఎస్ ఐ లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

**మహబూబ్ నగర్, జూన్ 30(మనం బ్యూరో) :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమ ంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరిత గతిన పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి . 142 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ప్రజావాణికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. మండల ప్రత్యేక అధికారులు గురుకుల పాఠశాలలు,వసతి గృహాలు తనిఖీ చేయాలి. ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలు పర్యవేక్షించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఆయా మండలాల్లో ప్రతి వారం గురుకుల పాఠశాలలు,ప్రభుత్వ పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలు,కె.జి.బి. వి.లు, ఆంగన్ వాడి లు తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,ఇతర సంక్షేమ కార్యక్రమాలు అమలు ఎం.పి.డి. ఓ లు,తహశీల్దార్‌లు, మండల అధికారులతో పర్యవేక్షణ చేయాలని సూచించారు సోమవారం ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశం లో మాట్లాడుతూ పథకాలు అమలు, అంగఫ్ వాడి లలో సౌకర్యాలు, గురుకుల పాఠశాలలు, హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు, పరిశుభ్రత,తదితర కార్యక్రమాలు పర్యవేక్షించి రిపోర్ట్ చేయాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీన్ 2025 కార్యక్రమం కింద గ్రామాలకు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించేలా సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఆప్ ద్వారా తెలిపేలా అవగాహన కలిగించాలని అన్నారు.సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఆప్ ద్వారా ఇప్పించాలని సూచించారు కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,డి.అర్.డి. ఓ నర్సింహులు, జడ్.పి. సి.ఈ. ఓ వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మిడ్ మానేరు ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కృషి

- గ్రామాల్లో ప్రత్యేక శిబిరం ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తాం
- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**రాజన్న సిరిసిల్ల, జూన్ 30 (మనం ప్రతినిధి) :** మిడ్ మానేర్ ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా ఇచ్చారు. మిడ్ మానేర్ ప్రాజెక్ట్ బోయినపల్లి మండలంలోని ముంపు గ్రామాలు కొదురుపాక, వరద వెల్లి, నీలోజిపల్లి గ్రామాలకు చెందిన నిర్వాసితులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల వారీగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ ఇండ్లకు పరిహారం, 18 ఏండ్లు నిండిన యువతకు పరిహారం రాలేదని, కమ్యూనిటీ హాళ్లు, ఆలయాలు, ఆర్టీసీ బస్ షెల్టర్, స్కూల్ బిల్డింగ్ పరిహారం రాలేదని ఇతర సమస్యలను ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడారు. మానవతా దృక్పథంతో అందరి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అర్హులందరికీ పరిహారం, మిగితా బెనిఫిట్స్ వచ్చేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. దరఖాస్తులపై మరోసారి అధికారులతో సర్వే చేయిస్తానని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తానని పేర్కొన్నారు.

గ్రామాల్లో ప్రత్యేక శిబిరం ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తాం

కొదురుపాకలో బుధవారం, వరద వెల్లిలో గురువారం, నీలోజిపల్లిలో శుక్రవారం రెవెన్యూ అధికారులు ప్రత్యేక శిబిరం ద్వారా సమావేశాలు నిర్వహించి, నిర్వాసితుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఆయా గ్రామాల నిర్వాసితులు తమ సమస్యల పై దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో వేములవాడ ఆర్డీవో ఎస్డీసీ రాధాబాయ్, బోయినపల్లి తహసిల్దార్ నారాయణ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**జగిత్యాల, జూన్ 30( మనం ప్రతినిధి) :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్.

మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 37 పిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి, మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**జగిత్యాల జూన్ 30( మనం ప్రతినిధి) :** జగిత్యాల పట్టణంలోని శ్రీ వివేకానంద మినీ స్టేడియంలో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొని వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అద్యక్షులు నేరెళ్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్ లతో పాటు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. అనంతరం వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం, వివేకానంద మినీ స్టేడియం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అద్యక్షులు నేరెళ్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోడేటి లచ్చయ్య, సహాయ కార్యదర్శి మహేందర్ రావు, కోశాధికారి ఆనంతుల విటలయ్య డైరెక్టర్లు తోగిటి శ్రీనివాస్, బుర్ర చంద్రశేఖర్, చికోటి శ్రీనివాస్, చోటపెల్లి నారాయణ, జోగ మల్లేశం, ముస్కె శ్రీనివాస్, రైల్వే ట్రాక్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొల్లారపు రాజయ్య, ధరూర్ క్యాంప్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు. జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం, వివేకానంద మినీ స్టేడియం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అద్యక్షులు నేరెళ్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోడేటి లచ్చయ్య, సహాయ కార్యదర్శి మహేందర్ రావు, కోశాధికారి ఆనంతుల విటలయ్య డైరెక్టర్లు తోగిటి శ్రీనివాస్, బుర్ర చంద్రశేఖర్, చికోటి శ్రీనివాస్, చోటపెల్లి నారాయణ, జోగ మల్లేశం, ముస్కె శ్రీనివాస్, రైల్వే ట్రాక్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొల్లారపు రాజయ్య,, దరూర్ క్యాంప్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర రావు,తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం

- పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్ష
- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల, జూన్ 30( మనం ప్రతినిధి) :** విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న ఎస్.ఐ మన్మధ రావు , ఏ.ఎస్.ఐ ఖాజా నజముద్దీన్ లను శాలువా,పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను ఎస్పీ అందజేసినారు.సోమారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని



అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని అన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు.అనంతరం పదవి విరమణ పొందిన ఎస్.ఐ మన్మధ రావు ,ఏ.ఎస్.ఐ లు ఖాజా నజముద్దీన్ లను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సైదులు,ఆర్ ఎస్ ఐ రమేష్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మీడియా సంస్థలపై దాడి తగదు




- భావ ప్రకటన స్వేచ్ఛ అణచివేత చర్యలు దారుణం
- జూలై 8న జిల్లా స్థాయి మహాసభను విజయవంతం చేయాలి
- టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్

**నాగర్ కర్నూల్, జూన్ 30(మనం ప్రతినిధి) :** మీడియా సంస్థలపై దాడి తగదని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రూబీ గార్డెన్ ఫంక్షన్ హాల్లో సోమవారం డివిజన్ అధ్యక్షుడు సందు యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన టీయూడబ్ల్యూజె(ఐజేయూ) నాగర్ కర్నూల్ డివిజన్ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ మాట్లాడుతూ మహా న్యూస్ కార్యాలయంపై దాడి చేయడం దారుణమన్నారు. ప్రజాస్వామ్య దేశంలో భావ ప్రకటన స్వేచ్ఛను హరించివేసే ప్రయత్నం విచారకరమన్నారు. వార్తా సంస్థల కథనాలపై స్పందించి దాడులకు పాల్పడే సంస్కృతి సరికాదన్నారు. సంఘటనను తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడ్డ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి టియుడబ్ల్యూజే (ఐజేయు) కట్టుబడి ఉన్నదన్నారు. సమిష్టిగా పని చేసి యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుగా, కవి, రచయితగా జీవనం కొనసాగించిన జర్నలిస్టు స్వేచ్ఛ అకాల మరణం తీరనిలోటు అని అన్నారు. ఆమె మృతి పట్ల 2 నిమిషాలు మౌనం పాటించి జర్నలిస్టులు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ సుదర్శన్ రెడ్డి, కో-కన్వీనర్ ఎం.రాములు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కంచర్ల శ్యాంసుందర్, సీనియర్ నాయకులు విజయ్ కుమార్, కందికొండ మోహన్, పి.వెంకటస్వామి, మాధవరెడ్డి, కిషోర్, పంగిడి చెర్వు వెంకటస్వామి, అవుట వెంకటస్వామి, సీనియర్ జర్నలిస్టులు ప్రహ్లాద్, వెంకటేష్, నాగర్ కర్నూల్ డివిజన్ కార్యదర్శి గుంటి సాయిలు సాగర్, ఉపాధ్యక్షుడు రామ్ ప్రకాష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మొహమ్మద్ దర్వేష్, కోశాధికారి అల్లం పల్లి రమేష్, జాయింట్ సెక్రెటరీలు ఎం.డీ.నజీర్ అహ్మద్, బంగారయ్య, నరేందర్, లీగల్ అడ్వైజర్ వేమూరి రాంబాబు, కార్యవర్గ సభ్యులు బంగారయ్య, వెంకట నారాయణ, బైరెడ్డి వెంకట్ రెడ్డి, ముబీన్ అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం
- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**జగిత్యాల జూన్ 30( మనం ప్రతినిధి) :** అనేక రకాల సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడమే గ్రీవెన్స్ డే ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారులతో ఎస్పీ స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.



## బాన్సువాడ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం

**కామారెడ్డి, జూన్ 30(మనం ప్రతినిధి):** కామారెడ్డి జిల్లా బాన్సువాడ ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఓటింగ్ పద్ధతినా 11 సంవత్సరాల తర్వాత నిర్వహించారు. 2014లో ఓటింగ్ పద్ధతిలో ఎన్నికలు జరగగా ఆ తర్వాత కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నేపథ్యంలో బాన్సువాడ ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఆదివారం సాయంత్రం నిర్వహించారు. 69 మంది సభ్యులు ఓటింగ్ లో పాల్గొన్నారు. అధ్యక్షుడి బరిలో సుధాకర్ గౌడ్, మామిళ్ల రాజు నిలిచారు. కాగా సుధాకర్ గౌడ్‌కు 40 ఓట్లు, మామిళ్ల రాజు 28 ఓట్లు దక్కాయి. ఒక ఓటు నోటాకు పడింది. దీంతో 12 ఓట్ల తేడాతో సుధాకర్ గౌడ్ రెండవసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి పదవికి ఇద్దరు పోటీలో ఉండగా గంట చంద్రశేఖర్‌కు 40 ఓట్లు, యూనుస్‌కు 28 ఓట్లు పోలయ్యాయి. ఉపాధ్యక్షులుగా ప్రమోద్ రెడ్డి, శ్యాంసుందర్, కోశాధికారిగా రుద్రంగి అశోక్, జాయింట్ సెక్రెటరీలుగా ఇలియాస్, సలీం, కార్యవర్గ సభ్యులుగా 'మనం దిన పత్రిక' నిజామాబాద్ బ్యూరో జీ. సుధీర్ కుమార్, అరుణ్ రెడ్డి, మహేష్, జాకీర్, నజీర్ నియమితులయ్యారు. అనంతరం, నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ., అందరినీ కలుపుకొని నడుస్తున్నాని, పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని అన్నారు. తనను అధ్యక్షుడిగా ఎన్నిక చేసినందుకు అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నూతన కమిటీ సభ్యులను పలువురు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్ అండ్ బీ ఈఈగా మోహన్ బాధ్యతల స్వీకరణ



**కామారెడ్డి, జూన్ 30(మనం ప్రతినిధి):** కామారెడ్డి జిల్లాలో కొత్తగా నియమితులైన రోడ్లు మరియు భవనాల శాఖ (ఆర్ అండ్ బీ) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పి.మోహన్ బాధ్యతలు సోమవారం స్వీకరించారు. ఈ మేరకు ఆయన ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న కె.రవి శంకర్ నుంచి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లా రోడ్ల అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు చర్యలు తీసుకుంటానని మోహన్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, శాఖ అధికారులు, సిబ్బంది మోహన్‌కు అభినందనలు తెలిపారు.

# పసుపు బోర్డు మూడుసార్ల షురూ.. ఘనత బీజేపీ ప్రభుత్వానిదే

- **బీఆర్ఎస్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**



**నిజామాబాద్, జూన్ 30(మనం బ్యూరో):** పసుపు బోర్డుకు ముచ్చటగా మూడుసార్లు ప్రారంభోత్సవాలు చేసిన ఘనత కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి దక్కిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పసుపు బోర్డును పదేపదే ప్రారంభిస్తూ బీజేపీ రైతులను మోసగిస్తోందన్నారు. పసుపు బోర్డు నేమ్ ప్లేట్ నిజామాబాద్‌లో ఉందని కానీ ఆఫీసు కార్యాకలాపాలు ఢిల్లీలో జరుగుతున్నాయంటూ విమర్శించారు. ఇలా జరగడం వల్ల జిల్లా పసుపు రైతులకు ఒరిగేదేమిటని ప్రశ్నించారు. గెలిచిన ఐదు రోజుల్లోనే పసుపు బోర్డు తెస్తానని ఎంపీ ధర్మపురి అర్వింద్ బాండ్ పేపర్ రాసిచ్చి మరీ ప్రజలను మభ్యపెట్టారన్నారు. పదేళ్ల తరువాత కూడా రైతులు విశ్వసించే విధంగా ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని జీవన్‌రెడ్డి విమర్శించారు. పసుపు బోర్డు స్థానంలో స్పైసెస్ బోర్డు కార్యాలయాన్ని సాధించానని ఇప్పటి వరకు చెప్పుకున్నారని గుర్తు చేశారు. పసుపు బోర్డు కంటే స్పైసెస్ బోర్డు మేలంటూ ప్రజలను మభ్యపెడుతూ వచ్చారని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. పసుపు బోర్డు కావాలని అడిగే వారంతా బుద్ధిహీనులని అర్వింద్ గతంలో అన్నారని ఇప్పుడు పసుపు బోర్డును తానే సాధించానని చెబుతున్నారని పేర్కొన్నారు. అసలు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుల పోరాటం ఫలితంగానే నామమాత్రంగానైనా పసుపు బోర్డు వచ్చిందని జీవన్ రెడ్డి న్నారు. గత ఎన్నికల సమయంలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ప్రకటించారని గుర్తు చేశారు. అయితే ఏడాది గడిచాక కూడా బోర్డు స్థాపన జరగలేదని పేర్కొన్నారు. దీంతో పసుపు రైతుల్లో అసంతృప్తి చెలరేగుతున్న తరుణంలో హడావుడిగా గత జనవరి 14న పసుపు బోర్డును కేంద్ర వాణిజ్య మంత్రి పీయుష్ గోయల్ వర్చువల్‌గా ప్రారంభించారన్నారు. ఇప్పుడు అదే కార్యాలయాన్ని కేంద్ర మంత్రి అమిత్ షా మరోసారి ప్రారంభించి నవ్వులపాలయ్యారని జీవన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఒక బోర్డుకు ఎన్నిసార్లు ప్రారంభోత్సవాలు చేస్తారని ఆయన ప్రశ్నించారు.

## అధికారులు జవాబుదారుగా పని చేయాలి



- **జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**కామారెడ్డి, జూన్ 30(మనం ప్రతినిధి):** అధికారులు జవాబుదారుగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల నుంచి కలెక్టర్, అదనపు కలెక్టర్ విక్టర్, లోకల్ బాడీ కలెక్టర్ చందర్ డీఆర్డీఓ పి.సురేందర్, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, పెండింగ్ దరఖాస్తులపై శ్రద్ధ పెట్టాలని, ప్రజావాణిలో మొత్తం 141 దరఖాస్తు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను కూలం కషంగా పరిశీలించి, పెండింగ్ ఉంచకుండా, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడండి

- **నిజామాబాద్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**



నిజామాబాద్, జూన్ 30(మనం బ్యూరో): నిజామాబాద్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చొరవ చూపాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. మండల విద్యాశాఖ అధికారులతో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. డ్రాప్ అవుట్లు ఎక్కువగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. రానున్న వారం రోజుల పాటు విద్యార్థుల ప్రవేశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వ బడుల్లో మెరుగుపడిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. ఉత్తీర్ణత, నాణ్యమైన విద్యా బోధన, ఉచిత యూనిఫామ్, టెక్స్ట్‌బుక్స్ సమకూరుస్తున్న విషయాలపై తల్లిదండ్రులకు వివరించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన మరమ్మతు పనులను తొందరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంకా అవసరమైన బడుల్లో వంటశాల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపాలన్నారు. పదో తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి కళాశాలలో చేరేలా పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైయినీ కలెక్టర్ కరోలిన్ చింగ్రియాన్మావి, డీఈవో అశోక్, ఎంఈఓలు అధికారులు పాల్గొన్నారు.

## జాతీయం- అంతర్జాతీయం

# కర్ణాటక సీఎం మార్పు.. అధిష్ఠానం నిర్ణయం

- **కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే**



**బెంగళూరు, జూన్ 30:** కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మరో మూడు నెలల్లో సీఎం పదవి స్వీకరిస్తారంటూ పార్టీకి చెందిన పలువురు నేతలు పేర్కొంటున్నారు. ఈ విషయం గురించి మీడియా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేను ప్రశ్నించగా.. ముఖ్యమంత్రి మార్పుపై నిర్ణయం తీసుకునే అధికారం కేవలం పార్టీ అధిష్ఠానం చేతిలోనే ఉంటుందని చెప్పడం గమనార్హం. అంతే కాకుండా హైకమాండ్‌లో ఏమి జరుగుతుందో ఎవరికీ తెలియదని..వారి నిర్ణయాల గురించి ఎవరూ చెప్పలేరని అన్నారు. ఈ విషయంపై ఎవరూ అనవసర సమస్యలు సృష్టించడానికి ప్రయత్నించవద్దని కోరారు. ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ నేతలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తికి మించిన అధిష్ఠానం ఆ పార్టీలో ఇంకేముంటుందని భాజపా ఎంపీ తేజస్వీ సూర్య ప్రశ్నించారు. 'కాంగ్రెస్ హైకమాండ్ రూపురేఖలు లేనిది. అది ఎవరికీ కనిపించదు, వినిపించదు. కానీ అది ఉన్నట్లు అందరూ అనుభూతి చెందుతారు. ఇన్నాళ్లు కాంగ్రెస్ అధిష్ఠానం అని ప్రజలు భావిస్తున్న పార్టీ అధ్యక్షుడు కూడా అది తాను కానని అంటున్నారు' అని వ్యంగ్యాస్త్రాలు విసిరారు.కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్.ఎ.ఇక్బాల్ హుస్సేన్ ఆదివారం ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. మరో రెండు, మూడు నెలల్లో ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కర్ణాటక ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించే అవకాశముందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎవరు కృషి చేశారో అందరికీ తెలుసని.. ప్రస్తుతం పార్టీ అధిష్ఠానం శివకుమార్ గురించే మాట్లాడుతోందన్నారు. సెప్టెంబర్ తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో 'విప్లవాత్మక' పరిణామాలు నెలకొంటాయని కర్ణాటక మంత్రి కె.ఎన్. రాజన్న కూడా ఇటీవల పేర్కొన్నారు. దీంతో త్వరలోనే నాయకత్వ మార్పు తథ్యమని అధికార పార్టీలోనూ విస్తృత చర్చ నడుస్తోంది.2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై రాష్ట్ర కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్లు రెండున్నరేళ్ల పాటు పదవిలో కొనసాగేలా అంగీకారానికి వచ్చారనే వార్తలూ వచ్చాయి. పలు కేసుల్లో సిద్ధరామయ్య పేరు బయటకు రావడంతో సీఎంగా ఆయనను తొలగించాలని డిమాండ్లు తెరపైకి వస్తున్నాయి. శివకుమార్ కూడా ఎప్పటికైనా ముఖ్యమంత్రి పదవిని స్వీకరిస్తాననే బహిరంగంగానే చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కర్ణాటకలో నాయకత్వ మార్పుపై చర్చలు మొదలయ్యాయి.

## ట్రంప్, నెతన్యాహులపై ఇరాన్ 'ఫత్వా'..

### వారిద్దరూ పశ్చాత్తాపపడాలి

### మత పెద్ద అయతుల్లా నాసర్ మకరెం షిరాజీ పిలుపు



**టెహ్రాన్, జూన్ 30:** తమ దేశం విషయంలో అమెరికా, ఇజ్రాయెల్ల వైఖరిని ఇరాన్ తీవ్రంగా ఖండిస్తున్న విషయం తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహులను లక్ష్యంగా చేసుకొని విమర్శలు గుప్పిస్తోంది. ఈక్రమంలోనే ఇద్దరు నేతలపై ఇరాన్‌లో 'ఫత్వా' జారీ అయ్యింది. ట్రంప్, నెతన్యాహులను శత్రువులుగా పేర్కొన్న మత పెద్ద అయతుల్లా నాసర్ మకరెం షిరాజీ ఈమేరకు చర్యలు తీసుకున్నారు. ఇస్లామిక్ రిపబ్లిక్ నాయకత్వాన్ని బెదిరిస్తున్న ఈ ఇరుదేశాల నాయకులను ఓడించాలని నాసర్ మకరెం షిరాజీ ఈసందర్భంగా పిలుపునిచ్చారు. ఇస్లామిక్ దేశాలు వారికి సహకారం అందించడం నిషిద్ధమని, వారి తప్పులకు పశ్చాత్తాపపడేలా చేయడం అవసరమని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. ఇస్లామిక్ రిపబ్లిక్ నాయకత్వానికి వ్యతిరేకులుగా పరిగణించినవారికి ఇరాన్ చట్టాల ప్రకారం మరణశిక్ష కూడా విధించే అవకాశం ఉంటుంది.

## జులై 8 కంటే ముందే

### భారత్-అమెరికా ట్రేడ్ డీల్ ?



**వాషింగ్టన్, జూన్ 30:** భారత్-అమెరికాల మధ్య వాణిజ్యఒప్పందంపై చర్చలు జోరుగా జరుగుతున్నాయి. దీనికి సంబంధించి కీలక ప్రకటన జులై 8 కంటే ముందే వెలువడవచ్చని అధికారిక వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఈ చర్చలకు నాయకత్వం వహిస్తున్న వాణిజ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ వాషింగ్టన్‌లో ఉండి తుదివిడత సంప్రదింపులు మొదలుపెట్టారు. ఇప్పటికే ట్రంప్ విధించిన టారిఫ్ల సస్పెన్షన్ జులై 9వ తేదీ వరకు మాత్రమే అమల్లో ఉంటుంది. ఎందుకంటే ఈ డెడ్‌లైన్లను మరోసారి పొడిగించే ఉద్దేశం తనకు లేదని అమెరికా అధ్యక్షుడు ఫాక్స్ న్యూస్‌కు వెల్లడించారు. అతిత్వరలోనే టారిఫ్లు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. ట్రంప్ భారత్ నుంచి చేసుకొనే దిగుమతులపై విధించిన 26 శాతం టారిఫ్లు జులై 9 వరకు అమల్లోకి రావు. ఇక బేస్‌లైన్ టారిఫ్ 10శాతం మాత్రం వర్తిస్తోంది. ఈ చర్చల సందర్భంగా భారత్ 26 శాతం పన్నుపై రాయితీ కోరుతోంది.

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంలో వ్యవసాయం, ఆటోమొబైల్, ఇండస్ట్రియల్ గూడ్స్, లేబర్ ఇంటెన్సివ్ ప్రొడక్ట్‌లపైనే దృష్టిపెట్టింది. ముఖ్యంగా వ్యవసాయం, డెయిరీ రంగాల విషయంలో ఇరుదేశాల మధ్య చిక్కుముడులు నెలకొన్నాయి. భారత్ పాల ఉత్పత్తుల మార్కెట్ను విదేశీ సంస్థల కోసం తెరిచేందుకు సిద్ధంగా లేదు. మరోవైపు అమెరికా కొన్నిరకాల ఇండస్ట్రియల్ గూడ్స్‌కు, ఆటోమొబైల్ రంగంలో కన్సెషన్లను కోరుతోంది. విద్యుత్తు కార్లు, వైన్స్, పెట్రోకెమికల్స్, డెయిరీ, యాపిల్, నట్స్, జన్యుపరమైన మార్పులు చేసిన పంటల విషయంలో లబ్ధి కోసం పట్టుబడుతోంది.

గత శుక్రవారం ట్రంప్ మాట్లాడుతూ భారత్‌తో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకొనే అవకాశాలున్నాయని హింట్ ఇచ్చారు. దీనిని అతిపెద్ద ఒప్పందంగా ఆయన పేర్కొన్నారు.

## అంతరిక్షంలో భారత్ నిఘా నేత్రం:

### 52 మిలిటరీ ఉపగ్రహాల ప్రయోగం వేగవంతం



బెంగళూరు, జూన్ 30: 'ఆపరేషన్ సిందూర్' తర్వాత అంతరిక్షంలో నిఘాను భారత్ మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టింది. ముఖ్యంగా చైనా, పాకిస్థాన్, హిందూ మహాసముద్రంపై నిఘా పెట్టేందుకు వీలుగా 52 మిలిటరీ ఉపగ్రహాలను ప్రయోగించాలని నిర్ణయించింది. రియల్ టైమ్ మానిటరింగ్ తదితర అవసరాల కోసం రూ.26,968 కోట్లను వెచ్చించనుంది. ఓ వైపు చైనా శరవేగంతో అంతరిక్షంలో ఆధిపత్యం కోసం యత్నిస్తున్న నేపథ్యంలో భారత్ ఈ చర్యలు చేపట్టింది. స్పేస్ బేస్ సర్వైలెన్స్ ఎస్‌బీఎస్ మూడోవిడత కార్యక్రమంలో భాగంగా.. ఇస్రో 21 ఉపగ్రహాలను ప్రయోగించనుంది. మిగిలిన 31 శాటిలైట్స్‌ను మూడు ప్రైవేటుసంస్థలు అభివృద్ధి చేసి కక్ష్యలోకి చేర్చనున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా తొలి ఉపగ్రహాన్ని ఏప్రిల్ 2026న కక్ష్యలో ప్రవేశపెట్టనున్నారు. 2029 చివరికి మొత్తాన్ని అంతరిక్షంలోకి చేర్చనున్నారు. ఇస్రో స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ టెక్నాలజీని ప్రైవేటు సంస్థలకు బదలాయించి.. వాటికి ఈ ప్రాజెక్టులో కీలక భాగస్వామ్యం ఇవ్వనుంది. అత్యవసర సమయాల్లో వేగంగా ఉపగ్రహాలను ప్రయోగించడానికి ఇది ఉపయోగపడనుంది. లోఎర్త్, జియో స్టేషనరీ కక్ష్యలపై దృష్టిపెట్టే ఈ ప్రాజెక్టును ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ పర్యవేక్షించనున్నారు. చైనా యాంటీ శాటిలైట్ సామర్థ్యానికి కౌంటర్‌గా కూడా ఈ ప్రాజెక్టు ఉపయోగపడనుంది.

భారత్ భారీ స్థాయిలో ఉపగ్రహాలను కూడా ఆపరేషన్ సిందూర్ కోసం మోహరించింది. వీటిల్లో ఇస్రో వాడుతున్న ఉపగ్రహాలతో పాటు.. అంతర్జాతీయ మద్దతు కూడా తీసుకొంది. భారత్ వద్ద 9-11 మిలిటరీ ఉపగ్రహాలు ఉన్నాయి. ఇస్రో వీటి నుంచి నిరంతరం డేటాను దళాలకు చేరవేసింది. దీంతోపాటు ఓ కమర్షియల్ గ్లోబల్ ఆపరేటర్ నుంచి చిత్రాలను సేకరించింది. ఇస్రో సొంతంగా వాడే కార్టోశాట్ సిరీస్లోని వాటిని కూడా రంగంలోకి దించింది. వీటి ఆధారంగా మన దళాలు పక్కా ప్లానింగ్ చేసి.. పాక్ సైనిక స్థావరాలను దెబ్బతీశాయి. అమెరికాకు చెందిన మ్యాక్సర్, ఐరోపాకు చెందిన సెంటినెల్ సేవలు కూడా భారత్ వాడుకొంది. ఇవి అయితే.. రోజుకు ఒకసారి అయినా చిత్రాలను డౌన్లోడ్స్ చేసుకోవచ్చు. ఇక మన దేశానికి చెందిన ఉపగ్రహాలు పీరియాడిక్ డేటాను 14 రోజులకు ఒకసారి తీసుకొనే అవకాశం ఉంది. తాజాగా చేపట్టిన ప్రాజెక్టు పూర్తయితే భారత్ చేతికి యుద్ధరంగంలోని రియల్టైమ్ డేటా వేగంగా అందే అవకాశం ఉంది.

## నౌకలో భారీ అగ్నిప్రమాదం..

### రంగంలోకి భారత నేవీ



**అహ్మదాబాద్, జూన్ 30:** భారత్ నుంచి ఒమన్‌కు వెళ్తున్న ఓ నౌకలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈమేరకు సమాచారం అందుకున్న వెంటనే భారత నౌకాదళ సిబ్బంది రంగంలోకి దిగారు. బోట్లు, హెలికాప్టర్ సాయంతో హుటాహుటిన నౌక వద్దకు చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గురైన నౌకలో భారత సంతతికి చెందిన 14 మంది సిబ్బంది ఉన్నట్లు నేవీ అధికారులు తెలిపారు.

''ఎం.టి యి చెంగ్ 6 అనే నౌక గుజరాత్‌లోని కాండ్లా నుంచి ఒమన్‌కు బయల్దేరింది. అందులో భారత సంతతికి చెందిన 14 మంది సిబ్బంది ఉన్నారు. మార్గమధ్యలో 'గల్ఫ్ ఆఫ్ ఒమన్' నౌకలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఇంజిన్ గదిలో మంటలు చెలరేగడంతో మొత్తం విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. దీంతో సిబ్బంది అత్యవసర సాయం కోసం సందేశం పంపారు. సమీపంలో విధుల్లో ఉన్న 'ఐఎన్ఎస్ తబర్ ' వెంటనే అప్రమత్తమైంది. బోట్లు, హెలికాప్టర్ సాయంతో అగ్నిమాపక సిబ్బంది, పరికరాలను తరలించింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మంటలు చాలావరకు నియంత్రణలోకి వచ్చాయి' అని భారత నౌకాదళం ట్వీట్ చేసింది. ఇదిలాఉండగా.. ఇటీవల కేరళ తీరంలో ప్రమాదానికి గురైన ఓ కంటెయినర్ నౌకలోని సిబ్బందిని నౌకాదళం కాపాడిన విషయం తెలిసిందే. అంతకుముందు అరేబియా సముద్రంలో మునిగిపోయిన ఓ నౌకలోని 12 మందిని కాపాడింది. పలు సందర్భాల్లో సోమాలియా సముద్రపు దొంగల చేతిలో హైజాక్‌కు గురైన వాణిజ్య నౌకల్లోని సిబ్బందిని సురక్షితంగా విడిపించింది.

## లలిత్ మోడీకి సుప్రీంలో చుక్కెదురు



**ఢిల్లీ, జూన్ 30:** ప్రపంచంలోనే అత్యంత సంపన్న క్రికెట్ లీగ్ అయిన ఐపీఎల్ వ్యవస్థాపకుడు, మాజీ ఛైర్మన్ లలిత్ మోదీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం నిబంధనలను ఉల్లంఘించిన కేసులో లలిత్ మోడీకి ఈడీ రూ.10.65 కోట్ల జరిమానా విధించడాన్ని సవాలు చేస్తూ.. ఆ మొత్తాన్ని బీసీసీఐ చెల్లించేలా ఆదేశించాలని ఆయన వేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. అయితే, చట్టం ప్రకారం తనను తాను రక్షించుకునే హక్కు లలిత్ మోడీకి ఉందని జస్టిస్ పీఎస్ నరసింహ.. ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఫెమాను ఉల్లంఘించినందుకు ఈడీ తనపై విధించిన రూ.10.65 కోట్ల జరిమానాను చెల్లించేలా బీసీసీఐని ఆదేశించాలని కోరుతూ లలిత్ మోడీ గతేడాది డిసెంబర్‌లో బాంబే హైకోర్టును ఆశ్రయించారు. ఆ సమయంలో తాను ఇండియన్ ప్రీమియర్ లీగ్ పాలకమండలికి ఛైర్మన్‌గా ఉన్నానని.. బీసీసీఐ నిబంధనల ప్రకారం ఆఫీస్ బేరర్లు అధికారిక విధుల్లో ఉన్నప్పుడు సమస్య వస్తే ఆ సంస్థే వారికి నష్టపరిహారం చెల్లించాల్సి ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు. కాగా ఆయన వేసిన పిటిషన్‌లో అర్థం లేదని పేర్కొంటూ బాంబే హైకోర్టు దానిని కొట్టివేసింది. జరిమానాగా రూ.లక్ష చెల్లించాలని లలిత్ మోడీని ఆదేశించింది. దీంతో ఆయన సుప్రీంను ఆశ్రయించారు. ఐపీఎల్‌కు బాస్‌గా ఉన్న సమయంలో కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేశాడని లలిత్ మోడీ ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. దీంతో 2010లో లండన్‌కు పారిపోయి తలక్కడే ఉంటున్నాడు. ఆయనను తిరిగి స్వదేశానికి రప్పించేందుకు భారత్ ప్రయత్నాలు చేస్తోంది.

## లక్షలాది మంది అఫ్గానీయులు వెనక్కి!

### డెడ్‌లైన్ విధించిన ఇరాన్



**టెహ్రాన్, జూన్ 30:** తమ దేశంలో అక్రమంగా నివసిస్తున్న అఫ్గానీయులపై పాకిస్థాన్ చర్యలు తీసుకుంటుండగా.. ఇరాన్ సైతం కొరడా ఝుళిపిస్తోంది. జులై 6లోగా స్వదేశానికి వెళ్లిపోవాలన్న టెహ్రాన్ ఆదేశాలతో.. లక్షలాది మంది అఫ్గానీయులు మాతృభూమి బాటపట్టారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 6.91 లక్షల మంది వెనక్కి వెళ్లినట్లు అంతర్జాతీయ వలసల సంస్థ తెలిపింది. ఒక్క జూన్‌లోనే 28వ తేదీనాటికి 2.30 లక్షల మంది ఇరాన్‌ను వీడినట్లు వెల్లడించింది. టెహ్రాన్ విధించిన డెడ్‌లైన్ సమీపిస్తుండటంతో ఇటీవలి కాలంలో పెద్దసంఖ్యలో అఫ్గానీయులు స్వదేశానికి చేరుకుంటున్నట్లు అంతర్జాతీయ వలసల సంస్థ ప్రతినిధి తెలిపారు. 'జూన్ 21-28 మధ్యకాలంలో 1.31 లక్షల మంది తరలివెళ్లారు. ఆ వారం చివర్లో రోజూ 30 వేలమందికిపైగా సరిహద్దు దాటారు. రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరుగుతుందని భావిస్తున్నాం. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 6.91 లక్షల మందిని ఇరాన్ సాగనంపగా.. వారిలో 70 శాతానికిపైగా బహిష్కరణకు గురైనవారే' అని వెల్లడించారు. 'ప్రాంతీయ అస్థిరత, ఇజ్రాయెల్-ఇరాన్ వివాదం పరిణామాలు, టెహ్రాన్ విధానాల్లో మార్పుల వంటివి ఇటీవల కాలంలో పెద్దఎత్తున అఫ్గానీయుల బహిష్కరణకు కారణమయ్యాయి' అని అఫ్గానిస్థాన్‌లోని ఐరాస మిషన్ ఓ ప్రకటనలో పేర్కొంది. ఇప్పటికే దుర్బల స్థితిలో ఉన్న అఫ్గాన్ మానవతా, అభివృద్ధి కార్యక్రమాలపై ఇది ప్రభావం చూపుతోందని తెలిపింది. మరోవైపు.. నిధుల కోత కారణంగా శరణార్థులకు సాయం అందించలేని పరిస్థితి ఉందని అంతర్జాతీయ వలసల సంస్థ చెప్పింది. మరోవైపు.. పాకిస్థాన్ సైతం ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి జూన్ వరకు దాదాపు 5 లక్షల మందిని సాగనంపింది.

## ఆయిల్ పామ్ పంటతో రైతులకు ఎంతో లాభాలు



- సూక్ష్మ సేద్య పరికరాలను రాయితీపై అందిస్తున్న ప్రభుత్వం...
- హార్టికల్చర్ ఆఫీసర్ కె స్రవంతి

**మోటకొండూర్, జూన్ 30 (మనం న్యూస్):** మోటకొండూరు మండలం చాడ గ్రామం లో రైతు జక్క నర్సిరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా హార్టికల్చర్ ఆఫీసర్ కె. స్రవంతి మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట అవశ్యకత గురించి వాటి లాభాలు మరియు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీల గురించి మరియు తోటల యాజమాన్య పద్ధతులు ఐన (ఎరువుల వాడకం, నీటి యాజమాన్యం, అంతర పంటలు, అంతరకృషి చర్యల గురించి క్లుప్తంగా రైతులకు వివరించడం జరిగింది.

సూక్ష్మ సేద్య పరికరాలను రాయితీపై ఎస్సీ ఎస్టీ రైతులకు 100శాతం, ఆఇ రైతులకు 90శాతం, ఓసి రైతులు 80శాతం ప్రభుత్వం రాయితీ కల్పిస్తుంది. ఈ పంట సాగుతో రైతుకు ఎకరాకు 1.5 నుండి 2 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం ఉంది. ఈ పంట సాగులో చీడపీడల సమస్య, కోతుల బెడద, ప్రకృతి వైపరీత్యాల సమస్య ఉండదు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటేష్, ఫీల్ ఆఫీసర్ కమలాకర్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## ప్రజావాణి అర్జీలను వేగంగా పరిష్కరించాలి



**సూర్యాపేట, జూన్ 30 (మనం ప్రతినిధి):** ప్రజావాణి అర్జీలను వేగంగా పరిష్కరించాలని అలాగే పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నివారణకై ప్రతి కార్యాలయం లో ఇంటర్నల్ కమిటీ ఏర్పాటు చేయాలి ప్రజావాణి అర్జీలను యాదృచికంగా అధికారుల కమిటీ ద్వారా రీ వెరిపికేషన్ కోర్ట్ ఆదేశాలు తప్పనిసరిగా అమలు పర్చాలి అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరం లో జరిగిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వారం రోజుల్లో జిల్లా , మండల స్థాయి కార్యాలయలాలో ఇంటర్నల్ కమిటీ ఏర్పాటు చేస్తూ వారం రోజుల్లో సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. కమిటీ ఏర్పాటు చేయకపోతే వారిపై చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. ప్రజావాణిలో పరిష్కరించిన ధరఖాస్తులు మరల జిల్లా అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో అధికార్లతో కలిసి ఏర్పాటైనా కమిటీ ప్రతి శాఖ కి సంబంధించి పరిశీలించిన ప్రజా వాణి ధరఖాస్తులు యాదృచ్ఛికంగా కొన్ని ధరఖాస్తులు మరల పరిశీలించి దరఖాస్తులను పరిష్కరించటంలో నాణ్యత పాటిస్తున్నారా లేదా అని పరిశీలిసస్తామని అర్జీలు పరిష్కరించటంలో ఏమైనా తప్పులు దొర్లితే చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. జిల్లా అధికారులు తమ శాఖ పరిధిలో ఉన్న లోకా యుక్త, మానవ హక్కుల కమిషన్, ఎస్ సి, ఎస్ టి కమిషన్, స్థానిక కోర్ట్ కేసు లకి సంబంధించి కౌంటర్ ఫైల్, కేసు క్లోజ్, కోర్ట్ ఆర్డర్ అమలు లాంటివి తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. జిల్లా అధికారులు తమ పరిధిలోని సిబ్బంది కి పరిపాలన కి సంబంధించి పలు సూచనలు చేస్తూ పనులు త్వరగా అయ్యేలా చూడాలని పేర్కొన్నారు.ప్రజావాణి దరఖాస్తులలో భూ సమస్యల పై 62, ఎంపిడిఓ లకి 26,మున్సిపల్ కమిషనర్లకి 5, డి పి ఓ 4, డి ఐ ఓ 4 ఇతర శాఖలకు సంబందించినవి 22 మొత్తం 123 మొత్తం ధరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు సంబందిత అధికారులకి పంపించటం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు, డి పి ఓ యాదగిరి, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి,డి ఈ ఓ అశోక్, సి పి ఓ కిషన్, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్, శ్రీనివాస నాయక్, జగదీశ్వర్ రెడ్డి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మరక్షణ... ఆత్మవిశ్వాసానికి కరాటే దోహదం

- మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు



**మిర్యాలగూడ జూన్ 30 (మనం న్యూస్):** ఆత్మరక్షణకు... ఆత్మవిశ్వాసం పెంపొందడానికి కరాటే ప్రతి ఒక్కరికి ఎంతగానో దోహదపడుతుందని మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు అన్నారు. జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ కరాటే మాస్టర్ బంటు రామారావు వద్ద కరాటే లో శిక్షణ పొందుతూ బెల్టు గ్రేడింగ్ టెస్టులో అర్హత సాధించిన విద్యార్థులకు సోమవారం పట్టణంలోని తన కార్యాలయంలో డీఎస్పీ రాజశేఖర్ రాజు, తన చేతుల మీదుగా బెల్టులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలి అన్నారు. నేటి సమాజంలో ముఖ్యంగా విద్యార్థినిలు ఆత్మ రక్షణ కొరకు కరాటే నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులు చదువుతోపాటు కరాటే లోను శిక్షణ ఇప్పించాలన్నారు. సీనియర్ కరాటే మాస్టర్ బంటు రామారావు 30 సంవత్సరాలుగా పదివేల మందికి పైగా విద్యార్థులకు కరాటే లో శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. అనంతరం బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో అర్హత సాధించిన విద్యార్థులు జాల సైదులు, రాకేష్ రెడ్డి లకు బ్లాక్ బెల్ట్, నాగార్జున, హేమంత్ లకు బ్రౌన్ బెల్ట్ లు, పి. అభిరామ్ కు గ్రీన్ బెల్టు, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.




## పోచంపల్లి టై అండ్ డై ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

**భూదాన్ పోచంపల్లి జూన్ 30 (మనం న్యూస్):** టిపిఎస్ మహిళా విభాగం మరియు పోచంపల్లి అసోసియేషన్ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్ వారిచే మెగా హెల్త్ క్యాంప్ సోమవారం పోచంపల్లిలో నిర్వహించారు.ఈ సందర్భంగా మానవ శరీరంలోని అన్ని విభాగాలకు చెందినటువంటి స్పెషలిస్టుల చేత టెస్టులు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీత శ్రీరాములు శ్రేష్టి,గుంటక రూప,భారత లవ కుమార్, పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్,ఏబీపీఎస్ సెక్రటరీ ఇన్ జనరల్ జగన్నాథం,తెలంగాణ ప్రాంత పద్మశాలి జనరల్ సెక్రటరీ మాచర్ల రామచంద్రం, వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ బర్రింకల మధుసూదన్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుర్రం శ్రవణ్,అంకం మురళి,భోగ భానుమతి విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన టెక్నాలజీతో దంత వైద్యశాల ఏర్పాటు చేయడం అభినందినియం



- కార్పొరేషన్ చైర్మన్ కలవ సుజాత గుప్తా

**నల్గొండ, జూన్ 30 ( మనం న్యూస్):** నూతన టెక్నాలజీతో అద్విక్ దంత వైద్యశాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కలవ సుజాత గుప్త అన్నారు. దంత వైద్యులు డాక్టర్ యామ అజయ్ కుమార్, డాక్టర్ యామ వైష్ణవి ల తో కలిసిజిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో ఏర్పాటు చేసిన నూతన వైద్యశాలను సోమవారం ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో కొత్త టెక్నాలజీతో డెంటల్ హాస్పిటల్ ను ఏర్పాటు చేయడం హర్షనీయమని అన్నారు.నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా నల్గొండ పట్టణానికి వచ్చి దంతా చికిత్సలు చేయించుకోవాలని అన్నారు.హాస్పిటల్ ను అల్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేయడం హర్షణీయమని అన్నారు. మూడు రోజుల్లోనే పిక్కుడు దంతాలను అమర్చి టెక్నాలజీ అద్విక్ డెంటల్ క్లినిక్ లో ఉందన్నారు.అనంతరం ఆమెను హాస్పిటల్ యాజమాన్యం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ యమా కవిత దయాకర్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూపా, యమా మురళి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు సూరెడ్డి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## చెరువు శిఖం భూములకు హద్దులు ఏర్పాటు చేయాలి

**మహబూబాబాద్/గార్ల, జూన్ 30(మనం న్యూస్):** ఆక్రమణకు గురైన గార్ల పెద్ద చెరువు శిఖం భూములను సర్వే చేపట్టి హద్దులు ఏర్పాటు చేయాలని సిపిఎం, న్యూడెమోక్రసి,బిఆర్ ఎస్,టిడిపి పార్టీల అద్యక్ష కార్యదర్శులు సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. సిపిఎం, న్యూడెమోక్రసి,బిఆర్ఎస్, టిడిపి పార్టీల అధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్, ఆదనపు కలెక్టర్ వీర బ్రహ్మచారి లకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో అయా పార్టీల నాయకులు కందునూరి శ్రీనివాస్,అలవాల సత్యవతి, గంగావత్ లక్ష్మణ్ నాయక్,గుగులోత్ సక్రు,కత్తి సత్యం గౌడ్,సంగు నాగరాజు తదితరులున్నారు.



## రైతు నేస్తాలుగా డ్రోన్లు సాంకేతిక పరిజ్ఞానంతో అధిక దిగుబడులు పొందే అవకాశం




- డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు
- అగ్రి డ్రోన్ లపై రైతులకు అవగాహన కార్యక్రమం

**తుంగతుర్తి, జూన్ 30 (మనం న్యూస్):** తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతంగానికి సాగునీరు విద్యుత్ వనరులు అందించడంతో రాష్ట్రంలో విప్లవాత్మక మార్పు సంభవించిందని సాంకేతిక పరిజ్ఞానంతో అధిక దిగుబడులు పొందే అవకాశం ఉందని రైతు నేస్తాలుగా డ్రోన్లు ఉపయోగపడుతున్నాయని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. గగన్ డ్రోన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో రైతులకు అగ్రి డ్రోన్ లపై అవగాహన సదస్సు నిర్వహించి వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలతో మరింత ఆర్థిక లాభాలను పొందుటకు డ్రోన్స్ ద్వారా చేసే పనులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గుడిపాటి సైదులు మాట్లాడుతూ డ్రోన్ వ్యవసాయ రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రోడ్డు ద్వారా పంటల పర్యవేక్షణ స్ప్రేయింగ్ నేల విశ్లేషణ మరియు దిగుబడి అంచనా వంటివి సులభతరం అవుతాయని దీనివల్ల సమయం శ్రమ మరియు ఖర్చులు అవుతాయన్నారు పంటల పర్యవేక్షించడం తక్కువ ఖర్చులు మెరుగైన దిగుబడి పర్యావరణ పరిరక్షణ సరైన వ్యవసాయ పద్ధతులను కు ఇది ఉపయోగపడుతుందన్నారు.రైతులు పురుగు మందులను పిచికారీ చేయడానికి డ్రోన్ లను ఉపయోగించడం వల్ల రసాయనాలు పంటలపై ఏక రీతిగా ప్రయోగించ బడతాయన్నరు.ఇది ఉపయోగించిన రసాయనాల మొత్తాన్ని తగ్గించడంలో కూడా సహాయపడుతుంద న్నారు.డ్రోన్ లు తక్కువ వ్యవధిలో పెద్ద ప్రాంతాన్ని కవర్ చేయగలవని, తద్వారా మాన్యువల్ స్ప్రేయింగ్కు అవసరమైన శ్రమ మరియు సమయాన్ని తగ్గిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు గుడిపాటి నరసయ్య, సొసైటీ డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**ఆత్మకూరు(ఎం), జూన్ 30 (మనం న్యూస్):** కూరెళ్ళ గ్రామం నుండి పిఏసిఎస్ డైరెక్టర్ నార్కట్పల్లి మల్లమ్మ మరియు వారి కుటుంబ సభ్యులు గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షులు భాష బోయిన ఉప్పలయ్య, జనరల్ సెక్రెటరీ పంజాల వెంకటేష్, డైరెక్టర్లు రామచంద్రు, పుట్ట నిర్మల, శ్రీరాములు, ఎండి మైబూబ్, వనం యాదయ్య, గ్రామశాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్, జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ పాలకవర్గ వార్షికోత్సవం

- పాల్గొన్నడిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



**నల్గొండ జూన్ 30 ( మనం ప్రతినిధి ):** పాలకవర్గ వార్షికోత్సవం కార్యక్రమాన్ని సోమవారం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో బ్యాంక్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సంవత్సర కాలంలో బ్యాంక్ వ్యాపారము గతంలో ఎన్నడు లేని విధంగా ఒక సంవత్సరంలో రూ.598. 16 కోట్లకు పెంచుకోవడంతో పాటు బ్యాంకు మొత్తం వ్యాపారం రూ.2940.29 కోట్లు చేరుకోవడం జరిగిందన్నారు. ఈ పాలకవర్గం ఏర్పాటు జరిగిన వెంటనే క్రాప్ లోన్ గరిష్ట పరిమితి లక్ష రూపాయల నుండి లక్ష యాభై వేలు పెంచుకోవడం జరిగిందని పేర్కొన్నారు.లోన్ల విషయంలో పాత పుస్తకాలు అవసరం లేకుండా నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ పాలకవర్గం క్రాప్ లోన్ బడ్జెట్ 100 కోట్లకు పైగా తీసుకురావడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా నూతన పథకాలు ఎన్.ఎల్.ఎం, గ్రామీణ ప్రాంతాలలో గహ రుణాలు, సొసైటీలకు గోడౌన్ నిర్మాణాల కోసం వరల్ లార్జ్ గ్రైన్ స్టోరేజ్ ప్రాజెక్టు ఇతర పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు. ఇలా ఎన్నో అభివద్ధి కార్యక్రమాలకు ఈ పాలకవర్గం నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని వివరించారు.అభివద్ధికి సహకరించిన పాలకవర్గాన్ని బ్యాంకు సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పాశం సంపత్ రెడ్డి, కొండా సైదయ్య,విరిగినేని అంజయ్య, గుడిపాటి సైదయ్య,ధనావత్ జయరాం, బంటు శ్రీనివాస్, కోడి సుష్మ , కొమ్ము కరుణ, కె. వీరస్వామి, బ్యాంకు సీఈఓ శంకర్ రావు, బ్యాంకు జిఎం.నర్మదా, బ్యాంకు డీజీఎం లు, బ్యాంక్ ఎజిఎం లు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ను డైరెక్టర్లు సిబ్బంది ఘనంగా సన్మానించారు.

## సహకార సొసైటీకి వందనపు వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివి

- డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, టీపీసీసీ సభ్యులు గుడిపాటి నర్సయ్య



**తుంగతుర్తి, జూన్ 30,( మనం న్యూస్):** తుంగతుర్తి సహకార సొసైటీకి వందనపు వెంకటేశ్వర్లు చేసిన సేవలు మరువలేనివని సహకార సొసైటీ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, టీపీసీసీ సభ్యులు గుడిపాటి నరసయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సహకార సొసైటీ ఆవరణలో 42 సంవత్సరాలు సేవలందించి పదవి విరమణ పొందిన వందనపు వెంకటేశ్వర్లు, సొసైటీ కార్యవర్గం, బంధుమిత్రులు, ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు, స్థానికులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార సొసైటీలో క్లర్కుగా, కార్యదర్శిగా పనిచేసి అనంతరం సీఈవోగా 42 సంవత్సరాలు ఒకే దగ్గర అమూల్యమైన పనులు నిర్వర్తిస్తూ జిల్లా ఉత్తమ సీఈఓ అవార్డును పొందినట్లు పేర్కొన్నారు. సొసైటీలో రైతుల పట్ల క్రమశిక్షణ కలిగి ఉండి రుణాలు మంజూరు చేయడంలోనూ రుణమాఫీ విషయములోనూ రుణాల రికవరీ లోను అమూల్యమైన పాత్రులు పోషించినట్లు వారు తెలుపుతూ సొసైటీని తన ఇల్లు గా భావించి రాత్రి పది గంటల వరకు కూడా పనిచేసిన రోజులు ఉన్నట్లు గుర్తు చేశారు. పదవి విరమణ పొందిన వెంకటేశ్వర్లకు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలిగి ఉండి అతని సేవలు సమాజసేవలో రాణించాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సొసైటీ జిల్లా అధికారి, సొసైటీ వైస్ చైర్మన్ మోడం శ్రీలత ,సొసైటీ డైరెక్టర్లు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, ఫుల్ గుజ్జు యాకయ్య యాదగిరి, మజీద్, తిరుమల ప్రగడ కిషన్ రావు ,పెండెం రామమూర్తి ,ముత్యాల వెంకన్న ముత్యాల మల్లయ్య ,సంకినేని గోపాలరావు, పోలవరపు సంతోష్ ,బండారు దయాకర్ ,ఓరుగంటి శ్రీనివాస్ తల్లాడ కేదారి ఓరుగంటి అశోక్ బంధుమిత్రులు రైతులు పాల్గొన్నారు.

## పోలీస్ ఉద్యోగం ప్రజలకు సేవ చేయడమే

జిల్లా ఎస్పీ నరసింహ




**సూర్యాపేట, జూన్ 30 (మనం ప్రతినిధి):** సూర్యాపేట జిల్లా పోలీసు స్పెషల్ బ్రాంచ్ నందు పని చేస్తున్న ఎస్ఐ ఖాజా మొయినుద్దీన్ ఆర్మడ్ రిజర్వ్ నందు పని చేస్తున్న ఏ ఆర్ ఎస్ ఐ. వెంకటనారాయణ సోమవారం ఉద్యోగవిరమణ పొందినారు. ఈ సందర్భంగా ఉద్యోగవిరణ పొందుతున్న ఇరువురి అధికారులను వారి కుటుంబ సభ్యుల, స్నేహితుల సమక్షంలో జిల్లా పోలీస్ కార్యలయంలో ఎస్పి కె.నరసింహ ఘనంగా సన్మానించారు, ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పోలీసు డిపార్ట్మెంట్ నందు సుదీర్ఘకాలం సేవలు అందించడం గొప్పవిషయం అని, అభినందనీయం అని వారి సేవలను అభినందించారు, క్లిష్టమైన పోలీసు ఉద్యోగ విధుల నిర్వహణలో గృహిణిగా భర్తకు సహాయ సహకారాలు అందించడంలో భార్య సేవలు విలువైనవి అన్నారు. ఇంటిని, పిల్లలను ప్రయోజకులను చేయడంలో బార్య పాత్ర కీలమైనది అన్నారు. ఇరువురు కూడా కానిస్టేబుల్ గా ఉద్యోగంలో చేరి ఖిఐ స్థాయి పొందారు, జీవిత ప్రయాణంలో సంపూర్ణ సంతోషకరమైన ఉన్నత కుటుంబాన్ని ఏర్పాటు చేసుకున్నారు అని కొనియాడారు. పిల్లలు ప్రతి ఒక్కరూ తల్లిదండ్రుల కలను సాకారం చేయాలి, వారికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ ఉద్యోవిరమణ అనంతరము వారి కుటుంబ సభ్యుల అందరితో సుఖ సంతోషలతో గడపాలని అని, ప్రజా సేవలో పాల్గొనాలని కోరుకుంటున్నాము అని తెలిపినారు. రిటైర్మెంట్ అనేది వయస్సు కే కానీ మనసుకు కాదు నచ్చిన పనిలో కృషి చేయాలని అన్నారు.అధికారులు, తోటి ఉద్యోగులు, స్నేహితులు బంధువులు మాట్లాడుతూ విధులలో అంకితభావంతో, బాధ్యతతో పని చేసేవారనీ, కష్టపడే తత్వం కలవారని, అధికారులకు, క్రిందిస్థాయి సిబ్బందితో కలుపుకుని పోయేవారు అని తెలిపినారు.. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులు మాట్లాడుతూ తోటి ఉద్యోగుల, ఉన్నతాధికారుల సహకారంతో, కుటుంబ సభ్యులు, స్నేహితుల సహకారంతో విలువైన పోలీస్ సేవలను అందించానని బావోద్యోగానికి గురైయ్యారు.ఈ కార్యక్రమంలో ఏఆర్. అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, ఏ ఆర్ డి ఎస్ పి. నరసింహ చారి, ఏవో.మంజు భార్గవి, సిసిఎస్. ఇన్స్పెక్టర్ శివ కుమార్, డిసిఆర్బి. ఇన్స్పెక్టర్ హరిబాబు, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, కుటుంభం సభ్యులు పాల్గొన్నారు.

# డిస్ట్రిక్ లెవెల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సమావేశం

**జగిత్యాల జూన్ 30 ( మనం ప్రతినిధి):** షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత , అధ్యక్షతన సోమవారం డిస్ట్రిక్ లెవెల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను జాప్యం చేయకుండా త్వరగా పరిష్కరించాలని అన్నారు. బాధితులకు సత్వర న్యాయం చేయాలని ముఖ్యంగా జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ కేసు నమోదు వివరాలు, ఆయా కేసుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు వివిధ స్థాయిలో పెండింగ్లో ఉన్నాయని వాటి పరిష్కారానికి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని చూసించారు . అట్రాసిటీ




బాధితులకు నిధులు మంజూరు చేస్తున్నాము . కానీ అదే స్థాయిలో కేసులు పెరుగుతున్నాయి కేసులు పెరగకుండా అవగాహన సదస్సును నిర్వహించినచో కొంతవరకు కేసులు పెరగకుండా కట్టడి చేయవచ్చు అని తెలియజేశారు. పెండింగ్లో ఉన్న అట్రాసిటీ బాధిత కుటుంబాలకు మంజూరు చేయవలసిన 200 కోట్లు నిధులను మంజూరు చేయాలని ప్రభుత్వం లేఖ రాయడం జరిగిందని అన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన భూములను వేరే ఇతర కులాలకు చెందిన వారు కబ్జా చేయకుండా చూడాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితంగా పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లలో ప్రవేశం కొరకు ఎస్సీ ఎస్టీలు పడుతున్న ఇబ్బందులను నా దృష్టికి వచ్చాయని ఈ విషయమై సంబంధిత మంత్రి అట్లూరి లక్ష్మణ్ తో మాట్లాడడం జరిగిందని సంబంధిత సమస్యలను 4,5 రోజులలో పరిష్కరించబడతాయని తెలిపారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నచో నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా బాధ్యతాయుతంగా పరిష్కరిస్తానని అన్నారు. ఎస్సీ ఎస్టీలను అందరూ సమభావంతో చూడాలని కోరారు.

ఈ సమావేశంలో జగిత్యాల కోరుట్ల మెట్పల్లి ఆర్డీవోలు జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి రాజ్ కుమార్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాములు, డి ఎం హెచ్వో జగిత్యాల,ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్, ఎస్సీ ఎస్టీ అస్ట్రాసిటీ కమిటీ సభ్యులు వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి



- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**ములుగు జూన్ 30 మనం ప్రతినిధిః** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు, సి. హెచ్. మహేందర్ జి, సంపత్ రావు లు పాల్గొని ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిష్కరించాలని, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 85 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 39, గృహ నిర్మాణ శాఖకు 16, ఉపాధి కల్పనకు 03, పెన్షన్ 06, ఇతర శాఖలకు సంబంధించినవి 21 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి, వాటిని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదని, పరిష్కరించుటకు వీలుకాని సమస్యలను ఎందుకు పరిష్కరించబడవో దరఖాస్తు దారునికి వివరించే ప్రయత్నం చేయాలని, ప్రజావాణి దరఖాస్తుల పరిష్కరించిన వివరాలు దరఖాస్తుదారుడి మొబైల్ కి సమాచారం అందించేలా చూడాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, ఎంపిఓలు, పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయికి అర్హత సాధించిన తనుశ్రీ



**పరకాల,జూన్ 30 మనం న్యూస్:** నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని గూడూరు తనుశ్రీ రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు జరగనున్న ఎంపికకు హనుమకొండ జిల్లా స్థాయి నుండి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ తెలిపారు. వచ్చే నెల రెండవ తారీకు హైదరాబాదులోని హకీంపేట్ పాఠశాలలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాల ఎంపికకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన గూడూరు తనుశ్రీ నీ మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మరియు ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచ రాజు కుమార్, మేకల సత్యపాల్ అభినందించారు.

# ఉద్యోగికి పదవి విరమణ సహజం

- జిల్లా ఎస్పీ డా. శబరిస్

**ములుగు, జూన్ 30 (మనం ప్రతినిధి):** ఉద్యోగికి పదవీ విరమణ సహజమని తాము చేసిన సేవలతో ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ పి అన్నారు.పోలీస్ డిపార్ట్మెంట్లో తమ సర్వీస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేసిన ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ నందు విధులు నిర్వహిస్తున్న ఆర్ఎస్ఐ ఎం.రవీందర్, ఎన్.కనకయ్య, ఏఆర్ఎస్ఐ కె.సుబ్బరాయుడు, సీసీఎస్ నందు విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ ఏ.రామకిష్టయ్య, పిసిఆర్ నందు విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ చుక్కయ్య లు జిల్లా కేంద్రంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శాలువా కప్పి, జ్ఞాపికను బహూకరించి పదవి విరమణ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడారు పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సేవలందించి సర్వీస్ పూర్తి చేసుకుని ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని తెలియజేశారు. పోలీస్ విభాగంలో సుధీర్ఘ కాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవలను మరువవమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను




సంప్రదించ వచ్చని అన్నారు .పోలీసు రిటైర్ మెంట్ కేవలం వారి వృత్తికే, కాని వారి వ్యక్తిత్వానికి కాదు అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా,పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ములుగు డి.ఎస్.పి రవీందర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ శంకర్, ఆర్ఐ లు స్వామి, సంతోష్, తిరుపతి, పదవి విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు, తోటి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

**మరిపెడ, జూన్ 30 (మనం న్యూస్):** మరిపెడ మున్సిపాలిటీ ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మరిపెడ మున్సిపాలిటీ కమిషనర్ రామడుగు. విజయానంద్ అన్నారు. సోమవారం మరిపెడ మున్సిపాలిటీ కార్యాలయంలో వారు మాట్లాడారు. ప్రజలు సకాలంలో ఇంటి ,నల్ల ,వృత్తి వ్యాపార లైసెన్స్ ఫీజులు చెల్లించి, అభివృద్ధికి సహకరించాలన్నారు. మున్సిపాలిటీ అధికారుల అనుమతి లేనిది నూతన గృహాలను నిర్మించుకోరాదన్నారు. ఎవరైనా అక్రమంగా నల్లాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే శాఖ పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తడి చెత్తను తడి బుట్టలో, పొడి చెత్తను పొడి బుట్టలో బండ్లు వచ్చినపుడు వేసి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా



మున్సిపాలిటీకి సహకరించాలని కోరారు. వారి వెంట మున్సిపాలిటీ హెల్త్ సూపర్వైజర్ వీరన్న, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మేదరి మహేంద్ర సంఘం రాష్ట్ర స్థాయి సమావేశానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



**వర్ధన్నపేట, జూన్ 30, మనం ప్రతినిధిః** తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం అనుబంధ సంఘాల ప్రమాణ స్వీకారం జులై 6, 2025.జరుగనుంది ఈ సమావేశానికి వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు ను జులై 6/2025 రోజున హనుమకొండలో నిర్వహించే తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం రాష్ట్రస్థాయి సమావేశానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల అధ్యక్షులు ,జిల్లా ప్రధాన కార్యదర్శి దీకొండ ఉపేందర్, మండల ప్రధాన కార్యదర్శి బొమ్మిడి సోమయ్య, ప్రతాపగిరి గోవర్ధన్ ప్రతాపగిరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.




# గత ప్రభుత్వంలో ఇచ్చిన ఇండ్ల పట్టాలకు స్థలం కేటాయించాలి

- జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేత

**ములుగు జూన్ 30 మనం ప్రతినిధిః** ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాటాపూర్ గ్రామంలో గత రెండు సంవత్సరాల క్రితం 2023 సంవత్సరంలో ఒక్కొక్కరికి 75 గజాలు ఇంటి స్థలాన్ని 108 మంది లబ్ధిదారులకు అందజేశారని వాటిని ఎవరికి వారికి అందిస్తే వారు గుడిసెలు వేసుకుంటారని మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఇంటి పట్టాలు ఇచ్చిన లబ్ధిదారులతో కలిసి ములుగు జిల్లా కలెక్టర్ కు పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఒక్కొక్కరికి 75 గజాల చొప్పున 108 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు అందించారని ఇప్పుడు అధికారులు ప్రభుత్వం దాన్ని తాత్కారం చేస్తున్నారని మండిపడ్డారు. అప్పుడు ఇంటి స్థలాలు ఇవ్వడంతో లబ్ధిదారులు ఎంతో సంతోషించారని అయితే అధికారులు తిరిగి ఆ స్థలాలను ఎందుకు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు, అదేవిధంగా మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందు నాయక్ మాట్లాడుతూ లబ్ధిదారులు అనేకసార్లు ఎమ్మార్వో, కలెక్టర్ కలిసినా కూడా వాళ్ల సమస్యలు విన్నవించిన కూడా పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో దిడ్డి మోహన్ రావు, మాజీ సర్పంచ్ పూలూరి గౌరమ్మ, మాజీ ఎంపిటిసి ధనక నరసింహారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు రంగు సత్యం, సాయిరి లక్ష్మీ నరసయ్య, వహీద్, లంజబెల్లి రాంబాబు, వెంకటేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాపిరెడ్డి పదవీ విరమణ



**డిండి, జూన్ 30(మనం న్యూస్)ః** డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ గా పనిచేస్తున్న పాపిరెడ్డి పదవీ విరమణ మహోత్సవం సోమవారం పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఇంచార్జ్ హెచ్ఎం తిరుపతయ్య అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి గోపియా నాయక్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని, విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా సేవలందించిన వారు చిరకాలం గుర్తుండిపోతారని అన్నారు. గత 36 సంవత్సరాల నుండి పవిత్ర ఉపాధ్యాయ వృత్తిలో వివిధ పాఠశాలల్లో పని చేస్తూ, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పాపిరెడ్డి సేవలు అనధికాలంలోనే ప్రశంసలందుతున్నాయి. మండల స్థాయి విద్యావ్యవస్థలో మాకందరికి తలమానికగా పనిచేసే మార్గదర్శిగా వ్యవహరించారని ఈ సందర్భంగా ఎంఈఓ గుర్తు చేశారు. గవర్నమెంట్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పాపిరెడ్డి సేవ లు ఆదర్శనీయమని పాఠశాల అభివృద్ధికి తీవ్ర కృషి సలిపారని గుర్తు చేశారు. పాఠశాల పక్షాన పాపిరెడ్డికి సన్మాన పత్రం సమర్పించే ఘనంగా సన్మానించారు. ఇన్చార్జి హెడ్మాస్టర్ తిరుపతయ్య మాట్లాడుతూ పాపిరెడ్డి నాయకత్వంలో మేము టీం స్పిరిట్ తో పనిచే సి ఉత్తమ ఫలితాలు సాధించామని తెలిపారు. . పాఠశాల మౌలిక సదుపాయాల కల్పనలో పాపిరెడ్డి పాత్ర ప్రశంసనీయమని పలువురు వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయు లు, రిటైర్డ్ టీచర్లు, పాపిరెడ్డి బంధుమిత్రులు, అధిక సంఖ్యలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమ ంలో నారాయణరెడ్డి, నరసింహ, కర్ణ రెడ్డి , గోవర్ధన్, ముత్యాల శేఖర్ రెడ్డి, బ్రహ్మాచారి, వి శేఖర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, గొడుగు శ్రీనివాస్, పవన్, పెంటా వతి, పురుషోత్తం రెడ్డి ,శివప్రసాద్ రెడ్డి ,శంకరయ్య దుబ్బ రాకేష్ రెడ్డి, బచ్చిరెడ్డి, బీరం శ్రీనివాస్ రెడ్డి, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పాపిరెడ్డి రజిత దంపతులను ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీత పాపిరెడ్డి మాట్లాడుతూ నా ఆహ్వానాన్ని మన్నించి పదవీ విరమణ సభకు హాజరై నాకు శుభాకాంక్షలు తెలిపి, సన్మానించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.

# బెస్ట్ అవైలబుల్ బకాయి నిధులను విడుదల చేయాలి

- పీడిఎస్యు ఆధ్వర్యంలో ధర్నా




**ఖమ్మం, జూన్ 30(మనం న్యూస్)ః** బెస్ట్ అవైలబుల్ బకాయి నిధులను తక్షణమే విడుదల చేయాలని పిడిఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ , బెస్ట్ అవైలబుల్ పేరెంట్స్ గురు స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న బెస్ట్ అవైలబుల్ 200 కోట్ల బకాయి నిధులను వెంటనే విడుదల చేయాలని కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి.వెంకటేష్ , గురుస్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 237 ప్రైవేట్ పాఠశాలల్లో బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా ఎస్సీ ఎస్టీ 25 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో 18 వేల మంది ఎస్సీ క్యాటగిరీ, 7వేల మంది ఎస్టీ క్యాటగిరీ విద్యార్థులున్నారని అన్నారు. గత 30 సంవత్సరాల క్రితం పథకాన్ని ప్రారంభించగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని నీరుగార్చే కుట్రలు పాల్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్ల నుంచి రూ.200 కోట్ల నిధులు విడుదల చేయాల్సి ఉండగా ఇప్పటికీ ఆ నిధుల జాడే లేదని అన్నారు. వెంటనే ప్రభుత్వం నిధులను విడుదల చేయాలని, లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు ప్రసాద్, స్టాలిన్ ,అశోక్ , గోపి బెస్ట్ అవైలబులు విద్యార్థి తల్లిదండ్రులు బాలు ,సతీష్ ,నాని ,సునీల్ ,నవీన్ ,ప్రవీణ్, నాగరాజు ,వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగికి పదవి విరమణ సహజం



- మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సాంబారి సమ్మా రావు

**రేగొండ,30 జూన్ ( మనం న్యూస్)ః** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని విధినిర్వహణలో వారి సేవలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా పేరు పొందారని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సాంబారి సమ్మా రావు అన్నారు. మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ సంక్షేమ శాఖ అధికారిగా సేవలందించిన చింతపట్ల అమృత రావు ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమం సోమవారం నిర్వహించగా ఆయన పాల్గొని ఉద్యోగిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లతో మహిళలు ఆర్థిక పురోగతిని సాధించాలి

- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హనుమకొండప్రతినిధి, జూన్ 30 (మనం న్యూస్)ః** ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లతో మహిళలు ఆర్థిక పురోగతి సాధించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. స్వయం సహాయక సంఘానికి చెందిన మహిళల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ విజయవంతంగా ఏడాది ని పూర్తి చేసుకోవడం అభినందనీయమని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని మహిళా శక్తి క్యాంటీన్ ను సందర్శించారు. సందర్భంగా మాట్లాడారు మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రుల సమక్షంలో గతేడాది జూన్ 29వ తేదీన ప్రారంభించారు. ప్రారంభోత్సవం నుండి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ మహిళా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఇతర అధికారులతో కలిసి క్యాంటీన్ ను సందర్శించి అక్కడ ఉన్న వసతులను పరిశీలించారు. నిర్వాహకులు నికితాంజలి బృందంతో కలెక్టర్ సంభాషించారు. క్యాంటీన్ నిర్వహణ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా మహిళలు మరింత ఆర్థిక పురోగతిని సాధించాలన్నారు. ఇదేవిధంగా మహిళలు విజయవంతంగా క్యాంటీన్ ను నిర్వహిస్తూ సమాజంలోని మరేంతో మంది మహిళలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగించిందని, తద్వారా మహిళలు పురోగతి సాధించాలన్నారు.



ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, మెప్మా కోఆర్డినేటర్ రజిత రాణి, తదితరులతోపాటు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వాహకులు పాల్గొన్నారు.



# అతడు ఒక్క సెంచరీతోనే ఆగిపోడు: సంజయ్ మంజ్రేకర్

ప్రస్తుతం భారత జట్టు ఇంగ్లాండ్‌లో పర్యటిస్తోంది. ఇందులోభాగంగా టీమ్ఇండియా ఇంగ్లండ్ జట్టుతో అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. అయితే లీడ్స్‌లోని హెడింగ్లీ వేదికగా జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్‌లో గిల్ సేన ఓటమి చవిచూసింది. అయినప్పటికీ ఆ మ్యాచ్‌లో టాప్ ఆర్డర్ మంచి ప్రదర్శన కనబర్చింది. ఇది టీమ్ఇండియాకు సానుకూలాంశం. శుభ్‌మన్‌గిల్, కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ శతకాలు బాదారు. ఇక రిషభ్ పంత్ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ సెంచరీలు సాధించాడు. పంత్ తన సూపర్ ఫామ్‌ను రెండో టెస్ట్ మ్యాచ్‌లోనూ కొనసాగిస్తాడని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ ఆశాభావం వ్యక్తంచేశాడు. అలాగే కేఎల్ రాహుల్ కూడా రాణిస్తాడని వివరించాడు. 'రిషభ్ పంత్ ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. అతడు దాన్ని రెండో టెస్ట్ మ్యాచ్‌లోనూ కొనసాగిస్తాడు. ఒక టెస్ట్ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ సెంచరీలు సాధించడం అంటే మామూలు విషయం కాదు. రిషభ్ పంత్ పరుగుల దాహంతో ఉన్నాడు. అతడు కచ్చితంగా మరిన్ని రన్స్ సాధిస్తాడు. అలాగే కేఎల్ రాహుల్ మొదటి టెస్ట్‌లో సెంచరీ చేశాడు. అతడు ఈ ఒక్క శతకంతోనే ఆగిపోడు. మరిన్ని అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడతాడు' అని సంజయ్ మంజ్రేకర్ విశ్లేషించాడు.



# భారత స్పిన్నర్ డ్రీమ్ టీమ్.. కోహ్లీ, రోహిత్‌కు దక్కని చోటు

ఈ ఏడాది జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీని టీమ్ఇండియా కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. భారత్ ఈ ట్రోఫీ నెగ్గడంలో మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి కీలకపాత్ర పోషించాడు. మూడు మ్యాచ్‌లు ఆడి 9 వికెట్లు పడగొట్టాడు. ఆగస్టులో బంగ్లాదేశ్‌తో జరగనున్న వన్డే, టీ20 సిరీస్‌లపై దృష్టిసారించిన వరుణ్.. తాజాగా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌తో యూట్యూబ్ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఇందులో పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. టీ20 ఫార్మాట్‌లో ఆల్‌టైమ్ ప్లేయింగ్ ఎలెవన్‌ను ఎంచుకోమని చక్రవర్తిని అశ్విన్ కోరాడు. కానీ, ఇప్పటివరకు ఎవరితోనైతే కలిసి ఆడావో వారిలో నుంచే టీమ్ ఎంపిక ఉండాలని చక్రవర్తికి అశ్విన్ షరతు పెట్టాడు. భారత్ నుంచి వరుణ్ ముగ్గురు ఆటగాళ్లను ఎంచుకోగా అందులో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేరు. ఆసక్తికర విషయం ఏంటంటే వరుణ్ చక్రవర్తి 2021 టీ20 ప్రపంచకప్ సమయంలో కోహ్లీ సారథ్యంలోనే పొట్టి ఫార్మాట్‌లోకి అరంగేట్రం చేశాడు. ఈ ఏడాది ఆరంభంలో రోహిత్ శర్మ కెప్టెన్సీలో వన్డేల్లోకి ఎంట్రీ ఇచ్చి ఛాంపియన్స్ ట్రోఫీలోనూ ఆడాడు. గ్రూప్ దశలో కివీస్‌తో జరిగిన మ్యాచ్‌లో (5/42) అదరగొట్టాడు. చక్రవర్తి తన డ్రీమ్ టీమ్‌లో ఇంగ్లాండ్ బ్యాటర్ జోస్ బట్లర్, ఆసీస్ ప్లేయర్ ట్రావిస్ హెడ్‌ను ఓపెనర్లుగా ఎంచుకున్నాడు. భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను మూడో స్థానంలో, విండీస్ హిట్టర్ నికోలస్ పూరన్‌ను నాలుగో స్థానంలో తీసుకున్నాడు.

# ద్రవిడ్, సెహ్వాగ్ రికార్డ్‌పై యశస్వి జైస్వాల్ కన్ను

యశస్వి జైస్వాల్ టెస్ట్ క్రికెట్‌లో ఓ మైలురాయికి అడుగు దూరంలోనే ఉన్నాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో టీమ్ఇండియా తరఫున అత్యంత వేగంగా 2000 పరుగులు సాధించిన బ్యాటర్‌గా నిలిచే అవకాశానికి చేరువగా వచ్చాడు. ప్రస్తుతం ఆ రికార్డు సంయుక్తంగా.. రాహుల్ ద్రవిడ్, వీరేంద్ర సెహ్వాగ్ పేరిట ఉంది. వీరిద్దరూ ఈ ఫీట్‌ను 40 ఇన్నింగ్స్‌ల్లో సాధించారు. మొదట ద్రవిడ్ 1999లో న్యూజిలాండ్‌పై, వీరేంద్ర సెహ్వాగ్ 2004లో ఆస్ట్రేలియాపై ఈ రికార్డును సొంతం చేసుకున్నారు. యశస్వి జైస్వాల్ 2023 జులైలో వెస్టిండీస్‌తో తన టెస్ట్ అరంగేట్రం చేశాడు. అతడు ఇప్పటి వరకు 38 ఇన్నింగ్స్‌ల్లో 52.86 యావరేజ్‌తో 1903 పరుగులు చేశాడు. జులై 2 నుంచి బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఇంగ్లాండ్‌తో టీమ్ఇండియాకు జరగనున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో జైస్వాల్ మరో 97 పరుగులు సాధిస్తే.. ద్రవిడ్, సెహ్వాగ్ రికార్డ్‌ను అధిగమించే అవకాశం ఉంది. లీడ్స్‌లో హెడింగ్లీ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 159 బంతుల్లో 101 పరుగులు చేశాడు. ఇందులో 16 ఫోర్లు, 6 సిక్స్‌లు ఉన్నాయి. అయితే రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం విఫలమయ్యాడు. 11 బంతుల్లో కేవలం 4 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ బాట పట్టాడు.



దక్షిణాది, ఉత్తరాది చిత్రాల్లో నటిస్తూ వరుస విజయాలతో స్టార్ హీరోయిన్‌గా రాణిస్తున్నారు నటి రష్మిక . 'కుబేర'తో ఈ ఏడాదిలో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న ఆమె తాజాగా 'వి ద ఉమెన్' కార్యక్రమంలో పాల్గొన్నారు. కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. స్మోకింగ్‌ను తాను ఏమాత్రం ప్రోత్సహించనని స్పష్టం చేశారు. ప్రాజెక్ట్‌ల ఎంపిక విషయంలోనూ తనకంటూ కొన్ని రూల్స్ ఉన్నాయని చెప్పారు.

# సినిమా అయినా వదులుకుంటా కానీ ఆ పనిమాత్రం చేయను: రష్మిక

**ధనుష్‌తో మనస్పర్థలంటూ ప్రచారం.. స్పందించిన ప్రముఖ దర్శకుడు**

''వ్యక్తిగతంగా ధూమపానాన్ని ఏమాత్రం ప్రోత్సహించను. అలాంటి సన్నివేశాల్లో నటించడానికి కూడా ఇష్టపడను. ఇది కేవలం నా వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే. పాత్రకు అనుగుణంగా అలాంటి సన్నివేశాల్లో నటించమని ఎవరైనా కోరితే.. ఆ సినిమా వదులుకోవడానికి కూడా వెనుకాడను'' అని చెప్పారు. అనంతరం 'యానిమల్'కు వచ్చిన విమర్శలపై స్పందించారు. సినిమాని తాను సినిమాగానే చూస్తానని చెప్పారు.''సినిమా చూసి ప్రభావితులవు తారనుకుంటే.. మీకు నచ్చిన సినిమాలు మాత్రమే చూడండి. విడుదలైన ప్రతి సినిమా చూడమని ఎవరూ ఎవరినీ బలవంతం చేయరు. అలా అయితే ప్రతి సినిమా సూపర్ హిట్ అవుతుంది. ప్రతి మనిషిలోనూ మరో కోణం ఉంటుంది. దానినే సందీప్ రెడ్డి వంగా స్క్రీన్ మీదకు తీసుకువచ్చారు. ప్రేక్షకులు దానిని ఎంజాయ్ చేశారు. మంచి వసూళ్లు వచ్చాయి. మేము ఒక సినిమా చేశాం. అది ప్రేక్షకులకు నచ్చుతుందా? లేదా? అనేది వారి ఇష్టం. నటీనటులుగా మేము ఆయా పాత్రలను పోషిస్తున్నాం తప్ప మా వ్యక్తిగత జీవితాలకు స్క్రీన్‌పై మీరు చూసేదానికి ఎలాంటి సంబంధం లేదు'' అని రష్మిక వివరించారు. నటీమణులు ఇండస్ట్రీలో విజయాన్ని అందుకోవడం సులభమే కావొచ్చని.. దానిని నిలబెట్టుకోవడం అంత ఈజీ కాదన్నారు.




# ఆసక్తి పెంచుతున్న అల్లరి నరేశ్ 'ఆల్కహాల్' ఫస్ట్ లుక్ పోస్టర్

టాలీవుడ్ హీరో అల్లరి నరేశ్ ప్రస్తుతం కొన్ని క్రేజీ ప్రాజెక్ట్స్ చేస్తూ బిజీగా ఉన్నాడు. ఇక నేడు(జూన్ 30) అల్లరి నరేశ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన నటిస్తున్న లేటెస్ట్ చిత్రాలకు సంబంధించి పలు అప్డేట్స్ వస్తున్నాయి. కాగా, ప్రముఖ బ్యానర్ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో అల్లరి నరేశ్ హీరోగా ఓ సినిమాలో నటిస్తున్నాడు. అల్లరి నరేశ్ కెరీర్‌లో 63వ చిత్రంగా రాబోతున్న ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్, టైటిల్‌ను తాజాగా రిలీజ్ చేశారు మేకర్స్. ఈ చిత్రానికి 'ఆల్కహాల్' అనే ఇంట్రెస్టింగ్ టైటిల్‌ను మేకర్స్ ఫిక్స్ చేశారు. ఇక ఈ సినిమాలో అల్లరి నరేశ్ సరికొత్త లుక్‌తో కనిపిస్తుండటంతో అభిమానులు ఈ సినిమాలో ఆయన పాత్ర ఎలా ఉండబోతుందా అని ఆసక్తిగా చూస్తున్నారు. ఈ చిత్రాన్ని మెహర్ తేజ్ డైరెక్ట్ చేస్తుండగా నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నారు. రుహాని శర్మ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తున్నాడు.



# ఆలస్యంగా వస్తోన్న నికితా రాయ్

అతీంద్రియ శక్తులతో పోరాడుతూ 'నికితా రాయ్'గా ప్రేక్షకుల ముందుకు రావడానికి సన్నద్ధమవుతోంది బాలీవుడ్ కథానాయిక సోనాక్షి సిన్హా. ఆమె ప్రధాన పాత్రలో నటించిన ఈ హారర్ చిత్రాన్ని ఖుష్ సిన్హా తెరకెక్కించారు. ఈ సినిమా రాకకు ఆలస్యం కానున్నట్లు తెలుపుతూ... ఇన్‌స్టా వేదికగా కొత్త విడుదల తేదీని పంచుకుంది సోనాక్షి. ''ఈ మధ్య కాలంలో చాలా సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. వాటన్నింటి మధ్య మేమెంతో ప్రత్యేకంగా తీర్చిద్దిన 'నికితా రాయ్' చిత్రాన్ని విడుదల చేయాలనుకోవట్లేదు. అందుకే వచ్చే నెల 18కి మా సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్ణయించుకున్నాం. ఇప్పటి వరకు మీరు మా సినిమాపై చూపిన అపారమైన ప్రేమకు ధన్యవాదాలు.


















Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.